జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 4 సంచిక - 11

పక్షపత్రిక

జూన్16-30, 2013



## విద్యారంగంపై ప్రత్యేక సంచిక

# Rishi M.S.Institute of Engineering & Technology for Women

( In Memory of "BHARAT RATNA" M.S .Subbulakshmi )
(Approved by AICTE & Affiliated to JNTUH)
Opp.JNTUH , Nizampet X roads ,Kukatpally, Hyderabad -085
Ph: 040-23892878 , 9676233050, 9849360044

## 25 years in service of Education

Received Best College Award 2013, from JKC,Govt.of A.P
(President of Oklahama University (US),Dean of I.S.B.
I.T Secretary& Minister)

**EAMCET Code : RITW & I- Cet Code :RISH**




## Student Clubs:

1. Sports Club 2. Literary Club
3. Cultural Club 4. Horti Cultural Club.

## Rishi UBR Group of Institutions:

1. Rishi UBR Degree College for women (B.Sc &B.Com )
2. Rishi UBR P.G College for women ( MBA & MCA )
3. Rishi M.S Institute of Engineering & Technology for Women. - B.Tech ( ECE ,CSE, EEE&I.T)

Rishi M.S Institute of Engineering & Tech. for Women has secured Best College Award 2013 from JKC , Govt. of A.P for outstanding performance.

Participants in award Function
1. IT Minister Sri Ponnala Lakshmaiah
2. I.T Secretary - Sanjay Jaju IAS
3. Oklahama University (US) President
4. Dean of Indian Business School ,Mr Ajith Rangrekar

B.Tech Final Year Results (2013) : 92%
CSE & IT Results : 100%

*With Best Compliments from*

"Let the word of Christ dwell in your richly in all wisdom" Col. 3:16

13 Years of Excellence in Engineering Education

CHURCHES OF CHRIST RAMPACHODAVARAM

# LENORA

## College of Engineering
## 2nd Shift Polytechnic

Approved by AICTE - New Delhi, Affiliated to J.N.T. University, Kakinada
A unit of Churches of Christ, **RAMPACHODAVARAM - 533 288 E.G. Dist. A.P** www.lce.ac.in
Ph : 0864-24398, 243434, Fax : 08864-243108 ,
E-mail : principal@lce.ac.in, principal.lenora@gmail.com

**Toll Free : 1800 425 2375**

### College Profile

Lenora Colege of Engineering Established in 2000, is a self-financed Institution, affiliated to JNT University, Kakinada and offers the following Courses.

### 4 - year Under Graduate Courses (B.Tech.)

- Civil Engineering
- Electrical & Electronics Engineering
- Electronics & Communications Engineering
- Computer Science & Engineering
- Information Technology
- Mechanical Engineering

### 3 - Year Polytechnic Course (Diploma)

- DCME
- DIT
- DECE
- DME
- DCE

### 2 - Year Post Graduate Course (M.Tech.)

- Computer Science & Engineering
- Embedded Systems



**Dr. Barre Ratnam**
Founder Chairman



**D.B. John Ratnam**
Correspondent



**Prof. B.R. Sarath Kumar**
Principal



స్వయం ఉపాధితో బాటు ప్రభుత్వ, విదేశీ ఉద్యోగావకాశములు
కల్పించుచున్న ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థ....

మారుతి

Recognised by A.P. Wide G.O.M. S.No.347
HM & FW (K2) Date L 30-11-2004
Recognised By A.P. Nursing Council & Indian Nursing Council

Salute to the Nursing Profession
The Torch Bearers of Human Health

# కాలేజ్ & స్కూల్ ఆఫ్ నర్సింగ్
# మరియు ఒకేషనల్ జూనియర్ కాలేజ్

యల్.ఐ.సి. ఆఫీస్ రోడ్, భద్రాచలం.



## COURSE OFFERED

**M.Sc (Nursing)** - 2 Yrs. B.Sc Nursing Pass
**B.Sc (Nursing)** - 4 Yrs. Inter Bi.P.C/MPHW (F) Pass
**Post Basic B.SC (Nursing)** - GNM Pass
**GNM (Nursing)** - 3½ - Inter pass (Any Group)
**DMLT** - 2 Yrs - Inter Pass
**MPHW (F)** - 2Yrs - 10th Pass / Inter Fail
**MPHA (Male)** - Inter Pass
**MLT (Vocationl)** - 2Yrs - 10th Pass / Inter Fail
**CSE (Computer Science & Engineering)** - 2Yrs - 10th Pass / Inter Fail




నర్సింగ్
విద్యార్థులకు ఉపాధి
అవకాశములు ఎక్కువ ...



## మా ప్రత్యేకతలు

100% ఉత్తీర్ణత
100% ఉపాధి అవకాశములు
ప్రత్యేక కంప్యూటర్ శిక్షణ
స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ
పూర్తి స్థాయిలో ప్రాక్టికల్ విద్యాబోధన
ఉత్తమ శిక్షణ... అత్యుత్తమ విద్యాబోధన
విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ వసతి
సామాజిక ఆరోగ్య కార్యక్రమములు
ప్రత్యేక ఆరోగ్య శిబిరములు...
గర్భసంచి, రొమ్ము క్యాన్సర్,
హెచ్.ఐ.వి.లపై అవగాహన
ఉచిత కంటి వైద్య శిబిరములు



అడ్మిషన్లు జరుగుచున్నవి

అడ్మిషన్ల కొరకు సంప్రదించగలరు :
యల్.ఐ.సి. ఆఫీస్ రోడ్, భద్రాచలం
ఆఫీస్ ఫోన్ నెం. : 08743-216044
సెల్ : 98491 72902, 92925 09087

డా॥ ఎస్. ఎల్. కాంతారావు ఎం.ఎస్. సెక్రటరీ & కరస్పాండెంట్

| | |
|---|---|
| డా॥ జి. సుబ్బారాజు MBBS | డా॥ పి. శంకరయ్య MBBS |
| డా॥ జి.వి.వి. సుదర్శన్ రావు M.S.Ortho | డా॥ వి. జయభారతి MD.Ginik |
| డా॥ ఎ. మోహనరావు M.S. | డా॥ పి. రాజశేఖర్ MBBS,DCH |
| డా॥ జి. సీతారామరాజు MD.General | డా॥ డి. సుష్మ B.D.S |
| యస్.యస్.వి. రామారావు M.B.A. | డా॥ డి. రాజారెడ్డి Kwest Lab |




సరిగా చదవని పిల్లలను చేర్పించండి
ఎ.సి.హాస్టల్
నారాయణ
గురుకుల పాఠశాల
కుంటికోట - 532 242
9491325884, 8106163780
తెలుగు మీడియం
6 నుండి 10వ తరగతి వరకు
ఇంగ్లీష్ మీడియం
కేజి నుండి 10వ తరగతి వరకు
IIT & Olympiad Foundation Coaching
SSS Pragna Batch లో చేరి GPA 10/10 పొందితేనే ట్యూషన్ ఫీజు చెల్లించండి

# In Pursuit Of Excellence In Education And Health Care

## GSL Medical College

▸ Raised on Doctor's Day by Doctors. ▸ MCI recognized, and affiliated to Dr NTR UHS. ▸ Recognized MBBS, Postgraduate & Ph D programmes in all subjects. ▸ Experienced & devoted faculty. ▸ Spacious A/C class rooms well equipped laboratories, museums, virtual class rooms & self learning facilities. ▸ Students' participation in Basic and Clinical research ▸ Training in American Universities under GSL –Eye Foundation of America and west Virgina University Faculty and Students' Academic Exchange programmes. ▸ Training in Clinical Research & Drug Trails under GSL-Vimtas Laboratories agreement. ▸ Problem based learning & community participation. ▸ Best results in the University examinations: I MBBS -81%, 7 Distinctions; II MBBS -89%, 11 distinctions; Final MBBS (Part I) 89% Final MBBS (Part II) 87%, 1 Distinction.

**Swatantra Multi Speciality Hospital :**
Offering DNB course in Medicine, Surgery, Orthopaedics, OBGY Anaesthesiology, Family Medicine and Radiotherapy

**GSL & Swatantra Nursing Institutions :**
Offering DNB course in Medicine, Surgery, Orthopaedics, OBGY Anaesthesiology, Family Medicine and Radiotherapy
Offering M.Sc (Nursing) (Medical Surgical Nursing, Community Health Nursing, Psychiatry Nursing, OBGY Nursing, Paediatric Nursing) B.Sc (Nursing) Post Basic Nursing, GNM

**Swatantra Institute of Physiotherapy & Rehabilitation**
Offering MPT (Orthopedics, Neurology, Cardiology & Sports Medicine) & BPT

**GSL College of B.Sc (MLT) :** Offering B.Sc (MLT).

**GSL & Swatantra Para Medical Institutions :**

**Diploma courses :** Medical Lab Technology, Ophthalmic Assistant, Optometrist, Medical Imaging, Radio Therapy Technology, Dialysis Technology, Perfusion Technology.

**Certificate courses :** Cardiology Technician Training, Blood Banking Technology, Radiographic Assistant, Cathlab Technician training, Anesthesia Technician Training.

**GSL Homoeopathic Medical College :** Offering BHMS.

**GSL Ayurveda Medical College :** Offering BAMS.

**GSL General Hospital -**

1000 bedded Multispeciality and Superspeciality Hospital affiliated to GSL Medical College

Super specialty services in Cardiology, Cardiothoracic Surgery Neurology, Neuro-Surgery, Urology, Plastic Surgery Gastroenterology Surgical Gastroenterology, Oncology etc functioning since inception

**Round the clock services :** Critical & Trauma Care Centre, Central Laboratories, Digital X-ray, Spiral CT Scan, MRI, Blood Bank, Central Oxygen and Suction, Pharmacy, CSSD, Cafeteria, Ambulances fitted with Advanced Life Saving systems

Empanelled Hospital for Rajiv Arogya Sree, Free Cleft Lip Operations under Smile Train Program, Free Cataract (IOL) operations Free Polio Operations

Cashless care service to AP Govt. employees, GAIL, ONGC and many other organizations

**Sister Institutions -**

**GSL Cancer Hospital :** Chemotherapy, surgical intervention and selective radiotherapy- all under one roof. The support of world class Therapy equipment, Theratron Phoenix, HDR Microselectron, 3D planning system etc. Provision for Mammography & Colposcope is also available.

**Swatantra Multi Sepciality Hospital :** The 300 bedded first multi specialty hospital in coastal districts.

Rajiv Arogya Sree Center

Empanelled with GAIL, ONGC, and Corporate and Government agencies.

Gowthami Citi Scan Center & Godavari MRI Scan Center - World class MRI Scanning - CT Scanning - Biopsy Endoscopy - Digital OPG - 4D Ultra Sound Scanning.

GSL Trust proudly announces the introduction of Magnetic Resonance imaging guided focused ultrasound (MRgFUS) the second of its kind in India.

Chairman - Dr. Ganni Bhaskara Rao, drganni@gmail.com, (O) 98481 11622.



# GSL Educational Institutions

NH-5, Lakshmipuram, Rajahmundry – 533 296. Tel: 0883-2484999, Fax: 0883 – 2484888, 2483023,
E-Mail-gslmedicalcollege@yahoo.co.in ; web site:www.gslmc.com.

# SRI UMA BHARATHI PRIVATE - I.T.I.

Railway Station Road, S.Kota, Vizianagaram .

*(Permanently affiliated to N.C.V.T.- New Delhi)*

| Trades : | | | |
|---|---|---|---|
| | 1. Electrician | SSC Pass | 2 Years |
| | 2. Fitter | SSC Pass | 2 Years |
| | 3. Mech (Electronics) | SSC Pass | 2 Years |
| | 4. Mech (Diesel) | SSC Pass | 1 Year |
| | 5. Welder (Gas & ARC) | 8th Pass | 1 Years |

*Principal & Correspondent*

**G. Kondalarao**

**Cell : 9440070198**

**Ph.: 08966 - 265088**

# SRI VISWA BHARATHI PRIVATE - I.T.I.

Kottavalasa, Vizianagaram Dist.

*(Affiliated to N.C.V.T.-New Delhi)*

| Trades : | | | |
|---|---|---|---|
| | 1. Electrician | SSC Pass | 2 Years |
| | 2. Fitter | SSC Pass | 2 Years |
| | 3. A.O. (Chemical) | SSC Pass | 2 Years |
| | 4. Welder (Gas & Arc) | 8th Pass | 1 Years |



*Principal*

Cell : 9908665121

Ph. : 08966 - 264388


roots
THE SCHOOL
Recognition from Govt. of A.P.
- Play Group
- Nursery
- Jr.KG.
- Sr.KG.
- Std I to Std VI
Right Foundation With Roots Education
About the School
It is our mission to provide a fully integrated learning programme designed to foster the child's physical, social, emotional as well as mental development. We provide a sequential learning curriculum. It prepares each child to go through smoothly from kindergarten to higher level of education.
Our Aim
Our aim is to provide good quality education to children. We not only aim at imparting knowledge at intellectual level but also address their social, emotional, physical and creative needs.
Pre-School to Primary School
• To develop natural learing skills through activites and projects.
• Special attention towards language skills.
• Learing by doing methods.
• Montessorie equimnet training.
• Computer Lab Facility
• Activity Centre
• Teacher - Student ratio 1:12
• Spacious class rooms with designed furniture.
• Air Conditioned Class rooms for Pre School
• Audio visual method of education.
• Van facility
Admissions are open for the following classes
• Play group • Std I to Std V
• Nursery • Continued upto Std VII
• Jr.Kg
• Sr.Kg
Different activites in Primary School
Subjects
English
Science
Social Studies
Mathematics
General Knowledge
Hindi
Telugu
Co-Curricular Activites
Eassay Writing
Debating
Personality Development
Maths Club
Drawing
Computer
Cursive Writing
Reading
Extra Curricular Activities
Music
Dance
Carroms
Chess
Art and Craft
Yoga
School Timings
Play Group & Nursery
9 am to 12.30 pm
Monday to Friday
Jr Kg & Sr Kg
9 am to 3.30 pm
Monday to Friday
Std I to Std V
9 am to 3.30 pm Monday to Friday
9 am to 12.30 pm on Saturday
roots
THE SCHOOL
86-1-4/2, J.N.Road, Rajahmudnry - 533 103.
Ph : 0883 - 2469692, Cell : 99480 19492,
Fax : 0883 - 2469490

జన రాజకీయం కోసం...
లోక్‌సత్తా టైమ్స్
పక్షపత్రిక జూన్ 16-30, 2013
సంపుటి - 4 సంచిక - 11

## లోపలి పేజీల్లో...

లోక్‌సత్తా ప్రకటనలు
- రాష్ట్రంలో పౌరసేవల చట్టం............13
- బెల్టుషాపులు..........................14
- అభివృద్ధికి స్వయంపాలన అనివార్యం..17
బలహీన విద్యాసౌధం సమస్యలకు మూలం..............19
విద్యాహక్కు చట్టం..............................23
ప్రభుత్వ విద్యాపథకాలు..............................30
పాఠశాల విద్యపై సర్వే
- అసర్ సర్వే............................44
- పీసా సర్వే............................51
ప్రయివేటుకు వలస..............................55
ఓచర్ పాఠశాలలు..............................56
రాష్ట్రంలో ఉన్నత విద్య..............................62
విద్యారంగంపై 2011-12 గణాంకాలు ......................63

సంపాదకవర్గం
డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు
డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు
సంపాదక వర్గం
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు
బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# పంచాయితీ ఎన్నికలకు రిజర్వేషన్ల గ్రహణం

## సంపాదకీయం

రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలకు రిజర్వేషన్ల గ్రహణం పట్టింది. ఈ ఎన్నికలు 2011లో జరగాలి. అప్పుడు ప్రభుత్వానికి ఎన్నికలు జరిపే ఉద్దేశ్యం లేదు. వాయిదాకు మార్గాలు ఎంచుకునే స్థితిలో ఉంది. రాష్ట్రంలో యస్.టి., యస్.సి., బి.సి.ల రిజర్వేషన్లు 60 శాతం దాటి వుండటం దీనిపై కొందరు కోర్టుకెక్కడం, కోర్టు 50 శాతంలోపు రిజర్వేషన్లు కుదించి ఎన్నికలు జరపాలని తీర్పు చెప్పడంతో ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. రెండేళ్ల తరవాత ఇప్పుడు ఎన్నికలు జరపటం రాజకీయంగా అవసరం అని అధికార పార్టీ భావించింది. సుప్రీంకోర్టును ఆశ్రయించి ఈసారికి గత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరుపుకోవడానికి అనుమతి పొందింది.

ఇప్పుడు ఎన్నికల నిర్వహణకు సన్నాహంలో భాగంగా రిజర్వేషన్ల ఖరారుకు సన్నాహాలు చేసింది. పీసా చట్టాన్ని అనుసరించి షెడ్యూలు ప్రాంతాలలో ఉన్న పంచాయితీలన్నింటినీ యస్.టి.లకే రిజర్వు చెయ్యాలి. ఆ ప్రకారం రాష్ట్రంలో 21,590 పంచాయితీలలో షెడ్యూలు ప్రాంతాలకు చెందిన 1279 పంచాయితీలను యస్.టి.లకు రిజర్వు చేశారు. మిగిలిన 20,311 పంచాయితీలలో 6,926 పంచాయితీలను బి.సి.లకు, 3958 పంచాయితీలను యస్.సి.లకు కేటాయించారు. ఇప్పుడు ఈ కేటాయింపును మరోసారి వివాదాస్పదం చేసి ఎన్నికల వాయిదాలకు ప్రయత్నాలు సాగుతున్నాయి. రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా చేసి రిజర్వేషన్లు అమలు చెయ్యడం వల్ల తమ జిల్లాలకు అన్యాయం జరిగిందని ఒక పక్క జనరల్ స్థానాలు తగ్గినవారు వివాదం లేవనెత్తగా, అదే నినాదాన్ని కొన్ని బి.సి. సంఘాలు కొన్ని జిల్లాలలో తమకు అన్యాయం జరిగిపోయిందంటూ వివాదాన్ని పెంచుతున్నారు.

నిజానికి ఈ వాదనలకు ఎలాంటి ప్రాతిపదిక వున్నట్టు కనిపించడం లేదు. రాష్ట్రంలో బి.సి.లకు రిజర్వేషన్లు కోటా ప్రకారంగానే వస్తాయి. మొత్తం మీద 34 శాతం రిజర్వేషన్లు పొందుతారు. అంతకు మించి వచ్చే అవకాశం ప్రస్తుత చట్టం ప్రకారం వీలులేదు. అయితే రాష్ట్రం ఒక యూనిట్‌గా చేసినా, జిల్లా ఒక యూనిట్‌గా చేసినా బి.సి.ల గణాంకాల అంచనాల మేరకి మాత్రమే ఆయా జిల్లాలలో బి.సి.లకు సీట్లు కేటాయింపు జరుగుతుంది. మిగిలిన స్థానాలు మాత్రమే జనరల్ సీట్లుగా వుంటాయి.

జిల్లాల గణాంకాలతో నిమిత్తం లేకుండా జిల్లా పంచాయితీలలో రిజర్వేషన్లు ఆయా తరగతుల కోటా ప్రాతిపదికన రిజర్వు చేసినా అంతిమంగా ఆయా తరగతులకు మొత్తం మీద అన్ని స్థానాలే దక్కుతాయి. ఒక్కటి కూడా ఎక్కువ దక్కే అవకాశం లేదు. అయితే జనాభా గణాంకాలు ప్రాతిపదికగా చేసుకుంటే బి.సి.లు ఎక్కువ వున్న జిల్లాలకు ఎక్కువ, తక్కువ వున్న జిల్లాలకు తక్కువ స్థానాలు వస్తాయి. అదేవిధంగా జనరల్ స్థానాలు మారతాయి. జనాభా దామాషా పాటించడం వల్ల ఆయా జిల్లాలలో రిజర్వేషన్లు సమతూకంలో ఉంటాయి. వివాదాలను రేపుతున్న వారు ఈ వాస్తవాన్ని దాచేస్తున్నారు. అందువల్ల ఇప్పటి వివాదం ఎవరికీ అదనంగా లాభం చేకూర్చేది కాదు. కేవలం ఎన్నికల వాయిదాకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఎన్నికల వాయిదా ఎవరికీ వాంఛనీయం కాదు. ◆

# SRI Y.N.COLLEGE, NARSAPUR, W.G.Dt., A.P.

*( Estd.1949 )*

*(Affiliated to Adikavi Nannaya University)*
*Accredited by NAAC at 'A' Grade with a CGPA of 3.40*
*Recognized by UGC as 'College with Potential for Excellence'*

## COURSES OFFERED

**P.G.COURSES:**
M.C.A., M.B.A., M.Sc (Biotechnology), M.Sc.(Organic Chemistry), M.Sc. (Mathematics), M.Sc. (Computer Science), M.A. (English) & M.A. (Public Administration.)

**U.G.COURSES ( Autonomous ) :**
**B.Sc. :** MPC (EM & TM), MPE (EM), MPCS (EM), MECS (EM), BZC (TM) Chemistry -Biotechnology- Microbiology (EM)
**B.A. :** H.P. Spl. Eng., H.E.G.,
**B.Com.:** General ( EM & TM ) & Computer Applications (Vocational – EM)

**CAREER ORIENTED CERTIFICATE COURSES (Evening Courses)**
**Sponsored by UGC** (Journalism, Tourism, Information and Computer Technology, Banking & Taxation, Tally, Commerce (Tally) and Web Designing)

- GANDHIAN STUDIES CENTRE Sponsored by UGC
- CAREER GUIDANCE & PLACEMENT CELL, JKC
- SEPARATE DIGITAL LIBRARIES FOR UG AND PG
- COMMUNITY SERVICE CENTRE, WOMEN EMPOWERMENT CELL\
- DECENT WOMEN'S HOSTEL, MINERAL WATER PLANT
- SOLAR POWER PACKS, SOLAR WATER HEATERS, SOLAR LIGHTS

**B.Ed : SRI Y.N. COLLEGE OF EDUCATION**

**SRI Y.N. JUNIOR COLLEGE (Vocational)**
Electrical Technician (ET)
Electronics Engineering Technician (EET)
Computer Science & Engineering (CSE)

**SRI Y. N. DIAMOND JUBILEE JUNIOR COLLEGE:**
M.P.C, Bi.P.C., C.E.C, H.E.C & M.E.C (TM & EM)

**G.V.K. RAMA RAO**
Vice President

**Dr. C. SATYANARAYANA RAO**
Secretary & Correspondent

**Dr. P. RAMAKRISHNA RAO**
Treasurer

**Dr. M.V.R.K. NARASIMHACHARYULU**
Principal

**Dr. N.CHINTA RAO**
Director, Dr. C.S.R. P.G. Centre




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*
*ఫోన్ నంబర్లు :*
***040- 23311817, 23311819, 23311820, 23312829***
*ఫ్యాక్స్ :* ***040-23310612***
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. *10* ,
ఏడాది చందా : రు. *200*
మూడేళ్ళ చందా : రు. *500*

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.


Achievers Choice
abhyaas
Educational Society
abhyaas
Junior College
(Day & Residential)
Lead by IITians
Achievers Choice
abhyaas
Educational Society
అభ్యాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రి పొన్నాల, జేపీ, సైనా నెహ్వాల్
Inauguration of Abhyaas Educational Society Logo by
Honorable Minister Sri. Ponnala Lakshmaiah garu,
Honorable MLA Dr. Jaya Prakash Narayan garu,
Miss Saina Nehwal along with Directors A. Ashok Kumar. B.E.,
Prof. B. Lakshman Rao, M.Sc., Ms, (IIT Madras)
Achievers Choice
abhyaas
Educational Society
Olympus
IIT Academy
Our existing Prestigious
Unique and excellent
Coaching for
JEE
(Mains & Advance)
Groups: MPC & BiPC
Our Academic Programmes:
JEE - SGP (Seat Guarantee Program)
(JEE-Advance, JEE-Mains, BITSAT)
JEE - Vision
(JEE-Advance, JEE-Mains, BITSAT)
JEE - IC (Intensive Coaching)
(JEE-Mains, BITSAT and EAMCET)
NEET - Vision
LONG TERM for JEE & NEET
Awareness Program
conducted in various districts
about JEE (Mains & Advance) by
Prof.B.Laxmna Rao, MSc., Ms, (IIT Madras)
Central Office
MIG-330, Road No.4, K.P.H.B. Colony, Hyderabad - 500 072
Phone : 040-65533327/ 28/ 29 | www.abhyaascollege.org
• K.P.H.B. Colony • Gokul Plots • Kukatpally • Nizampet

# రాష్ట్రంలో పౌరసేవల హక్కు చట్టం ముఖ్యమంత్రి ప్రయత్నాన్ని స్వాగతించిన జేపీ

రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ సేవల్ని ఒక హక్కుగా పొందేలా పౌరసేవల గ్యారంటీ చట్టం బిల్లును శాసనసభలో ప్రవేశపెడతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి చేసిన ప్రకటనను లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు, కూకట్‌పల్లి శాసనసభ్యుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ మనస్ఫూర్తిగా స్వాగతించారు.

ఎటువంటి లంచాలు, జాప్యాలు, ఎవరి సిఫార్సులూ అక్కర్లేకుండా పౌరసేవలను ఒక హక్కుగా అందించే బిల్లును తాను ప్రయివేటుగా అసెంబ్లీలో ప్రవేశపెడతానని జూన్ 10, 2013న జరిగిన బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశంలో తెలియచేశానని జేపీ చెప్పారు. ప్రభుత్వమేగనక ప్రవేశపెట్టేట్టయితే, అన్ని పార్టీల మద్దతునూ సమీకరించి ఏకగ్రీవంగా ఆమోదించేలా ఒప్పించే బాధ్యతను లోక్‌సత్తా తీసుకుంటుందని కూడా చెప్పానన్నారు. సర్కారు సానుకూలంగా స్పందించి ముందుకు రావటం హర్షణీయమన్నారు.

పౌరసేవలను ఒక హక్కుగా నిర్ణీత కాలంలో అందించటం, లేకుంటే పరిహారం చెల్లించటం ప్రాతిపదికన దేశంలోనే మొదటిసారిగా 1998లోనే లోక్‌సత్తా పౌరసేవల హక్కు బిల్లును రూపొందించింది. 2001లో రాష్ట్రంలో సిటిజన్ ఛార్టర్లు కొన్ని మునిసిపాలిటీలలో అమలులోకి వచ్చినా అవి చట్టబద్ధం కాకపోవటం వల్ల మరుగునపడ్డాయి. అప్పట్నుంచీ పౌరసేవల హక్కు చట్టంపై ప్రజలను చైతన్యపరుస్తూ, రాజకీయ వ్యవస్థపై ఒత్తిడి చేస్తూ ఆ చట్ట సాధన కోసం లోక్‌సత్తా కృషి చేస్తోంది. పౌరసేవలను ఒక హక్కుగా అందించటం ప్రధాన డిమాండ్‌గా 2012 డిసెంబర్‌లో జయప్రకాష్ నారాయణ్ మూడు రోజులపాటు సురాజ్య ఉద్యమ నిరాహార దీక్షను కూడా సాగించారు. పక్షపాత రాజకీయాలకు అతీతంగా సాగిన ఆ ఉద్యమానికి అన్ని పార్టీలూ మద్దతు పలికిన సంగతి తెలిసిందే.

ఏ ప్రభుత్వ విభాగానికి వెళ్లినా ప్రజలకు సేవలు అందటంలో విపరీత వేధింపులు, జాప్యాలు, లంచాలు ఎదురవుతున్నాయని జేపీ అన్నారు. జనన, మరణ ధ్రువపత్రాలు, మురుగు, మంచినీరు, విద్యుత్ కనెక్షన్లు, ఆదాయ, వివాహ ధ్రువపత్రాలు, ఓటరు కార్డులు, రేషన్ కార్డులు, భూ రికార్డుల నకళ్లు, పట్టాదారు పాసుపుస్తకం తదితర ప్రభుత్వ సేవల్ని, చివరికి వికలాంగుల ధ్రువపత్రం పొందటానికి కూడా నానా అవస్థలు పడాల్సివస్తోందని, భవన ప్రణాళిక అనుమతులైతే అడిగినంత ఇచ్చి కూడా అష్టకష్టాలు పడాల్సివస్తుందని అన్నారు. భూముల పట్టా పుస్తకం త్వరగా ఇవ్వటానికి ఎకరాకు రూ.2000 నుంచి 3000 వరకూ అధికారులు వసూలు చేస్తున్నారన్నారు.

పౌరసేవల్ని నిర్ణీత కాలవ్యవధిలో అందించటం, ఆలస్యమైతే రోజుకు కనీసం రూ.250 పరిహారం చెల్లించటం, అందుకు కారణమైన అధికారుల మీద జరిమానా విధించటం విధిగా చట్టంలో ఉండాలని జేపీ అన్నారు.

ప్రస్తుతం పార్లమెంటు ముందున్న పబ్లిక్ సర్వీసెస్ గ్యారంటీ బిల్లు తరహాలోనే ఆంధ్రప్రదేశ్ చట్టం కూడా ఉండాలని జేపీ కోరారు. పార్లమెంటు ఆమోదానికి సిద్ధంగా ఉన్న ఈ బిల్లుని పార్లమెంటు స్థాయీ సంఘం అభ్యర్థన మేరకు లోక్‌సత్తాయే రూపొందించిందని తెలిపారు. సాధారణ, ఎలక్ట్రానిక్ సేవలు వేర్వేరుగా కాకుండా రెండు బిల్లుల్నీ కలిపి లోక్‌సత్తా ఒకే బిల్లుగా రూపొందించిందన్నారు.

కనీస సేవలను పౌరులకు ఒక హక్కుగా అందించే చట్టాలను అనేక రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్నాయని, ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరైన దిశగా అడుగు వేస్తుండటం సంతోషకరమని జయప్రకాష్ నారాయణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ◆

# బెల్టుషాపులపై దాడులకు మహిళల్ని ఉసిగొల్పటం చేతగానితనమే: లోక్‌సత్తా

బెల్టు షాపులుగా పేరుమోసిన స్థానిక అక్రమ మద్యం దుకాణాలను ధ్వంసం చేయండి, కేసులు లేకుండా చూసుకుంటాం అని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి జైరాం రమేష్, రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి కె. జానారెడ్డి మహిళలకు పిలుపునివ్వటం పట్ల లోక్‌సత్తా పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

బెల్టుషాపులనేవి రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ఎక్సయిజ్ సిబ్బందికి తెలిసి నడుస్తున్నవని, విస్తృతమైన యంత్రాంగం, పోలీసు సిబ్బంది కలిగిన ప్రభుత్వం వాటిని మూసివేయకుండా చట్టాన్ని ప్రజలే చేతుల్లోకి తీసుకోవాలని చెప్పటం సిగ్గుచేటని, పాలకుల చేతగానితనానికి నిదర్శనమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రవిమారుత్, కార్యదర్శి ఈద చెన్నయ్య అన్నారు.

రాష్ట్రంలో వరస ప్రభుత్వాల తప్పుడు మద్యం విధానం వల్లే బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని లోక్‌సత్తా నేతలు అన్నారు. లక్షలాది పేద ప్రజల్ని ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిదిమేస్తున్నా మద్యాన్ని ప్రభుత్వాలు కేవలం ఆదాయమార్గంగా చూడబట్టే గ్రామీణాంధ్రప్రదేశ్‌లో బెల్టు దుకాణాలు పెచ్చరిల్లాయన్నారు. మద్యం వ్యాపారం ప్రయివేటు వ్యాపారుల చేతిలో ఉంటే బెల్టుషాపులు ఇంకాఇంకా పెరుగుతూనే ఉంటాయని గత ఏడాది వేలం పద్ధతి నుంచి లాటరీ పద్ధతికి మద్యం విధానం మార్చినప్పుడు కూడా లోక్‌సత్తా హెచ్చరించిందని, మద్యం విధానాలకు వ్యతిరేకంగా 2007 నుంచి ప్రజాసంఘాలతో కలిసి తమ పార్టీ వరస ఆందోళనల్ని నిర్వహించినా ప్రభుత్వంలో చలనం రాలేదని అన్నారు.

బెల్టుషాపులను నిర్మూలించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పంచాయతీలకు అధికారాల్నిచ్చి ఆ బాధ్యతను అప్పచెప్పి, బెల్టుదుకాణాల నిర్మూలనలో విఫలమైన పంచాయతీలను రద్దు చేయాలని, బెల్టుదుకాణాలకు వ్యతిరేకంగా ప్రచారంలో స్వయంసహాక బృందాల తోడ్పాటును కూడా తీసుకోవచ్చని లోక్‌సత్తా పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిందని రవిమారుత్, చెన్నయ్య గుర్తుచేశారు. 73, 74 రాజ్యాంగ సవరణలకనుగుణంగా పంచాయతీలకు నిధుల్ని, అధికారాల్ని ఇవ్వటం, అక్రమ మద్యం వంటి ప్రజావ్యతిరేక కలాపాలను స్థానికంగానే కట్టడి చేసుకోగలిగేలా ఏర్పాట్లు చేయటం గురించి చెప్పకుండా అరాచకత్వాన్ని ప్రోత్సహించే విధంగా కేంద్ర మంత్రి మాట్లాడటం దివాళాకోరు రాజకీయానికి అద్దం పడుతోందన్నారు.

పేదలు, అణగారివర్గాల సంక్షేమం అంటూ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి రికార్డు స్థాయిలో పథకాలను ప్రవేశపెడుతున్నారని, కానీ మద్యం వినియోగాన్ని ప్రోత్సహిస్తూ అవే వర్గాల జీవితాల్ని నాశనం చేస్తున్నారని లోక్‌సత్తా నాయకులు అన్నారు. జులై 1 నుంచి ప్రవేశపెట్టనున్న మద్యం విధానంలో కూడా బెల్టుషాపుల్ని తొలగించే బదులు గ్రామాలలో మద్యందుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూంలను ఇచ్చే యోచనలో ఉన్నట్టు వార్తలు వస్తున్నాయన్నారు.

మరోవైపు, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక బెల్టుషాపుల్ని రద్దుచేసే జీవో మీదే రెండో సంతకం పెడతానని తెలుగుదేశం అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత ఎన్. చంద్రబాబు నాయుడు కూడా ప్రజల్ని మభ్యపెడుతున్నారని రవిమారుత్, చెన్నయ్య దుయ్యబట్టారు. చట్టవిరుద్ధమైన దుకాణాలను రద్దుచేయటానికి జీవో ఎందుకు అని వారు ప్రశ్నించారు.

రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన రాజకీయ పార్టీలు, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవీబాధ్యతలు స్వీకరించిన నేతలు చట్టసభలను, రాజ్యాంగబద్ధ విధానాలను అపహాస్యం చేసే అరాచక ధోరణులకు స్వస్తిచెప్పి పనిచేస్తేనే ప్రజలకు ఏదైనా వాస్తవ మేలు చేయగలుగుతారని రవిమారుత్, చెన్నయ్య విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. ◆

విద్య జూనియర్ కళాశాల విద్య జూనియర్ కళాశాల విద్య జూనియర్ కళాశాల

విశ్వస్యాయతనం జ్ఞానం

# మా విద్య జూనియర్ కళాశాల

మారుతీనగర్, డోలపేట, రాజాం

## తెలుగు మీడియంలో ఎడ్మిషన్లు జరుగుచున్నవి

**లభించు కోర్సులు:** M.P.C., Bi.P.C., C.E.C., H.E.C

2011 - 2012 తేదిన ప్రకటించబడిన ఇంటర్ ఫలితాలలో మా విద్యార్థులు తెలుగు మీడియంలో M.P.C., Bi.P.C. విభగాలలో అత్యున్నత ప్రతిభ ప్రదర్శించినందుకు వారికి, వారిని తీర్చిదిద్దిన అధ్యాపక బృందానికి మా హృదయపూర్వక అభినందనలు



M.P.C.
వడ్డిపిల్లి శంకరరావు
H.T. No. 1201220591
957/1000



Bi.P.C.
పీసా శివదుర్గ
H.T. No. 1201220499
875/1000

మార్చి 20వ తేదిన ప్రకటించిన ప్రథమ ఇంటర్ ఫలితాలలో మా (సాధారణ విద్యార్థులు కూడా) అసాధారణ ప్రజ్ఞ, ప్రతిభలు ప్రదర్శించి 400/470 నుండి 430/470 వరకు మార్కులు సాధించిన మా విద్యార్థులకు వానిరి అలా తీర్చిదిద్దిన అధ్యాపకుల నిరంతర కృషికి అభినందనలు

తమ్మినాయుడు

# విద్య డిగ్రీ కళాశాల

(ఆంధ్రయూనివర్శిటీ అనుబంధ సంస్థ)

మారుతీనగర్, డోలపేట, రాజాం

**లభించు కోర్సులు**

- B.Sc :- Biotechnology, MicroBiology, Chemistry (MPC&Bi.P.C. విద్యార్థులు అర్హులు)(E.M)
- B.Sc :- Maths, Physics, Computer Science, (M.P.Cs) (E.M)
- B.Com :- Computers (Regular)
- B.Sc :- Maths, Physics, Chemistry (M.P.C.) (E.M/T.M)
- B.Sc :- Chemistry, Botany, Zoology (C.B.Z) (E.M/T.M)
- B.A :- History, Economics, Politics (H.E.P) (T.M)
- B.A :- History, Economics, Spl. Telugu (H.E.T) (T.M)

విద్య జూనియర్ కళాశాల విద్య జూనియర్ కళాశాల విద్య జూనియర్ కళాశాల

పాతవేగుజుక్క (శ్రీను) రాజాం, ఫోన్ 251161


The Right Choice For...
BANK
CLERKS & P.O's
RRB
SSC
LIC
SI's
విజయసాధన స్టడీ సర్కిల్
VICTORY INVITES YOU
2/7, బ్రాడీపేట, గుంటూరు.
☎:2240433,9293177737.
★11 Years @ 3600 Above Selections★

# అభివృద్ధికి స్వయంపాలన అనివార్యం
# గ్రామస్వరాజ్యంపై శశిథరూర్ వాదనను తోసిపుచ్చిన లోక్‌సత్తా

గ్రామం కేంద్రంగా అభివృద్ధి ఉండే మహాత్మాగాంధీ గ్రామస్వరాజ్య భావన ప్రస్తుత ప్రపంచీకరణ, అత్యాధునిక సమాచార యుగంలో "అవాస్తవికమైనది" అని కేంద్ర మానవ వనరుల శాఖ సహాయమంత్రి శశి థరూర్ చేసిన వాదనను లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ తోసిపుచ్చారు.

ఆర్థిక స్వావలంబనకు, స్వపరిపాలనకు మధ్య తేడాను శశిథరూర్ చెరిపేస్తున్నారని జేపీ అన్నారు. ఈవేళ్టి గ్లోబల్ ప్రపంచంలో గ్రామం మాట అలా వుంచి, ఏ దేశం కూడా ఆర్థికంగా స్వయంసంపూర్ణం కావటం సాధ్యం కాదన్నారు. సాంకేతికంగా ఎంతో ముందున్న అమెరికా, జర్మనీ, చైనా వంటి దేశాలు కూడా ముడిసరకులు, ఉత్పత్తులు, సేవల కోసం ఇతర దేశాల మీద ఆధారపడివున్నాయన్నారు. అలా పరస్పరం ఆధారపడటం వల్ల ప్రతి దేశం ఇతర దేశాలలోని అనుకూల అవకాశాల ద్వారా కూడా ప్రయోజనాలను పొందగలుగుతుందన్నారు.

అయితే, ఆర్థికంగా ఒకరి మీద ఒకరు ఆధారపడటమనేది స్వపరిపాలనకు భిన్నమైన అంశమని జేపీ స్పష్టంచేశారు. అమెరికా, జర్మనీలాంటి దేశాల్లోనే కాకుండా చైనాలాంటి దేశంలో కూడా స్థానిక ప్రభుత్వాలు చాలా శక్తిమంతంగా ఉన్నాయని గుర్తుచేశారు. అధికారాల్ని, వనరుల్ని, సిబ్బందిని ఇచ్చినచోటల్లా భారతదేశంలోని గ్రామాలు, మునిసిపాలిటీలు సైతం అద్భుత ప్రగతిని నమోదుచేశాయన్నారు. తమిళనాడులోని అలందూర్ అనే చిన్నపట్టణంలో దార్శనిక నాయకత్వం స్థానిక పారిశుద్ధ్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి జనజీవితంలో గొప్ప మార్పును సాధించి చూపిందన్నారు. అదేవిధంగా, డా॥ వర్గీస్ కురియన్ – పరస్పరాధారిత ఆర్థిక విధానాల్ని, స్వయంపాలనను జోడించి సహకార డెయిరీల ద్వారా మనదేశంలో క్షీర విప్లవాన్ని వెల్లువెత్తించారన్నారు.

ఎక్కడికక్కడ ప్రజలకు అధికారాల్ని వికేంద్రీకరించి, వనరుల్ని పంపిణీ చేసి, వారిని జవాబుదారీగా చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తే స్థానిక ప్రభుత్వాలు మన దేశాభివృద్ధికి, అభ్యున్నతికి, శాంతికి దోహదం చేస్తాయన్నారు.

ఇలాంటి అధికార వికేంద్రీకరణ వల్ల – నాయకత్వం కేవలం రాజకీయ నేతల కొడుకులు, కూతుళ్లు, బంధుగణానికే పరిమితమయ్యే పరిస్థితి మారి కొత్తతరం నేతలు పెద్దసంఖ్యలో ఆవిర్భవిస్తారని, హింస, నక్సలిజం అదృశ్యమైపోతాయని జేపీ అన్నారు. నక్సలైట్లంటే, నిరాశానిస్పృహలతో ఉన్న యువ భారతీయులే తప్ప గ్రహాంతరవాసులు కారన్నారు. వనరులు, అవకాశాలు ఇస్తే, వాళ్లు సమస్యలో కాకుండా, పరిష్కారంలో భాగమవుతారన్నారు. స్థానిక ప్రభుత్వాల ద్వారా ప్రజలకు తమ జీవితాల మీద ఎక్కువ నియంత్రణ ఉంటే – నక్సలిజం నుంచి వేర్పాటువాదం వరకూ అన్నింటినీ నియంత్రించవచ్చున్నారు. వనరులపై నియంత్రణ ఉన్నప్పుడు స్థానిక ప్రజలు స్థానిక అవసరాలకనుగుణంగా పనుల ప్రాథమ్యాలను నిర్ణయించుకోగలరన్నారు. అందుకు విరుద్ధంగా, అధికారాన్ని కేంద్రీకరిస్తే, పైస్థానంలో కూర్చున్నవారు ప్రాథమ్యాలను గాలికొదిలేసి, తమకు ఓట్లు తెచ్చే పథకాల మీద దృష్టి కేంద్రీకరిస్తారన్నారు. ఆ రకంగా, అధికార వికేంద్రీకరణ ప్రజాధనం దుర్వినియోగాన్ని కూడా అరికడుతుందన్నారు.

స్థానిక ప్రభుత్వాలకు గనక సరైనరీతిలో సాధికారత కల్పిస్తే, పౌరుల ఓటుకు, ప్రజాప్రయోజనానికీ మధ్య స్పష్టమైన సంబంధాలు ఏర్పడి, జవాబుదారీతనంతో కలగలిసిన అధికారముండే క్రియాశీల వ్యవస్థ ఏర్పడుతుందని జేపీ అన్నారు. "ఒక దేశంగా మనం అభివృద్ధి చెంది ప్రపంచ సమాజంలో మనకు దక్కాల్సిన స్థానాన్ని సాధించుకోవాలంటే – ఆర్థిక పరస్పరాధారితను, సాధికారత, జవాబుదారీతనంగల స్థానిక ప్రభుత్వాలను మనం గుర్తించాల్సుంది" అని జయప్రకాష్ నారాయణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ◆

# ABHYUDAYA MAHILA EDUCATIONAL INSTITUTIONS

**LAKSHMIPURAM, 3RD LANE, GUNTUR.**
**PH : 0863-2231359, Cell : 9542690447**






**The courses offered under Jr. College** which was recognized by Govt. A.P. are

| | | |
|---|---|---|
| ***MPC*** | ***MEC*** | both media |
| ***BiPC*** | ***CEC*** | |

**Similarly in Degree College the courses offered are**

**B.Sc. SECTION :**

MATHS, PHYSICS, CHEMISTRY
MATHS, PHYSICS, COMPUTERS
MATHS, ELECTRONICS, COMPUTERS
MATHS, STATISTICS, COMPUTERS
BIO TECHNOLOGY, BIOCHEMISTRY, CHEMISTRY (for both MPC & Bi.PC)
BIO INFORMATICS, BIOTECHNOLOGY, CHEMISTRY

**B.Com SECTION :**

B.Com COMPUTERS
B.Com GENERAL

# బలహీన విద్యాసౌధమే సమస్యలకు మూలం!

**- డా॥ జయప్రకాష్ నారాయణ్**

పశ్చిమ బెంగాల్‌లో పాఠశాల విద్యలో ప్రమాణాలు క్షీణిస్తున్న వైనంపై పరమేష్ ఆచార్య రాసిన ఒక వ్యాసాన్ని ఇటీవల చదివాను. చక్కగా పరిశోధించి రాసిన ఆ వ్యాసం ఎంతో విజ్ఞానదాయకంగా ఉంది. అందులో వెల్లడించిన అంశాలు విచారం కలిగించేవే కానీ ఆశ్చర్యం గొలిపేవి మాత్రం కాదు. భారత్‌లో చాలా చోట్ల పరిస్థితి అలాగే ఉంది. 1960 దశకంలో పంచాయతీల ఆధ్వర్యంలో ఉన్న పాఠశాల విద్యా విధానంలోనే నేను చదువుకున్నాను. అప్పట్లో గ్రామాల్లోని ఉన్నత వర్గాల వారికి చక్కటి విద్య పట్ల స్పృహ పెరిగింది. పాఠశాల విద్య శీఘ్రగతిన విస్తరించింది. మధ్య తరగతి, రైతు కుటుంబాలకు చెందిన వారికి చదువుకోవడానికి అవకాశాలు లభించాయి. పిల్లలకు విద్య గరపడం పట్ల, వారి భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధ చూపేవారు. పాఠశాల విద్యను పెంపొందించడానికి బాగా చదువు చెప్పగల సామర్థ్యం ఉన్న ఉపాధ్యాయుల్ని, ప్రతిభావంతులైన విద్యార్థుల్ని ప్రోత్సహించడానికి రాజకీయ నాయకత్వం కూడా పోటీపడేది. ఫలితంగా ఒక తరానికి చెందిన మొత్తం యువతకు ప్రయోజనం చేకూరింది. అలా కొంతకాలం గడిచాక దాదాపు ఏక కాలంలో రెండు పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతో ప్రైవేటు విద్య సర్వసాధారణమైపోయింది. ఉజ్వలమైన భవిష్యత్తుకు ఇంగ్లీషు మీడియం పాస్‌పోర్టు వంటిదనే భావన ప్రజల్లో ఏర్పడింది. ఆ అభిప్రాయంతోనే ఇంగ్లీషు మీడియం పట్ల మోజుతో మధ్య తరగతికి, అగ్రకులాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల వైపు ఆకర్షితులయ్యారు. వాస్తవానికి ప్రైవేటు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు అంతంత మాత్రమే. ఉపాధ్యాయులకు ఆ స్కూళ్లు చెల్లించే వేతనాలూ తక్కువే. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, చాలా స్కూళ్లలో ప్రతిభా సామర్థ్యాలు గల ఉపాధ్యాయులు ఉన్నా పలుకుబడి, అధికారం గలవారికి వాటిపై ఆసక్తి లేదు. ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను (ఎక్కువగా దళితులు, పేద కుటుంబాలకు చెందినవారు) పంపే తల్లిదండ్రులకు పలుకుబడి, స్కూళ్లను పర్యవేక్షించే శక్తి సామర్థ్యాలు ఉండవు. ఫలితంగా ఆందోళన కలిగించే రీతిలో ఆ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. కొన్నేళ్లుగా పరిస్థితి ఎలా తయారైందంటే– ఎవరైనా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపినా అక్కడ మంచి విద్యాబోధన లభించక ఆ పిల్లలు యాతన పడకతప్పదు. అంతెందుకు– ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న చాలా మంది టీచర్లే తాము చదువుచెప్పే స్కూళ్లలో తమ పిల్లల్నే చేర్చడానికి సాహసించరు.



**ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్న వైనం**

పాఠశాలల్లో విద్యాబోధన నాసిరకంగా ఉండటం వల్ల పేద కుటుంబాలకు చెందిన చాలామంది పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడుతోంది. ప్రైవేటు ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు వెళ్లే అనేకమంది పిల్లలు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే ఇళ్లల్లో మాతృభాష మాట్లాడే వీరు ఆ స్కూళ్లలో కొత్త కొత్త విధానాలను నేర్చుకునేటప్పుడు బలవంతంగా ఇంగ్లీషును ఉపయోగించవలసి వస్తోంది. పర్యవసానం ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో చాలా మందికి ఇంగ్లీషులోనేకాక, మాతృభాషలో కూడా సరైన పరిజ్ఞానం ఉండటం లేదు. పాఠాలను అవగాహన చేసుకోకుండా కేవలం వాటిని కంఠస్థం

చేయడంపైనే దృష్టి కేంద్రీకరిస్తుండటంతో వారిలో విద్యాపరమైన ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. బోధన మాధ్యమం అనేది విద్యకు సంబంధించిన ముఖ్యమైన అంశం అని మనం గుర్తించాలి. ఏ విద్యార్థి అయినా తన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, తన చుట్టు పక్కలనున్న వారితో మాట్లాడే భాషలోనే కొత్త కొత్త విజ్ఞానాంశాలను, పాఠాలను గ్రహించి అర్థం చేసుకోగలడు. ఆ భాష తెలుగు, హిందీ, మరాఠీ, ఇంగ్లీషు- ఏదైనా కావచ్చు. సాధారణంగా తన భావాలను నలుగురితోనూ పంచుకునే భాషలోనే విద్యార్థి తన విద్యను నేర్చుకోవాలన్నదే ఇక్కడ ముఖ్యం. జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, చైనా, రష్యా ఇంకా పలు దేశాల్లో ఈ విషయమై అధ్యయనాలు జరిపారు. మాతృభాషలో కాకుండా, ఇతర భాషలు బోధన మాధ్యమంగా నేర్పిన విద్య పిల్లల్లో తెలివి తేటలను, సృజనాత్మక శక్తిని ఎదగనీయకుండా చేసిందని ఆ అధ్యయనాల్లో వెల్లడైంది. పిల్లలకు వారి మాతృభాషలో విద్యగరపని సమాజం సృజనాత్మకతలో ఉన్నత శిఖరాలను అధిరోహించలేదని పలువురు విద్వాంసులు స్పష్టం చేస్తున్నారు. అంతమాత్రాన ఇంగ్లీషును చిన్నచూపు చూస్తున్నట్లుకాదు. ఒక భాషగా ఇంగ్లీషును నేర్చుకోవడమనేది వేరే అంశం. ప్రపంచ దేశాలతో సంబంధాలకు ఇంగ్లీషు ఒక గవాక్షంలా ఉపయోగపడుతుంది. అది మనకు అవసరం కూడా. వాస్తవానికి మన పిల్లలకు ఇంగ్లీషు, తెలుగు రెండూ క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. వారు ఆ రెండు భాషల్లోనూ ప్రావీణ్యం సంపాదించడం తప్పనిసరి. ఇప్పటి వరకు పిల్లలకు భాషా బోధనను నిర్లక్ష్యం చేశారు. ఇతరులతో వారు తమ భావాలను చక్కగా పంచుకునేలా వారిలో సంభాషణా కౌశలాన్ని ప్రోదిచేయలేకపోయారు. నిజానికి మనుషులు తమ భావాలను, అభిప్రాయాలను పరస్పరం చక్కగా తెలియజేసుకోవడం, సహకరించుకోవటం ద్వారా మాత్రమే జీవితంలో ఏ విజయాన్నైనా సాధించటం సాధ్యమవుతుంది. అందువల్ల పాఠశాల విద్యలో ఇంగ్లీషు, తెలుగు భాషల బోధనకు మరింత ప్రాధాన్యమివ్వాలి. అలాగే విద్యార్థుల్లో సంభాషణ కౌశలాన్ని పెంపొందించడంపైనా మరింతగా దృష్టి సారించాలి.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు క్షీణించడంతో కాలక్రమేణా విశ్వవిద్యాలయాల్లో విద్యా బోధన కూడా దెబ్బతిన్నది. స్కూళ్ల నుంచి వచ్చిన విద్యార్థులకు గట్టిపునాది లేకపోవడంతో వారిని కళాశాలలూ సరిగ్గా తీర్చిదిద్దలేకపోతున్నాయి. ఫలితంగా కాలేజీల నుంచి పట్టా పుచ్చుకున్న చాలామంది గ్రాడ్యుయేట్లలో ప్రతిభాపాటవాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. క్రమేణా వీరే మళ్లీ పాఠశాలల్లో టీచర్లుగా నియమితులవుతున్నారు. తాము బోధించవలసిన సబ్జెక్టుపై తమకే అవగాహన కానీ, దాన్ని సమర్థంగా బోధించే నేర్పుకానీ, వీరికి లేదు. విధాన నిర్ణేతల్లో చిత్తశుద్ధి, సమర్థత ఉన్నట్లయితే పాఠశాల విద్యకు సంబంధించిన సిలబస్, పాఠ్యపుస్తకాలు, బోధన పద్ధతులు, వాల్యుయేషన్ వంటి పలు సమస్యల్ని కొంత మంది మేధావుల సాయంతో పరిష్కరించవచ్చు కానీ, మంచి టీచర్ల కొరత మాత్రం శీఘ్రంగా పరిష్కరించలేని గడ్డు సమస్యే. లక్షలాది గ్రాడ్యుయేట్లకు బి.ఇడి డిగ్రీలున్నాయి. టీచర్లుగా పని చేయాలనీ వారు ఉవ్విళ్లూరుతున్నారు. కానీ తమ సబ్జెక్టులోని ప్రధానాంశాల పట్ల అవగాహన, బోధనా సామర్థ్యం వారిలో అతి తక్కువ శాతం మందికి మాత్రమే ఉంది. ఒక స్కూలులో కొద్దిమంది గొప్ప టీచర్లను మాత్రమే మనం గుర్తించగలం. కావలసింది అదికాదు. అన్ని పాఠశాలలకు ఉపకరించేలా మంచి ప్రతిభాపాటవాలు గల టీచర్లను విశ్వవిద్యాలయాలు తయారు చేయాలి. ఉన్నత విద్యా విధానం విఫలమైతే మనకు తగినంత మంది పట్టభద్రులు లభించరు. అంతేకాదు- సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను పరిష్కరించలేం.

**లోక్‌సత్తా ప్రతిపాదనలు...**

మన దేశంలో చాలాచోట్ల పాఠశాల విద్య, యూనివర్సిటీ విద్య రెండూ విషమ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిలో ఒకదాన్ని మెరుగు పరచకుండా రెండోదాన్ని మెరుగుపరచలేం. ప్రస్తుతం మనదేశం ఎదుర్కొంటున్న సంక్షోభాల్లో ఇదీ ఒకటి. ఈ సంక్షోభ పరిష్కారానికి ఆచరణాత్మకమైన కొన్ని చర్యలను లోక్‌సత్తా సూచిస్తోంది. అవి... స్కూలు స్థాయి విద్యలో కొన్ని సంస్కరణలు చేపట్టాలి. ఏడోతరగతి వరకు పరీక్షలను తెలుగులో లేదా విద్యార్థుల మాతృభాషలోనే నిర్వహించాలి. అయిదు, ఏడు, పదో తరగతుల సిలబస్‌ను సబ్జెక్టుల వారీగా సమీక్షించాలి. సిలబస్‌లోని ముఖ్యాంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి, వాటికి గట్టి పునాదులేర్పరచాలి. సబ్జెక్టుల వారీగా పాఠ్యపుస్తకాలను సమీక్షించాలి. ఆసక్తిగొలిపే విధంగా వాటిని రూపొందించాలి. పరస్పర సమన్వయ పూరకంగా విద్యను అందించేలా పాఠ్యపుస్తకాలను తీర్చిదిద్దాలి. అవి రిఫరెన్స్‌లా ఉండాలే తప్ప వాటిని బలవంతంగా రుద్దరాదు. విద్యార్థుల్లో

విశ్లేషణ సామర్థ్యాలను, విజ్ఞానాన్ని వినియోగించే తీరును, తమ అభిప్రాయాలను, ఆలోచనలను వెల్లడించడంలో నైపుణ్యాన్ని వెలికితీసేలా పరీక్షల విధానాన్ని మార్చాలి. ఈ ప్రతిపాదిత విధానంలో అయిదు, ఏడు, పదవ తరగతులలో ప్రతి సబ్జెక్టుకు నమూనా ప్రశ్నపత్రాలు తయారుచేయాలి. అయిదు నుంచి పది వరకు ప్రతి క్లాసుకు పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థుల ప్రతిభను అంచనావేయడానికి ఒక బోర్డును ఏర్పాటు చేయాలి. విద్యార్థుల సామర్థ్యం, విద్యా ప్రమాణాలను తులనాత్మకంగా అధ్యయనం చేయాలి. క్లిష్టమైన మరో సమస్య ఏమిటంటే జవాదుదారీకి సంబంధించింది. ఇందుకు పాఠశాల విద్యాకమిటీలను పటిష్ఠం చేయాలి. విద్యాపరంగా విజయం సాధించిన మాజీ విద్యార్థులు, మాజీ ఉపాధ్యాయులకు పాత్ర కల్పిస్తూ వీటిని పరిపుష్టం చేయాలి. ఇక టీచర్లకు సంబంధించిన సమస్యల విషయానికొస్తే ఒక క్లాసుకు ఒక టీచర్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. జనాభా లెక్కల సేకరణ, ఎన్నికల వంటి సందర్భాలలో తప్ప, విద్యకు సంబంధంచని మరి ఏ ఇతర విధులూ టీచర్లకు అప్పగించరాదు. టీచర్లు పొందిన శిక్షణను కోర్సుల వారీగా, పాఠశాలల వారీగా సమీక్షించాలి. పాఠశాల విద్యాకమిటీలను ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా చాలాకాలం నుంచి వాదిస్తూ వస్తోంది. ఎన్నికైన విద్యార్థుల తల్లిదండ్రులతో ఆ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చట్టం చేసింది. ప్రభుత్వం ఆ చట్టం చేయడం లోక్‌సత్తా విజయమే. నిజానికి ఆ చట్టంలో రెండు లోపాలున్నాయి. మొదటిదేమిటంటే ఆ కమిటీలు దుర్బలమైనవి. పాఠశాల నిర్వహణలో వాటికి చెప్పుకోదగిన పాత్ర లేదు. పాఠశాల విద్యాకమిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు టీచర్ల యూనియన్ల నుంచి ప్రతిఘటన ఎదురైంది. సంఘటిత ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడవలసి వస్తుందేమోనని రాజకీయ నాయకులు భయపడ్డారు. ఫలితంగా కమిటీల ఏర్పాటుకు సంబంధించిన చట్టం దుర్బలంగా రూపుదిద్దుకుంది. ఆ చట్టంలోని రెండో లోపమేమిటంటే– సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు పేదవారు, నిరక్షరాస్యులే. ఒకవేళ అవకాశం లభించినా స్కూళ్లను నిర్వహించే దక్షత కానీ, లేదా వాటి పనితీరును మెరుగుపరిచే నైపుణ్యంకానీ వారికి లేదు. అందువల్ల పాఠశాల విద్యాకమిటీలకు నిజమైన అధికారం లభించేలా మనం ఇప్పుడు పోరాడాలి. దీక్షాదక్షతలు, విజ్ఞానం, వివేకం గల వ్యక్తులకు ఆ కమిటీల్లో పాత్ర కల్పించాలి.

### విప్లవాత్మక మార్పులు అవసరం

ఉన్నత విద్యారంగంలో సంక్షోభ పరిష్కారానికి పలు మార్గాలున్నాయి. ఉన్నత విద్యకు సంబంధించి అమెరికా విధానం అనేక విధాలుగా అనుసరణీయం. అమెరికాలో విద్యార్థులకు తమకు నచ్చిన విద్యను అభ్యసించే స్వేచ్ఛ ఉంటుంది. పలురకాల సబ్జెక్టుల నుంచి తమకు అభిరుచి ఉన్న సబ్జెక్టును వారు ఎంపిక చేసుకోవచ్చు. సమస్యల్ని పరిష్కరించడానికి దోహదం చేసే విధంగా అక్కడి విద్య ఉంటుంది. అంతేకాదు సామాజిక సమస్యలకు విద్యకు లంకె ఉంటుంది. పరీక్షల విధానంలో, జవాబుపత్రాలను దిద్దే పద్ధతుల్లో, టీచర్ల పనితీరును అంచనా కట్టే తీరులో విప్లవాత్మకంగా మార్పులు, చేర్పులు చేస్తుంటారు. వాస్తవ జీవితానికి సంబంధించిన అంశాలకే పరిశోధనల్లో ప్రాముఖ్యమిస్తుంటారు. మనదేశంలో ఉన్నత విద్యలో ఇటువంటి మార్పులను తీసుకురావాలి. విద్యారంగంలో సంస్కరణోద్యమానికి విద్యార్థులను సమీకరించడానికి ముందుగా మనం మేథోపరమైన భూమికను సిద్ధం చేయాలి. హ్యూమానిటీస్ అండ్ లిబరల్ సైన్సెస్; బేసిక్ సైన్సెస్; మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్; ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ– విద్యకు సంబంధించి ఇవి ఎంతో విస్తృతమైన విభాగాలు. ఈ నాలుగు విభాగాలను మనం క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. విద్యకు నిధుల కొరత ఉన్నమాటా నిజమే. భారత ప్రభుత్వం స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి.)లో 3.2 శాతం మాత్రమే విద్యపై వ్యయం చేస్తోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన చాలా దేశాలు తమ జి.డి.పి.లో విద్యపై ఆరు నుంచి ఏడు శాతం వరకు ఖర్చు చేస్తున్నాయి. విద్యాభివృద్ధి కేవలం ఆర్థిక వనరులకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. మానవ వనరుల్ని పూర్తిగా వినియోగించుకోలేకపోవడం మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య. కుల మతాలతో నిమిత్తం లేకుండా, ప్రతిభా సామర్థ్యాలుగల పిల్లలందరికీ ఉన్నత విద్యను, నాణ్యతతో కూడిన పాఠశాల విద్యను అందుబాటులోకి తేవటం ద్వారా మాత్రమే ఆ సమస్యను అధిగమించగలం. ◆

**భవిష్యత్ భారతం మార్చి 18, 2002**


ADITYA DEGREE COLLEGE
SRIKAKULAM
ESTD : 2000
ఆదిత్య
డిగ్రీ & PG కాలేజ్
శ్రీనివాసనగర్ కోలనీ, అఫీషియల్ కోలనీ దగ్గర, శ్రీకాకుళం.
ఫోన్ : 221026, 93922 55211, 94408 87736
COURSES
B.Sc.
M.P.C (EM/TM)
M.P.CS
M.Sc.
Organic Chemistry
Analytical Chemistry
BC, EBC, SC & ST, Minority
విద్యార్థులకు ఉచిత విద్య

# విద్యాహక్కు చట్టం - సంగ్రహ పరిచయం

- డి.వి.వి.యస్. వర్మ

*(విద్యా హక్కు చట్టం భారతదేశంలో ఒక సామాజిక విప్లవానికి నాంది పలకనుంది. 6-14 సంవత్సరాల మధ్య వున్న పిల్లలందరికీ ఉచిత విద్యను అందించడంతో పాటు మంచి ప్రమాణాల విద్యను అందించడానికి ఈ చట్టం ఉద్దేశించబడింది. రాబోయే 5 సంవత్సరాలలో 1 లక్షా 70వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని భావిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 55:45 నిష్పత్తిలో ఈ నిధులను సమకూర్చవలసి వుంది. ఈ ప్రారంభ సంవత్సరానికి కేంద్ర ఆర్థిక సంఘం 25,000 కోట్లు కేటాయించింది. మన సమాజంలో పేరుకుపోతున్న పేదరికానికి, అంతరాలకు విద్యను పొందడంలో వున్న తేడాలే నన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. పిల్లలకు పుట్టుకతో సంక్రమిస్తున్న కులవివక్ష, లింగవివక్ష, పేదరిక వివక్ష ఆ పిల్లల ఎదుగుదల మీద ప్రభావాన్ని చూపిస్తున్నది. ఈ అంతరాలను తొలగించాలంటే అందరికీ సమానంగా ఎదిగే అవకాశం కల్పించాలి. పుట్టిన ప్రతిబిడ్డకీ, కులంతో, లింగంతో, పేదరికంతో నిమిత్తం లేకుండా పూర్తిగా ఎదిగే అవకాశాలను కల్పించడం రాజ్యవ్యవస్థ బాధ్యత కావాలి. ఈ విద్యాహక్కు చట్టం దానిని కల్పించడానికి ఒక సాధనం మాత్రమే. ఇది కేవలం బడికి దూరంగా వున్న పిల్లల తల్లిదండ్రుల సమస్య మాత్రమే కాదు. ఇది మనందరి సమస్య. మన సమాజం సమస్య. మన దేశం సమస్య. ఈ చట్టంలో ఎన్ని లోటుపాట్లు వున్నా ఇదొక గొప్ప ముందడుగు. దీనిని ఆసరాగా చేసుకుని మన సమాజం ముందుకు సాగాలి. అందుకు స్వచ్ఛంద సంస్థలు, పౌరసేవా సంస్థలు తమ వంతు పాత్రను పోషించాలి. ప్రతి సంస్థ ఈ అక్షర యజ్ఞంలో తమ వంతు పాత్రను క్రియాశీలంగా పోషిస్తారని ఆశిస్తున్నాం. విద్యాహక్కు చట్టంలోని కొన్ని ముఖ్యాంశాలను సంగ్రహంగా అందిస్తున్నాం.)*

## విద్యాహక్కు చట్టం - తెలుసుకోదగ్గ ముఖ్యాంశాలు

### 1. విద్యాహక్కు చట్టానికి పూర్వరంగం

- రాజ్యాంగ నిర్మాతలు ఉచిత ప్రాథమిక విద్యకు రాజ్యాంగంలో స్థానం కల్పించారు. ప్రాథమిక హక్కులలో భాగంగా కాకుండా ఆదేశికసూత్రాలలో ఆర్టికల్ 45లో దీనిని పొందుపర్చారు.
- 2002వ సంవత్సరంలో పార్లమెంటు 86వ రాజ్యాంగ సవరణను ఆమోదించింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 21ఎ-ను చేర్చి విద్యను ప్రాథమిక హక్కుని చేసింది. ఒక చట్టం ద్వారా ఈ ప్రాథమిక హక్కును అమలులోకి తేవాలని అందులో సూచించారు.
- 2005 నుండి విద్యాహక్కు బిల్లు పార్లమెంటులో చర్చించబడుతూ వచ్చింది. చివరికి 2009 జూలై 20న విద్యా హక్కు బిల్లును రాజ్యసభ ఆమోదించింది. ఆగస్టు 4వ తేదీన లోక్‌సభ ఆమోదించింది. 2009 సెప్టెంబరు 3వ తేదీన రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టం అయింది.
- 2010 ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. నమూనా నిబంధనలను కూడా విడుదల చేసింది.
- ఈ చట్టం పేరు **"Right of Children to free and Compulsory Education Act - 2009"** పిల్లల ఉచిత నిర్బంధ విద్యాహక్కుచట్టం 2009. సంక్షిప్తంగా దీనిని **RTE Act** లేదా విద్యాహక్కు చట్టంగా పిలుస్తున్నారు.

### 2. విద్యాహక్కు చట్టం సంగ్రహ రూపం

- విద్యాహక్కు చట్టంలో 7 అధ్యాయాలు, 38 సెక్షన్లు, ఒక షెడ్యూలు వున్నాయి. మొదటి అధ్యాయంలో 2 సెక్షన్‌లు వున్నాయి. ఈ చట్టం పరిధిని, చట్టంలో వినియోగించిన పదాలకు నిర్వచనాలు ఇందులో ఉన్నాయి.
- రెండవ అధ్యాయంలో 3 సెక్షన్‌లు వున్నాయి. 6-14 సంవత్సరాల మధ్య గల పిల్లలందరికీ ఉచితవిద్యను ప్రాథమిక హక్కుగా ప్రకటించే అంశాలున్నాయి.
- మూడవ అధ్యాయంలో 6 సెక్షన్లు వున్నాయి. కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను అందులో నిర్దేశించారు.
- నాల్గవ అధ్యాయంలో 16 సెక్షన్లు వున్నాయి. పాఠశాలలు, ఉపాధ్యాయులు నిర్వహించాల్సిన బాధ్యతలను పొందుపర్చారు.
- ఐదో అధ్యాయంలో 2 సెక్షన్లు వున్నాయి. ఇందులో పాఠ్యాంశాలు ప్రాథమిక విద్య పరిపూర్తికి సంబంధించిన అంశాలను పేర్కొన్నారు.
- ఆరో అధ్యాయంలో 4 సెక్షన్లు వున్నాయి. ఇందులో పిల్లల హక్కుల పరిరక్షణకు ఏర్పాట్లను పొందుపర్చారు.

# MANAGEMENT WISE TOTAL SCHOOLS 2011-12

| Sl.No. | District | CG | SG | MPP/ZPP | MPL | PA | PUA | TOTAL |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 4 | 375 | 3152 | 85 | 27 | 507 | 4150 |
| 2 | Vizianagaram | 3 | 547 | 2179 | 114 | 93 | 529 | 3465 |
| 3 | Visakhapatnam | 12 | 950 | 2827 | 149 | 89 | 992 | 5019 |
| 4 | East Godavari | 4 | 374 | 3433 | 283 | 159 | 1360 | 5613 |
| 5 | West Godavari | 2 | 150 | 2700 | 213 | 300 | 846 | 4211 |
| 6 | Krishna | 8 | 38 | 2559 | 178 | 614 | 854 | 4251 |
| 7 | Guntur | 3 | 100 | 3067 | 297 | 377 | 499 | 4343 |
| 8 | Prakasam | 2 | 169 | 3259 | 54 | 254 | 530 | 4268 |
| 9 | Nellore | 8 | 73 | 3389 | 107 | 121 | 549 | 4247 |
| 10 | Chittoor | 3 | 125 | 5062 | 156 | 66 | 1010 | 6422 |
| 11 | Kadapa | 2 | 81 | 3308 | 89 | 145 | 840 | 4465 |
| 12 | Anantapur | 10 | 113 | 3636 | 250 | 49 | 869 | 4927 |
| 13 | Kurnool | 2 | 178 | 2489 | 140 | 174 | 919 | 3902 |
| 14 | Mahbubnagar | 1 | 293 | 3659 | 0 | 60 | 1059 | 5072 |
| 15 | Rangareddy | 17 | 112 | 2303 | 0 | 50 | 2377 | 4859 |
| 16 | Hyderabad | 13 | 812 | 0 | 0 | 337 | 1839 | 3001 |
| 17 | Medak | 2 | 175 | 2837 | 0 | 11 | 716 | 3741 |
| 18 | Nizamabad | 1 | 212 | 2104 | 0 | 46 | 811 | 3174 |
| 19 | Adilabad | 2 | 1257 | 2726 | 0 | 39 | 780 | 4804 |
| 20 | Karimnagar | 3 | 209 | 2992 | 0 | 42 | 1628 | 4874 |
| 21 | Warangal | 6 | 512 | 2864 | 0 | 114 | 1413 | 4909 |
| 22 | Khammam | 4 | 640 | 2708 | 0 | 80 | 604 | 4036 |
| 23 | Nalgonda | 2 | 221 | 3140 | 0 | 88 | 1232 | 4683 |
| | Total | 114 | 7716 | 66393 | 2115 | 3335 | 22763 | 102436 |

Source:DISE data 2011-12(as on 30th Sept-2011)









## TEACHER PUPIL RATIO - 2011-12

| Sl. No. | Name of the District | Teacher Pupil Ratio: Primary Schools – Without Vidya Volunteers | Primary Schools – With Vidya Volunteers | Upper Primary Schools – Without Vidya Volunteers | Upper Primary Schools – With Vidya Volunteers | High Schools – Without Vidya Volunteers | High Schools – With Vidya Volunteers |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 24 | 20 | 19 | 17 | 26 | 25 |
| 2 | Vizianagaram | 23 | 21 | 19 | 18 | 28 | 26 |
| 3 | Visakhapatnam | 30 | 23 | 22 | 19 | 28 | 26 |
| 4 | East Godavari | 27 | 24 | 20 | 19 | 27 | 27 |
| 5 | West Godavari | 25 | 23 | 20 | 18 | 26 | 26 |
| 6 | Krishna | 27 | 26 | 19 | 18 | 25 | 25 |
| 7 | Guntur | 26 | 24 | 24 | 22 | 27 | 25 |
| 8 | Prakasam | 27 | 24 | 22 | 20 | 24 | 23 |
| 9 | Nellore | 24 | 21 | 21 | 19 | 22 | 22 |
| 10 | Chittoor | 24 | 21 | 19 | 17 | 24 | 24 |
| 11 | Kadapa | 25 | 23 | 23 | 22 | 26 | 25 |
| 12 | Anantapur | 28 | 23 | 24 | 20 | 26 | 24 |
| 13 | Kurnool | 37 | 31 | 32 | 26 | 30 | 29 |
| 14 | Mahabubnagar | 32 | 25 | 27 | 21 | 25 | 23 |
| 15 | Ranga Reddy | 33 | 29 | 24 | 23 | 29 | 28 |
| 16 | Hyderabad | 34 | 34 | 25 | 25 | 26 | 26 |
| 17 | Medak | 32 | 25 | 25 | 20 | 26 | 24 |
| 18 | Nizamabad | 30 | 25 | 19 | 18 | 26 | 24 |
| 19 | Adilabad | 30 | 22 | 24 | 19 | 27 | 24 |
| 20 | karimnagar | 24 | 23 | 19 | 19 | 25 | 24 |
| 21 | Warangal | 24 | 21 | 18 | 17 | 24 | 23 |
| 22 | Khammam | 26 | 22 | 22 | 18 | 25 | 23 |
| 23 | Nalgonda | 30 | 26 | 26 | 23 | 28 | 26 |
| | **TOTAL** | **28** | **24** | **22** | **20** | **26** | **25** |

Source : DISE data 2011-12 (as on 30th Sept-2011)

## BUDGET OUTLAY & EXPENDITURE - 2009 - 10
## SCHOOL EDUCATION DEPARTMENT

Rs. in Crores

| Item | Particulars | Elementary | Secondary | Others | Total |
|---|---|---|---|---|---|
| I | **Plan** | | | | |
| | Budget Estimates | 720.6 | 143.8 | 143.93 | 1008.33 |
| | Expenditure | 293.28 | 135.89 | 25.29 | 454.46 |
| II | **Non - Plan** | | | | |
| | Budget Estimates | 4153.99 | 2631.33 | 142.43 | 6927.75 |
| | Expenditure | 2964.56 | 2826.76 | 280.45 | 6071.77 |
| III | **Total (Plan + Non - Plan)** | | | | |
| | Budget Estimates | 4874.59 | 2775.13 | 286.36 | 7936.08 |
| | Expenditure | 3257.84 | 2962.65 | 305.74 | 6526.23 |

## BUDGET ESTIMATES - 2011 - 12
## SCHOOL EDUCATION DEPARTMENT

Rs. in Crores

| *Budget Estimates* | *Elementary* | *Secondary* | *Others* | *Total* |
|---|---|---|---|---|
| *Plan* | 632.22 | 1362.27 | 93.78 | 2088.27 |
| *Non - Plan* | 5506.06 | 5020.46 | 134.95 | 10661.47 |
| ***Total (Plan + Non - Plan)*** | **6138.28** | **6382.73** | **228.73** | **12749.74** |

◆ ఏడవ అధ్యాయంలో 4 సెక్షన్లు వున్నాయి. ఇందులో ఈ చట్టం అమలుకు అవసరమైన మార్గదర్శకాలు, నిబంధనలు వివిధ స్థాయిలలో రూపొందించే అంశాలను, ఇతరాలను పొందుపర్చారు.

◆ షెడ్యూలు : ఇందులో పాఠశాలలో వుండాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య, వారి పనిగంటలు, పాఠశాల భవనాల వసతులు, ఆటస్థలం, గ్రంథాలయం వగైరా సదుపాయాల వివరాలను నిర్దేశించారు.

## 3. పిల్లలందరికీ ఉచిత ప్రాథమిక విద్యాహక్కు

◆ 6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ప్రాథమికవిద్య ఉచితంగా, హక్కుగా అందించబడుతుంది.

◆ ఈ ప్రాథమిక విద్య కోసం పిల్లలు ఎలాంటి ఫీజులు, ఛార్జీలు ఖర్చులు చెల్లించనక్కరలేదు.

◆ ఈ పిల్లలకు వయసుకు తగ్గ తరగతిలో చేరడానికి వీలుగా పాఠశాలలోనే లేదా ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వబడుతుంది.

- ఈ పిల్లలు పాఠశాలలు తెరిచిన తర్వాత నిర్దిష్ట గడువులోగా చేరాలి. గడువు మీరిన తర్వాత కూడా వారిని చేర్చుకుని తీరాలి. అయితే విద్యాసంవత్సరం లోగా పూర్తి చెయ్యాల్సిన కోర్సుకు వారికి అదనపు శిక్షణకు ఏర్పాట్లు వుంటాయి.

◆ 8వ తరగతి వరకు ఎలాంటి బోర్డు పరీక్షలు వుండవు. 8వ తరగతి పూర్తి కాగానే వారికి సర్టిఫికెట్‌ను అందిస్తారు.

## 4. విద్యాహక్కు చట్టంలో ప్రైవేటు పాఠశాలలు

◆ ప్రభుత్వ సహాయం పొందని ప్రయివేటు పాఠశాలలు కూడా విద్యాహక్కు చట్టం పరిధిలోకి వస్తాయి.

◆ ఈ పాఠశాలలన్నీ 25 శాతం సీట్లను ప్రభుత్వం పంపించే బడుగు, బలహీన వర్గాల పిల్లలకు రిజర్వు చెయ్యాలి. ఈ సంవత్సరం మొదటి తరగతితో ఈ రిజర్వేషన్లు ప్రారంభం అవుతాయి.

◆ ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికీ అవుతున్న ఖర్చు లేదా ప్రయివేటు పాఠశాల వసూలుచేసే ఫీజు ఏది తక్కువ అయితే దానిని ప్రయివేటు సంస్థలకు ప్రభుత్వం చెల్లిస్తుంది.

◆ ప్రయివేటు పాఠశాలలన్నీ ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా గుర్తింపు కోసం విధిగా దరఖాస్తు చేసుకోవాలి. గుర్తింపు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే 1 లక్ష రూపాయలు వరకు జరిమానా విధించబడుతుంది.

◆ గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలు విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, ఉపాధ్యాయులకు కనీస అర్హతల్ని, పాఠశాలలో నిర్దేశించిన వసతుల్ని కల్పించాలి. ఇలా కల్పించని పాఠశాలల గుర్తింపును ప్రభుత్వం రద్దు చేస్తుంది. అయితే అర్హత గల ఉపాధ్యాయుల కోసం 5 సంవత్సరాలు, వసతుల కోసం 3 సంవత్సరాల గడువు ఇచ్చారు.

## 5. ప్రభుత్వ పాఠశాలలకు విద్యా కమిటీలు

◆ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో, ప్రభుత్వ సహాయంతో నిర్వహిస్తున్న పాఠశాలలలో ఈ చట్టం ప్రకారం పాఠశాల మేనేజింగ్‌కమిటీలు ఏర్పాటు అవుతాయి.

◆ ఇందులో స్థానిక ప్రభుత్వాల ప్రతినిధులు, తల్లిదండ్రుల ప్రతినిధులు, ఉపాధ్యాయ ప్రతినిధులు ఉంటారు.

◆ ఈ కమిటీలో 3/4 వంతు మంది తల్లిదండ్రుల / గార్డియన్ల ప్రతినిధులుంటారు. బడుగు, బలహీనవర్గాలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి. మొత్తం మీద ఈ కమిటీ సభ్యులలో సగం మంది మహిళలు వుండాలి.

◆ ఈ మేనేజింగ్ కమిటీలు పాఠశాల పనితీరును పర్యవేక్షిస్తుంది. పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తుంది. ప్రభుత్వాలు, వివిధ సంస్థల ద్వారా వచ్చే నిధుల వినియోగాన్ని పర్యవేక్షిస్తుంది. ఇతర నిర్దేశిత విధులను నిర్వహిస్తుంది.

## 6.పిల్లల హక్కుల పరిరక్షణ

◆ పిల్లల హక్కుల పరిరక్షణ బాధ్యతని "జాతీయ పిల్లల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు ఈ చట్టం అప్పగించింది. అలాగే రాష్ట్రాలలో ఈ కమిషన్‌యే అనుబంధంగా ఏర్పడే రాష్ట్ర కమిషన్లకు అప్పగించింది.

## 7. ఉపాధ్యాయుల బాధ్యత

◆ ప్రభుత్వం నిర్ణయించే అర్హతలు లేని ఉపాధ్యాయులంతా 5 సంవత్సరాలలోగా ఈ అర్హతను సంపాదించుకోవాలి. అలా సంపాదించుకోనివారు తొలగించబడతారు.

◆ వీరికి జీతభత్యాలు నిర్ణయించిన ప్రకారం చెల్లించబడతాయి.

◆ పాఠశాలకు సకాలంలో క్రమం తప్పకుండా రావాలి.

◆ పాఠ్యాంశాలను సకాలంలో పూర్తిచెయ్యాలి.

◆ విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అంచనా వేసి వారికి తోడ్పాటు నివ్వాలి.

◆ తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి. పిల్లల చదువు గురించి వారితో చర్చించాలి.

◆ ఈ విధులు నిర్వహణలో విఫలం అయితే క్రమశిక్షణా చర్యలు సర్వీసు నియమాలననుసరించి తీసుకోబడతాయి.

◆ ఉపాధ్యాయులకు దశాబ్దానికి ఒకసారి జరిగే జనాభా లెక్కల సేకరణ, ప్రకృతి బీభత్సాలు, ఎన్నికలకు సంబంధించిన డ్యూటీలు తప్ప మరే ఇతర విద్యాయేతర కార్యకలాపాలకు వినియోగించకూడదు. ■

# విద్యాహక్కు చట్టం - షెడ్యూలు

## పాఠశాలలు విధిగా పాటించాల్సిన నియమాలు

**I (a) 1 నుండి 5వ తరగతి వరకు**

**విద్యార్థులు - ఉపాధ్యాయులు**

60 మంది విద్యార్థులకు - ఇద్దరు ఉపాధ్యాయులు

61-90 మధ్య విద్యార్థులు ఉంటే - ముగ్గురు ఉపాధ్యాయులు

91-120 మధ్య విద్యార్థులుంటే - నలుగురు ఉపాధ్యాయులు

120-200 మధ్య విద్యార్థులుంటే - ఐదుగురు ఉపాధ్యాయులు

150 మందికి మించి పిల్లలు ఉంటే 5గురు ఉపాధ్యాయులతో పాటు ఒక హెడ్మాస్టరు అదనంగా వుండాలి.

200 మంది విద్యార్థులు దాటి ఉంటే విద్యార్థులు, టీచర్ల నిష్పత్తి 40:1గా వుండాలి. ఈ నిష్పత్తిలో హెడ్మాస్టరును మినహాయించాలి.

**I (b) 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు**

1. ప్రతి ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుండాలి. ఇందులో (ఎ) సైన్సు-లెక్కలు (బి) సోషల్ (సి) భాషలకు ఒక్కొక్క ఉపాధ్యాయుడు వుండాలి.
2. ప్రతి 35 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు వుండాలి.
3. ఈ మూడు తరగతులలో 100 మంది పిల్లలకు మించి ఉన్నప్పుడు అదనంగా (ఎ) ఒక హెడ్మాస్టరు (బి) ఆర్ట్ ఎడ్యుకేషన్‌కి ఒకరు, హెల్త్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు ఒకరు, వర్క్ ఎడ్యుకేషన్‌కు ఒకరు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు వుండాలి.

**II బిల్డింగులు**

అన్ని కాలాలకు తగిన బిల్డింగ్ వుండాలి. అందులో

1. ప్రతి ఉపాధ్యాయుడికి ఒక తరగతి గదితో పాటుగా అదనంగా ఒక గది ఆఫీసుగా, స్టోరుగా, హెడ్‌మాస్టర్ గదిగా వుండాలి.
2. వివక్ష లేకుండా అందరికీ అందుబాటుగా వుండాలి.
3. బాలురకు, బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు వుండాలి.
4. పిల్లలందరికి తగినంత పరిశుభ్రమైన త్రాగునీరు వసతి ఉండాలి.
5. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వంటశాల ఉండాలి.
6. ఆటస్థలం వుండాలి.
7. పాఠశాల భవనం భద్రత కోసం ప్రహరీగోడ లేదా ఫెన్సింగ్ వుండాలి.

**III విద్యాసంవత్సరంలో కనీస పనిదినాలు - బోధనా సమయం**

ఎ. 1 నుండి 5వ తరగతి వరకు 200 పనిదినాలు వుండాలి.

బి. 6 నుండి 8వ తరగతి వరకు 220 పనిదినాలు వుండాలి.

సి. 1 నుండి 5 తరగతులకు బోధన సమయం 800 గంటలు వుండాలి. 6 నుండి 8 తరగతులకు బోధన సమయం 1000 గంటలు

**IV** ఒక వారంలో ఉపాధ్యాయులకు పనిగంటలు బోధనకు, ప్రిపరేషన్‌కు కలిపి 45 గంటలు ఉండాలి.

**V బోధన ఉపకరణాలు :** బోధనకు, నేర్చుకోవడానికి ప్రతి తరగతికి అవసరమైన ఉపకరణాలు అందుబాటులో వుండాలి.

**VI గ్రంథాలయం :** ప్రతి పాఠశాలలో ఒక గ్రంథాలయం ఉండాలి. కథల పుస్తకాలతో పాటు వార్తాపత్రికలు, మాగజైన్‌లు, అన్ని సబ్జెక్టుల మీద పుస్తకాలు వుండాలి.

**VII క్రీడాసామాగ్రి :** గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కి అవసరమైన సామాగ్రి వుండాలి.

Best Compliments...




> Activity based learning > More than 150 live projects from 1st year onwards
> 100 and above students won the prizes in various competitions organized by Universities & IIT's > Best in Placements consecutive 9th year

AITAM

# ADITYA INSTITUTE OF TECHNOLOGY AND MANAGEMENT

## An Autonomous Institution

- Approved by AICTE, New Delhi
- Accredited by NBA, AICTE
- TEQIP Participating College
- UGC recognised u/s 2(f) & 12 (b)
- Permanently Affiliated to JNTUK
- Accredited by NAAC, UGC

**TEKKALI - 532 201, SRIKAKULAM Dist., A.P.**
**Tel : 94401 95534 www.adityatekkali.edu.in**




- ★ రాష్ట్ర విద్యారంగ చరిత్రలో ఉత్తమ స్థానాలలో ఒకటిగా వెలుగొందుతున్న నారాయణ ఐ.ఐ.టి అకాడమి, దిల్‌షుక్‌నగర్‌లో పనిచేసిన అనుభవశాలి **శ్రీ కొత్తపల్లి మన్మధరావు డైరెక్టర్‌గా** విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.




- ★ శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రతి విద్యార్థికి విషయాన్ని స్పష్టంగా, సూటిగా, సరళంగా అందించే బోధనా పద్ధతులను లైవ్ ఐ.ఐ.టి ఒలంపియాడ్ ప్రవేశపెట్టింది.

- ★ మోటివేషన్, పాజిటివ్ సైకాలజి కొరకు మానసిక నిపుణులతో ప్రత్యేక సెషన్స్ ఏర్పాటు చేయబడతాయి.

**5 Years LIVE IIT OLYMPIAD**
Address for Future IITians @ Success

Ramannapeta, Koretipadu
Guntur - 7 ; 0863-2237595, 9246757595

Second Cross
JKC College Road, JKC Nagar,
Guntur - 6. Cell : 8885491501

# రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ)

పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత. సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం - అభివృద్ధి చెందుతుంది. తమ పిల్లలు బాగా చదువుకుని ఎదగాలని, ప్రయోజకులు కావాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారు. అలాంటి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాభివృద్ధిలో భాగస్వాములైతే ప్రాథమిక స్థాయి విద్య అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమేగాక విద్యా ప్రమాణాలు మెరుగవుతాయి.

1. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 45 ప్రకారం 6-14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించవలసిన బాధ్యత ప్రభుత్వంతోపాటు మనందరిపైన ఉంది.
2. ఆర్టికల్ 51ఎ ప్రకారం దేశంలోని ప్రతి తల్లి / తండ్రి లేదా సంరక్షకుడు తమ పిల్లలకు 6 నుండి 14 సంవత్సరాల వయస్సులోని వారందరికీ విద్యావకాశాలు కల్పించటం ప్రాథమిక విధి.
3. అలాగే 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002 ప్రకారం ఆర్టికల్ 21ఎ విద్యను ప్రాథమిక హక్కుగా పరిగణించాలని నిర్దేశించినది.
4. దీనిలో భాగంగా ఉచిత, నిర్బంధ ఎలిమెంటరీ విద్య కొరకు కేంద్రప్రభుత్వం విద్యహక్కు బిల్లును 29 ఆగస్టు 2009న ఆమోదించింది. దీనికి అనుగుణంగా విద్యహక్కుచట్టం 2009 ఏప్రియల్ ఒకటి 2010 నుండి జమ్ము-కాశ్మీర్ మినహా దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది.

**లక్ష్యాలు :**

- సార్వత్రిక విద్యా సాధనకు మన రాష్ట్రంలో రాజీవ్ విద్యా మిషన్ పేరిట సర్వశిక్ష అభియాన్ ద్వారా కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి.
- బడిఈడు గల బాలలందరూ 2010-11 విద్యా సంవత్సరంలోగా ఎలిమెంటరీ విద్య (8వ తరగతి వరకు)ను పూర్తి చేసేలా కృషి చేయడం.
- ఇందుకోసం నాణ్యతతో కూడిన ప్రయోజనకరమైన ఎలిమెంటరీ విద్యపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం.
- 2010-11 సంవత్సరంలోగా ఎలిమెంటరీ విద్య స్థాయిలో, బాలురు, బాలికలు మధ్య వివక్షతను సామాజిక వర్గాల మధ్య వ్యత్యాసాలను తొలగించడం.
- 2010-11 విద్య సంవత్సరంలోగా సార్వత్రిక నిలుపుదలను సాధించడం.

## అమలవుతున్న కార్యక్రమాలు

**1. పాఠశాలలు అందుబాటు :**

**ప్రాథమిక పాఠశాలలు :**

- ఆవాస ప్రాంతములో 5 నుండి 10 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు కనీసం 25 మంది ఉండి 200 పైగా జనాభా కలిగి 1 కి.మీ. పరిధిలో నైబర్ హుడ్ పాఠశాల లేనట్లయితే నూతన పాఠశాల ఏర్పాటు చేయడం.

**ప్రాథమికోన్నత పాఠశాల :**

- ఆవాస ప్రాంతములో 5వ తరగతి ఉత్తీర్ణులయ్యే కనీసం 25 మంది ఉండి 3 కి.మీ. పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల (1 నుండి 8వ తరగతి) లేనట్లయితే ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటు చేయడం.

## ప్రభుత్వ విద్యా పథకాలు

**2. ఉపాధ్యాయులు :**

- ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాథమికోన్నత తరగతులలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించుకొనే సౌకర్యం ఉంది.

| తరగతులు | నమోదైన విద్యార్థుల సంఖ్య | అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్య |
|---|---|---|
| 1 నుండి 5 వరకు | 60 వరకు | 2 |
| | 61-90 వరకు | 3 |
| | 91-120 వరకు | 5 |
| | 121-200 వరకు | 5 గురు + 1 ప్రధాన ఉపాధ్యాయుడు |
| | 150 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే | 1:40 (ప్రధానోపాధ్యాయులు మినహా) |
| | 200 మంది కంటే ఎక్కువ | |
| 6 నుండి 8 వరకు (ప్రాథమికోన్నత తరగతులు) | I. కనీసం ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు అంటే | |
| | 1. సామాన్యశాస్త్రము / గణితం | ఒకరు |
| | 2. సాంఘిక శాస్త్రం | ఒకరు |
| | 3. భాషోపాధ్యాయులు | ఒకరు |
| | II. ప్రతి 35 మంది విద్యార్థులకు అదనంగా ఉపాధ్యాయులు | |
| | III. నమోదు విద్యార్థుల సంఖ్య 100 కంటే ఎక్కువ ఉంటే | |
| | 1. పూర్తి కాలం పనిచేసే ప్రధానోపాధ్యాయులు | ఒకరు |
| | 2. పార్ట్ టైమ్ విద్యావాలంటీర్లు | ఒకరు |
| | ఎ) కళావిద్య | ఒకరు |
| | బి) ఆరోగ్య మరియు శారీరక విద్య | ఒకరు |
| | సి) పని అనుభవం | - |

**3. అదనపు తరగతి గదులు :**

**ప్రాథమిక పాఠశాలలు :**

- ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం వరండాతో కూడిన రెండు గదులతోపాటు ప్రధానోపాధ్యాయుని గది / కార్యాలయం / స్టోర్ రూము ఉండాలి.
- ఏదైనా పాఠశాలలో తరగతి గదులతో పాటు అదనంగా ఉన్న గదులలో ఒక దానిని ప్రధానోపాధ్యాయుని గది / కార్యాలయం / స్టోర్ రూముగా పరిగణించబడును.
- ఉపాధ్యాయుల సంఖ్య పెరిగిన కొలది ఉపాధ్యాయుల పోస్టులకు సమానమైన తరగతి గదులు ఉండును. ప్రధానోపాధ్యాయుని గది అదనం.

**4. మరుగుదొడ్లు :**

- బాలబాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల సదుపాయం ఏర్పాటు చేయడం.

**5. త్రాగునీటి సౌకర్యం :**

- ప్రతి పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటుకు కృషి చేయడం.

**6. విద్యుత్తు సౌకర్యం :**

- ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించబడినది.

**7. పాఠశాల భవనాల నిర్వహణ మరియు స్వల్ప మరమ్మత్తులు :**

- 3 గదుల వరకు గల పాఠశాలకు రూ|| 5000/-లు, 4 గదులు మరియు అంతకంటే ఎక్కువ గదులు గల పాఠశాలకు రూ|| 10,000/-లు ప్రతి సంవత్సరం అందజేయబడును.

**8. భారీ మరమ్మత్తులు :**

- భారీ మరమ్మత్తులు క్రింద కనీసం 10 సంవత్సరాలు పై బడిన నిర్మాణము జరిగిన భవనములకు ప్రతి సంవత్సరము 5 శాతము పాఠశాలలకు అవసరమైన నిధులు మంజూరు చేయబడతాయి.

**9. పాఠశాల గ్రాంటు :**

- పాఠశాల అవసరాల కొరకు ప్రతి ప్రాథమిక పాఠశాలకు రూ|| 5000/- మరియు ప్రాథమికోన్నత పాఠశాలకు-ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత

తరగతులు కలిపి రూ॥ 5000/- మరియు రూ॥ 7000/- మరియు మొత్తం రూ॥ 12,000/- స్కూలు గ్రాంటు అందజేయబడును.

**10. నూతన ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలకు బోధనాభ్యసన పరికరాల గ్రాంటు (టి.ఎల్.ఇ.) :**

- నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతి ప్రాథమిక పాఠశాలకు రూ॥ 20,000/-లు మరియు ప్రాథమికోన్నత పాఠశాలకు రూ॥ 20,000/-, రూ॥ 50,000/- చొప్పున టి.ఎల్.ఇ. కొనుగోలు నిధులు ఇవ్వబడును. ప్రస్తుతం 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో 8వ తరగతి ప్రవేశపెట్టినట్లయితే అదనంగా రూ॥ 15,000/- మంజూరు చేయబడతాయి.

**11. ఉపాధ్యాయ గ్రాంటు :**

- ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయునికి రూ॥ 500/- చొప్పున ఉపాధ్యాయ గ్రాంటు ఇవ్వబడును.

**12. ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు :**

- సంవత్సరములో 20 రోజులు (10 రోజులు మండలస్థాయి, 10 రోజులు పాఠశాల కాంప్లెక్స్ స్థాయి) ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు, 30 రోజులు నూతనంగా నియమించబడిన శిక్షితులైన ఉపాధ్యాయులకు, 60 రోజులు ఇంతవరకు శిక్షణ పొందని (అన్ ట్రెయిన్డ్) ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చే సౌకర్యం కలదు. మండల స్థాయిలో శిక్షణకై రోజుకు ఉపాధ్యాయునికి రూ॥ 100/- చొప్పున, పాఠశాల కాంప్లెక్స్ స్థాయిలో రోజుకు రూ॥ 50/- చొప్పున ఇవ్వబడును.

**13. సమాజ సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు :**

- ప్రతి సంవత్సరం ఒక్కొక్క పాఠశాల నుండి ఆరుగురికి, ఒక్కొక్క గ్రామ పంచాయితీ లేదా వార్డు నుండి నలుగురికి ఆరు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో మూడు రోజులు రెసిడెన్షియల్ పద్ధతిలో, మరో మూడు రోజులు నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.
- రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించే శిక్షణకు రోజుకు ఒక్కొక్క సభ్యునికి రూ॥ 100/- చొప్పున, నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించే శిక్షణకు రోజుకు రూ॥ 50/- ఖర్చు చేయబడును.

**14. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు :**

- సంవత్సరములో ప్రత్యేక అవసరాలు గల ప్రతి విద్యార్థికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి రూ॥ 3000/-ల సౌకర్యం కలదు.
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, తీవ్ర, అతితీవ్ర వైకల్యం గల పిల్లలకు రిసోర్స్ టీచర్ల ద్వారా ఇంటి వద్దనే విద్య అందించడం జరుగుతుంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలలో పాఠశాలలో చేర్పించుటకు అవకాశం గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించటం, వారిని కొనసాగించుటకు పిల్లలకు అవసరమైన బోధనోపకరణముల సరఫరా చేయడం అవసరమైన పిల్లలకు శస్త్ర చికిత్సలు చేయించడంలో సహాయం అందించడం. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కొరకు శిక్షణ పొందిన రిసోర్స్ ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుంది.

**15. వినూత్న కార్యక్రమాలు :**

- ఎస్.సి/ఎస్.టి పిల్లల విద్య, బాలికల విద్య, పూర్వ ప్రాథమిక విద్య, మైనారిటీ పిల్లల విద్య, పట్టణ అణగారిన పిల్లల విద్య మరియు కంప్యూటర్ విద్యలో వినూత్న కార్యక్రమాలు చేపట్టడం.

**16. మండల రిసోర్స్ కేంద్రాలు, పాఠశాల సముదాయ గ్రాంటు :**

- మండల రిసోర్స్ కేంద్రానికి రూ॥ 90,000/-లు మరియు స్కూల్ కాంప్లెక్స్‌కు రూ॥ 25,000/- విడుదల చేయబడును.
- అలాగే సమావేశాలు, ప్రయాణభత్యాలు క్రింద నెలకు రూ॥ 2,500/- మరియు 1,000/- చొప్పున 12 నెలలకు విడుదల చేయబడును.

**17. బడి బయట పిల్లలకు విద్యావకాశాలు :**

- బడి బయట పిల్లలను వయస్సుకు తగిన తరగతిలో నమోదు చేయించుటకు వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటకు ఆర్.ఎస్.టి.సి.,

ఎన్.ఆర్.ఎస్.టి.సి., వర్క్ సైటు పాఠశాలలు, సీజనల్ హస్టల్స్ మొదలగునవి ఏర్పాటు చేయాలి.

- ఆనాధ పిల్లలు, వీధిబాలలు, బాలకార్మికుల వివరాలను హెల్ప్‌లైను ద్వారా సేకరించి (ట్రాన్సిట్‌హోమ్)లలో చేర్పించి విద్యను అందించడం.

**18. ఎలిమెంటరీ స్థాయి జాతీయ బాలికల విద్య కార్యక్రమం (ఎన్.పి.ఇ.జి.ఇ.ఎల్) :**

- ఈ కార్యక్రమం క్రింద ప్రతి మొడల్ క్లస్టర్ పాఠశాలకు రెండు విధాలైన గ్రాంట్లు విడుదల చేయబడును.

- నాన్ రికరింగ్ గ్రాంటు : ఈ గ్రాంటు క్రింద ప్రతి మోడల్ క్లస్టర్ పాఠశాలకు రూ॥ 30,000/- దిగువ విధముగా వినియోగించుటకు -

ఎ) లైబ్రరీ పుస్తకాల కొనుగోలుకు రూ॥ 10,000/-

బి) వృత్తి విద్యా నిర్వహణకు కావాల్సిన ఎక్విప్‌మెంట్ కొరకు రూ॥ 10,000/-

సి) ఆటలు మరియు క్రీడల సామాగ్రి కొనుగోలుకు రూ॥ 10,000/-

- రికరింగ్ గ్రాంటు రూ॥ 62,700/- దిగువ విధముగా విడుదల చేయబడును.

| | | |
|---|---|---|
| 1 | పాఠశాల నిర్వహణ, వృత్తి విద్యా కార్యక్రమాలు మేళాలు మొదలగునవి వాటి నిర్వహణకు- | రూ॥ 27,000/- |
| 2 | ఉత్తమ పాఠశాలలకు అవార్డులు | రూ॥ 5,000/- |
| 3 | బాలికా సాధికారితా కార్యక్రమాల కొరకు | రూ॥ 22,000/- |
| 4 | పూర్వ ప్రాథమిక పాఠశాలలు / పాఠశాలల సంసిద్ధతా కార్యక్రమాల కొరకు | రూ॥ 5,000/- |
| 5 | సామాజిక చైతన్య కార్యక్రమాల నిర్వహణ కొరకు | రూ॥ 3,700/- |
| మొత్తం | | రూ॥ 62,700/- |

**19. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కే.జి.బి.వి.) :**

ఈ పాఠశాలలు విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులు (మండలాలు) బడిబయట బాలికల కోసం ఏర్పాటు చేయబడినవి.

| మోడల్ | రకం | నాన్ - రికరింగ్ | నాన్ - రికరింగ్ బిల్డింగ్ గ్రాంటు మినహా |
|---|---|---|---|
| 1 | పాఠశాల మరియు హాస్టల్ భవనంతో కలిపి 100 మంది బాలికలు | రూ॥ 32.07 లక్షలు | రూ॥ 9.95 లక్షలు |
| 2 | పాఠశాల మరియు హాస్టల్ భవనంతో కలిపి 50 మంది బాలికలకు | రూ॥ 23.95 లక్షలు | రూ॥ 8.08 లక్షలు |
| 3 | ఇది వరకే హాస్టల్స్ కల్గి ఉన్న పాఠశాలల్లోని 100 బాలికలకు | రూ॥ 17.950 | రూ॥ 8.05 లక్షలు |
| 4 | ఇది వరకే ఏర్పాటు చేయబడి ఉన్న హాస్టళ్ళ సామర్థ్యాన్ని పెంచడానికి | రూ॥ 17,050/- ప్రతి బాలికలకు ప్రతి సం॥నికి | రూ॥ 8050/- ప్రతి బాలికకు |

**20. యూనిఫామ్స్ :**

- 1 నుండి 8వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలందరికీ, ఎస్.సి/ఎస్.టి బాలలందరికీ మరియు దారిద్రరేఖ దిగువనున్న బి.సి/ఓ.సి బాలికలందరికీ యూనిఫామ్‌లు కొనుగోలు కొరకు సంవత్సరానికి రూ॥ 400/- లు చెల్లించబడును.

**21. రవాణా సౌకర్యం :**

- పాఠశాలలు ఏర్పాటు చేయడానికి వీలుకాని ప్రాంతాలలో మరియు జనసాంద్రత కలిగిన ప్రాంతాలలో ఉండే వారికి, రవాణా సౌకర్యం కల్పించడం.

- పట్టణ మురికి వాడల్లోని పిల్లలకు, అనాధ వీధి బాలల కోసం పాఠశాల ఏర్పాటు చేయడానికి స్థల వసతి లేని ప్రాంతాల్లో ఉండే పిల్లల కొరకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం.

**22. రెసిడెన్షియల్ పాఠశాలలు :**

- జనసాంద్రత తక్కువగా ఉండే ప్రాంతాలు, కొండ ప్రాంతాలు దట్టమైన అడవి ప్రాంతాల్లో ఉండే పిల్లలకు మరియు పట్టణ మురికి పిల్లలకు, అనాధ పిల్లలు మరియు వీధి బాలల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం. ◆


BVC ENGINEERING COLLEGES
BVC GROUP
ODALAREVU • AMALAPURAM • RAJAHMUNDRY
Accredited by NBA & NAAC 'A'-Grade,
Approved by AICTE-New Delhi with PIO Status,
Permanently Affiliated to JNTUK-Kakinada.
NATIONAL BOARD of ACCREDITATION
IAO
YEARS OF EXCELLENCE
16 YEARS
1997 - 2013
KAKINADA
250+
PLACEMENTS in 2012-13
SYNTEL
HDFC
Honeywell
IBM
RELIANCE
L-Cube
REC
DynPro
HCL
TrewPort
meil
WIPRO
Cummins
Apollo
Vijay
MOLD-TEK
Infotech
COURSES OFFERED
UG Programmes
ECE ME
CSE EEE
Civil
PG Programmes
M Tech
MBA MCA
HALL MARKS OF BVC
• Accredited NAAC - 'A' Grade for 5years.
• UG programmes accredited by NBA of AICTE.
• Faculty student ratio maintained at 1:15 lead by Ph.Ds
• 100% ragging free campus with green environment.
• Separate soft skill development wing.
• Separate counseling and guidance cell.
• Digital library with online & print journals.
• Sports & recreation facilities with indoor Badminton Court & Gym.
• Separate boys & girls hostels with hygiene mess facility.
• 1700 computers with hi-speed LAN, Servers.
• Wi-Fi with 24x7, 20 Mbps internet facility.
• Air conditioned seminar halls with a capacity of 200 with state of the art audio visual equipment.
• INFOSYS campus connect programme
• WIPRO mission 10x
• BTBP center for Research & Development
• UNISYS Cloud Lab
East Godavari District, Andhra Pradesh, India - 533 210. Ph: +91 8856 250 045.
Mob: +91 94901 24094, +91 98491 37172, +91 98480 33245, Fax: +91 8856 250 881.
dean.admissions@bvcgroup.in, www.bvcec.org


సాంప్రదాయం
మళ్ళీ మొదలైంది...
Chirala weaves
Start again with Tradition
Vivekananda Nagar Colony, Kothapeta, CHIRALA - 523 157.
Prakasam Dist., (A.P.)
Tel : 08594 - 236474, Cell : 9701368530
E-mail : chiralaweaves@gmail.com
Exclusive Manufacturers of SEKHO, UDAYKOTA, KOLLAM SILK, GREEN LEAF & SILK PRINTS

# మండల స్థాయిలో ఆదర్శ పాఠశాలలు

## ప్రభుత్వ విద్యా పథకాలు

**నాణ్యతే ప్రమాణంగా ఆరువేల బ్లాకులలో ఆదర్శ పాఠశాలల ఏర్పాటు :**

**రాష్ట్రంలో 355 ఆదర్శ పాఠశాలలు**

**2009-10 తాత్కాలిక బడ్జెట్‌లో 312.90 కేటాయింపు :**

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా బ్లాక్ స్థాయిలో మెరుగైన విద్యను అందించేందుకు **6** వేల మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం **2009-10** తాత్కాలిక బడ్జెట్‌లో **312.90** కోట్లను కేటాయించారు. **2007** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బ్లాక్‌స్థాయిలో **6** వేల ఉన్నత ప్రమాణాల పాఠశాలల ఏర్పాటును ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రస్తావించారు. దీనితో బడ్జెట్‌లో వీటికి ప్రాధాన్యం లభించింది. ఈదఫా విద్యారంగానికి **41,978.21** కోట్లను కేటాయించారు. **2008-09** బడ్జెట్‌లో కేటాయించిన **37,366.57** కోట్ల కంటే ఇది **4,611** కోట్లు ఎక్కువ. ఇందులో పాఠశాల విద్యకు **28,799.21** కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యకు **13,179** కోట్లు దక్కాయి. మదర్సాలలో నాణ్యమైన విద్యను అందించే పథకానికి ఈ బడ్జెట్ **45** కోట్లు కేటాయించగా, మైనార్టీ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల మెరుగుకు **4.50** కోట్లు దక్కింది. మాధ్యమిక విద్య (సెకండరీ)ను బలోపేతం చేసేందుకు రాష్ట్రీయ మాధ్యమిక్ శిక్షా అభియాన్ (ఆర్.ఎమ్.ఎస్.ఎ) అనే నూతన పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో **1,143.46** కోట్లు కేటాయించారు. సర్వశిక్షా అభియాన్ పథకం వల్ల ప్రాథమికోన్నత విద్యలో విద్యార్థుల సంఖ్య అంచనాలకు మించి పెరిగిపోవడంతో ఆ డిమాండ్‌ను తట్టుకునేందుకు వీలుగా ఆర్.ఎం.ఎస్.ఎ. పథకానికి రూపకల్పన చేశారు. విశ్వవిద్యాలయ నిధుల కమిషన్ (యూజిసి)కి ఈ దఫా **6,545.11** కోట్లు కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరం కేటాయింపులు **5,482.36** కోట్లతో పోలిస్తే ఇది **1,062.75** కోట్లు అదనం. దేశంలో నూతనంగా **15** కేంద్రీయ విశ్వవిద్యాలయాల స్థాపనకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను జారీ చేసినట్లు కేంద్రం ప్రకటించింది.

**పూర్వపరాలు :**

పదవ పంచవర్ష ప్రణాళిక అమలు సమయంలో ఉన్నత పాఠశాల విద్య అత్యంత అవసరమైన విషయంగా పరిగణించలేదు. పథకాలలో నాణ్యతను పెంచడానికి, ప్రజలు వాటిని అందుకోవడానికి కొన్ని చిన్న పథకాలు అమలు జరిగాయి. కాని ఈ పథకాలు విస్తారంగా ప్రజలకు చేరాయి, పథకాలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ పథకాలు భారత మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి అనుబంధ సంస్థలు ద్వారా అమలు జరిగాయి. ఇవి ప్రణాళికా పథకాలు పాఠశాల పద్ధతుల మీద కేంద్రీకరించబడి అమలు జరిగాయి. ఇందులో వైకల్యం గల మరియు బాలికలకు విద్య కోసం అవసరమైన వసతి గృహాలు, సమాచార, ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని అంటే కంప్యూటర్ విద్యను పాఠశాలలో అందించడం, ఉన్నత విద్యలో సాంకేతిక స్వయం ఉపాధి, విద్యను ఒపెన్ మరియు దూర విద్యా విధానంలో అందించడం జరిగింది.

అందరికి ప్రాథమిక విద్య అనేది రాజ్యాంగం ప్రకారం తప్పనిసరి. ఇది తప్పకుండా అందరికి అవసరం, ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళి ఉన్నత పాఠశాల విద్యను కూడా అందరికి అందించవలసిన అవసరం ఉంది. ఈ లక్ష్యాలను అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలో విస్తృత సంఖ్యలో విజయాలు సాధించారు.

ముఖ్యంగా బాలికలు, యస్.సి., యస్.టి. వారికి ముఖ్యంగా సైన్సు, కామర్స్ మరియు సాంకేతిక ఉపాధి శిక్షణలో ప్రాముఖ్యతను ఇవ్వడం ద్వారా అందరికి ఉన్నత పాఠశాల

విద్య విస్తరింపచేయవచ్చు.

..... నియమాలు, భవనాలు, ప్రమాణాలతో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి పెడుతుంది. అదే విధమైన ప్రమాణాలతో కేంద్రీయ విద్యాలయాలపై పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

**ఆదర్శ పాఠశాల - భావన :**

కేంద్రీయ విద్యాలయం మాదిరిగానే ఈ ఆదర్శ పాఠశాలలు మౌలిక సదుపాయాలు, వసతులు కల్గి ఉంటాయి. ఇందులో పిల్లల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులు ఉంటారు, కంప్యూటర్ ఆధారిత విద్య, విద్యాలయ వాతావరణం, ఖచ్చితమైన పాఠ్యాంశాలు, ఉత్పత్తి మరియు ఫలితములకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**ఆదర్శ పాఠశాలలో ముఖ్యమైన అంశాలు :**

- ఆదర్శ పాఠశాలలో భౌతిక, భావోద్వేక, కళాత్మక అభివృద్ధితో కూడిన సమీకృత మరియు కలుపుకుపోయే విద్యను అందిస్తారు.
- ఈ పథకంలో భాగంగా కొత్త పాఠశాలలను ప్రారంభించడంగాని లేదా పనిచేస్తున్న పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది.
- అవసరమైన సదుపాయాలను ఈ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒక్క పాఠాలు చెప్పడానికి అవసరమైన పరికరాలే కాకుండా ఆటలకు, ఇతర కార్యక్రమాలకు అవసరమైన పరికరాలను కూడా అందించడం జరుగుతుంది. ఆటలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, బయట అవగాహనా కార్యక్రమాలకు ఈ పాఠశాలలో మంచి అవకాశం ఇస్తారు. ఆటస్థలం, పూలతోటలు, ఆడిటోరియంలు మొదలగు సదుపాయాలు ఈ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేస్తారు.
- పాఠ్యాంశములు స్థానిక సంస్కృతికి తగ్గట్టుగా ఉంటుంది మరియు విద్యార్థులు వివిధ పనులు చేయడం వల్ల వచ్చే అనుభవాల ద్వారా నేర్చుకుంటారు.
- ఈ పాఠశాలలకు సరిపోయినంత కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం, ఇంటర్నెట్ అనుసంధానం మరియు కంప్యూటర్ నేర్పే అధ్యాపకులను ఏర్పాటు చేస్తారు.
- అధ్యాపకులు విద్యార్థుల నిష్పత్తి 1:25లో ఉంటుంది. ప్రతి తరగతి గది 30 మంది చదువుకోవడానికి వీలుగా ఉంటుంది. అంతేకాకుండా ప్రతి తరగతికి విద్యార్థులు నిష్పత్తి 1:40కి మించకుండా ఉంటుంది.

## ప్రభుత్వ విద్యా పథకాలు

- ఈ పాఠశాలలో సాధారణ ఉపాధ్యాయులతో పాటు అదనంగా కళలకు సంగీతానికి ప్రత్యేక ఉపాధ్యాయులను నియమిస్తారు. ఈ పాఠశాలలో భారతీయ సంస్కృతి, కళలు, వృత్తులకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తారు.
- సైన్సు, లెక్కలు, ఇంగ్లీషుకు ప్రత్యేక ప్రాముఖ్యాన్నిస్తారు. అవసరమనుకుంటే చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులను కూడా ఏర్పాటు చేస్తారు.
- పాఠశాల పాఠ్యాంశాలలో నాయకత్వ లక్షణాలు, టీంలో పనిచేసే టీంను గెలిపించడం, వివిధ చోట్ల పాల్గొనే సామర్థ్యాలు, వ్యక్తిత్వ జీవిత నైపుణ్యాలు, నిజ జీవితంలో సమస్యలను ఎదుర్కొవడం వంటి వాటిపై కూడా శిక్షణ ఇస్తారు.
- పాఠశాలలో ఆరోగ్య విద్య మరియు ఆరోగ్య పరీక్షలను విద్యార్థులను పరిచయం చేస్తారు.
- విద్యార్థులు, ఉపాధ్యాయుల కొరకు మంచి పుస్తకాలు, పత్రికలతో కూడిన మంచి గ్రంథాలయం ఏర్పాటు చేస్తారు.
- పాఠ్యాంశములో భాగంగా విద్యార్థుల కొరకు క్షేత్ర సందర్శనలు, విజ్ఞాన యాత్రలు ఏర్పాటు చేస్తారు.
- రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పాఠశాలలను ఏ మీడియంలో నిర్వహించాలో నిర్ణయిస్తారు. అదికాకుండా ఇంగ్లీషులో పాఠ్యాంశాలు బోధించడం, మాట్లాడే ఇంగ్లీషును నేర్పించడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు.
- రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పాఠశాలలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు


VIKAS TALENT HIGH SCHOOL
VIKAS
PROSPECTUS
Estd : 2001
VIKAS TALENT HIGH SCHOOL
(Co-Educational)
Recognised by Govt. of A.P.
LKG to X (EM) & VIII to X (TM)
VIKAS TALENT HIGH SCHOOL
SRIKAKULAM
KNOWLEDGE IS POWER
VIKAS TALENT SCHOOL
వికాస్ టాలెంట్ హైస్కూల్
Behind R.T.C. Complex, R.K. Nagar
SRIKAKULAM - 532 001
Ph.: 08942-224730
PROSPECTUS
VIKAS TALENT HIGH SCHOOL

# శ్రీ వివేకానంద



## డిగ్రీ పీ.జి కళాశాల

(ఆంధ్రా యూనివర్శిటీ అనుబంధ సంస్థ)

డిగ్రీ గ్రూపులు : B.SC (M.P.C, M.P.C.S, C.B.Z, Bio.Tech, Bio.CHEM) B.com, B.A

పి.జి గ్రూపులు : M.Sc (Organic Chemistery) M.H.R.M., M.A., B.B.M, B.H.M

ఎస్. కోట

ఫోన్ : 9493706871,
9704636931

కరస్పాండెంట్
CH.R.K. Prasad
M.Com., B.Ed

# చైతన్య జూనియర్, ఒకేషనల్ డిగ్రీ కాలేజి

ఎస్. కోట, విజయనగరం జిల్లా

ఇంటర్ గ్రూపులు : M.P.C, Bi.P.C., H.E.C, C.E.C (తెలుగు & ఇంగ్లీషు మీడియం)
డిగ్రీ గ్రూపులు : B.Sc (MPC, MPCS, CBZ, BAC) B.Com, B.A, (HET, HEP)

# భవాని ఐ.టి.ఐ

విశాఖ రోడ్, ఎస్.కోట, విజయనగరం జిల్లా

(భారత ప్రభుత్వము, ఎంప్లాయ్‌మెంట్ మరియు ట్రైనింగ్ న్యూఢిల్లీ వారిచే గుర్తింపు పొందిన సంస్థ)

ట్రేడులు : ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, వెల్డర్

కరస్పాండెంట్
రెడ్డి వెంకన్న

చేస్తారు.

- విద్యార్థుల ప్రవేశం కొరకు ప్రత్యేక పరీక్ష నిర్వహించి, విద్యార్థులకు అడ్మిషన్ కల్పిస్తారు.
- రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి స్వతంత్ర ప్రక్రియలో అభివృద్ధి చేసిన నియమాల ప్రకారం ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు.
- ఈ ఆదర్శ పాఠశాలలు పేస్ సెట్టింగ్ అంటే కళలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కలిగి ఉంటాయి. దాని వలన పొరుగున ఉన్న స్థానిక పాఠశాలలు లబ్ధిపొందుతాయి.

**కార్యక్రమ అమలు :**

ఆరువేల ఆదర్శ పాఠశాలలో 2500 పాఠశాలలు విద్యాపరంగా వెనుకబడి ఉన్న మండలాల్లో కేంద్రీయ విద్యాలయ మాదిరిగా ఏర్పాటు చేస్తారు. మరొక 2500 పాఠశాలలు ప్రభుత్వ-పబ్లిక్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తారు. మిగతా 1000 పాఠశాలలకు ఎలా ఏర్పాటు చేయాలో ఇంకా విధివిధానాలు నిర్ణయించలేదు.

**రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కేంద్రీయ విద్యాలయ మాదిరి 2500 ఆదర్శ పాఠశాలలు :**

- ప్రాంతము విద్యాపరంగా వెనుకబడిన మండలాల్లో 2500 పాఠశాలలు ఏర్పాటు చేస్తారు.
- భూమి ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పాఠశాలల ఏర్పాటు చేయడానికి భూమిని అందిస్తుంది.
- పాఠశాలల ఎంపిక భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ రాష్ట్రాలవారీగా ఆదర్శ పాఠశాలల సంఖ్యను నిర్ణయిస్తుంది. దాని తరువాత రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలా లేదా ఉన్న పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా అభివృద్ధి చేయడమా అనే విషయంలో నిర్ణయం చేయవచ్చు.

**మాధ్యమం** - ఏ మీడియంలో చదువు భోదించాలనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికిచ్చేశారు. కాని ఇంగ్లీషులో భోదించుట, మాట్లాడే ఇంగ్లీషు నేర్పించుట వంటి విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు.

**తరగతులు** - ఈ ఆదర్శ పాఠశాలలు ఒకవేళ పాఠశాల ఇంగ్లీషు మాధ్యమంలో నిర్వహిస్తున్నట్లయితే ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు (VI to XII) ఉంటుంది. ప్రతి తరగతి రెండు సెక్షనులను కల్గి ఉంటుంది. ఒకవేళ పాఠశాల స్థానిక భాషలో నిర్వహిస్తున్నట్లయితే అక్కడ IX నుండి XII నిర్వహిస్తారు.

**యాజమాన్యం, నిర్వహణ**- ఈ పాఠశాలలను కేంద్రీయ విద్యాలయాల మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.

# ప్రభుత్వ విద్యా పథకాలు

**నిర్మాణం :**

- రాష్ట్ర సంస్థల ద్వారా ఈ ఆదర్శ పాఠశాలల భవనాల నిర్మాణం జరుగుతుంది.
- వీటికి సంబంధించిన నియమ నిబంధనలు కేంద్రీయ విద్యాలయం లేదా రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు అందిస్తుంది.
- రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ వ్యక్తులచే నియమ నిబంధనల ప్రకారం భవన నిర్మాణం చేపట్టవచ్చు.

**అడ్మిషన్ :**

- కేంద్రీయ విద్యాలయాలు నిర్వహించే మాదిరిగానే విద్యార్థుల అడ్మిషన్ కొరకు పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్ర రిజర్వేషన్ రూల్స్ ఈ అడ్మిషన్ విషయంలో అవలంబిస్తారు.
- ఈ పాఠశాల భవనాలు భూకంపాలకు తట్టుకునేట్టుగా, అగ్ని ప్రమాదాలను నుండి భద్రత ఉండే విధంగా నిర్మిస్తారు.
- ప్రకృతి వనరుల నుండి జనించే ఇంధన వనరులు మరియు సౌరశక్తి నుండి వచ్చే ఇంధన వనరుల ద్వారా శక్తిని ఉపయోగించుకునేటట్టు భవనాలు నిర్మించబడతాయి.

**కేంద్రీయ విద్యాలయాల నియమాలతో ఏర్పాటు**

**చేస్తున్న 2500 పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర :**

- ఈ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వాలతో ఏర్పాటు కాబడి, వాటితో నిర్వహించబడతాయి. ఈ పాఠశాలలు కొత్తగా ఏర్పాటు కావచ్చు లేదా ఉన్న పాఠశాలలనే ఆదర్శ పాఠశాలలుగా మార్చవచ్చు.
- రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలు కేంద్రీయ విద్యాలయాలు మాదిరి సొసైటీలను ఏర్పాటు చేసి, ఈ పాఠశాలలను వాటికి అనుసంధానం చేయాలి.
- రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలు ఈ పాఠశాలలకు అవసరమైన ప్రదేశంలో భూమిని అందించాలి.
- ప్రతి రాష్ట్రం ఈ పథకాన్ని నిర్ణయించిన కాలంలో పూర్తి చేయడానికి అవసరమైన ప్రణాళికను రూపొందించాలి.
- కేంద్రీయ విద్యాలయ, నవోదయ విద్యాలయ నియమాలలో నిర్ణయించిన కనీసంగా కావలసిన భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందించాలి. భూమి అందుబాటులో లేని పక్షంలో కొంచెం వెసులుబాటు కల్పించవచ్చు.
- ఈ పాఠశాలలు విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాలలో మరియు షెడ్యూల్ V ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. పనిచేస్తున్న పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా మార్చుతున్నట్లయితే ముందుగా అక్కడ ఉన్న ఆశ్రమ పాఠశాలలకు అవకాశం ఇవ్వాలి.
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీల ద్వారా భవనాలు నిర్మించబడతాయి మరియు వాటి ద్వారా నిర్వహించబడతాయి. రాష్ట్ర వాటాగా మూలధన వ్యయాన్ని ఈ సొసైటీలలో జమ చేయాలి.
- ప్రభుత్వ-ప్రయివేట్ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేపట్టవచ్చు. నిర్వహణ చేయవచ్చు సమాన నిష్పత్తితో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చెల్లింపును చేయవచ్చు.
- రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర పర్యవేక్షణ కమిటీలో కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు.
- తాత్కాలికంగా పాఠశాలలు పనిచేయడానికి అందుబాటులో ఉన్న సదుపాయాలను కేంద్రీయ విద్యాలయాలకు, సొసైటీలకు అందిస్తే అవి తమ కార్యకలాపాలను ప్రారంభిస్తాయి.

**నిధుల వివరాలు :**

- ఖర్చు అయ్యే మూలధన వ్యయంలో 75 శాతం కేంద్ర ప్రభుత్వం భరించగా, మిగతా 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. పదకుండవ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వ వాటాగా 75:25 వివరించడం జరిగింది. పన్నెండవ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 50:50. ప్రత్యేక కేటగిరిలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర వాటా 90:10.

## ప్రభుత్వ విద్యా పథకాలు

**వ్యయం నియమాలు :**

- కేంద్రీయ విద్యాలయ మాదిరి పాఠశాలలను నిర్మించడానికి, అంటే VI నుండి XII తరగతులకు, ప్రతి తరగతికి రెండు సెక్షనులకు కలిపి మొత్తానికి అయ్యే నిర్మాణ వ్యయం రూ. 3.02 కోట్లు అవుతుందని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అంచనా వేసింది. సంవత్సరానికి అయ్యే రికరింగు వ్యయం సుమారు రూ. 0.75 కోట్లు.
- ప్రస్తుతం నిర్మాణ, ఏర్పాటుకు అవుతున్న ఖర్చు ఆధారంగా ఈ అంచనా వేయడం జరిగింది.
- ప్రాంతాన్ని బట్టి సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంటు వారు నిర్ణయించిన రేట్ల ప్రకారం కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాలు మరియు రాష్ట్ర సెక్టారు పాఠశాలలు అయ్యే వాస్తవ ఖర్చు వ్యయాన్ని నిర్ణయిస్తారు. ◆

# DURGA PRASAD PUBLIC SCHOOL

- ఉత్తమ ఫలితాలను అందిస్తూ, అత్యంత అధునాతన బోధనా పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల అభివృద్ధికి విశేష కృషి చేస్తూ ఉత్తమ హాస్టల్ వసతి కల్పిస్తున్న విద్యాసంస్థ.
- విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో అహర్నిశలూ కృషి చేయడంతోపాటు వారికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఆది నుండి అమలు చేస్తున్న........




## దుర్గా ప్రసాద్ పబ్లిక్ స్కూల్







## Durga Prasad Public School

#55-3-2,Munisib Junction
Jagannaickpur, KAKINADA - 533002
Phone : 0884 - 2345894,6563333
Email : durgaprasadrs@gmail.com
Website : www.durgaprasadpublicschool.com


గౌతమ్ మోడల్ స్కూల్
(ఇంగ్లీష్ మీడియం)
Wifi Campus
(A DEDICATION TOWARDS EDUCATION)
PLAY GROUP & L.K.G TO 7th CLASS
FOUNDATION FROM BASIC LEVEL FOR IIT
విశాఖ గ్రామీణ బ్యాంకు ఎదురుగా, రాగోలు, శ్రీకాకుళం
ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనంగా 2013-14 విద్యా సం॥లో ప్రారంభించబడుతున్న మోడల్ విద్యా సంస్థ
సొంత భవనంలో విశాలమైన తరగతి గదులు
అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి విద్యా బోధన
అత్యున్నతమైన సాంకేతిక పరిజ్ఞానంతో బోధన
ఆరోగ్యం, వ్యాయామ విద్యా బోధన
సువిశాలమైన ఆటస్థలం
బస్ సౌకర్యం
అడ్మిషన్లు జరుగుచున్నవి
క్లాసులు ప్రారంభం
GOUTHAM MODEL SCHOOL
మేనేజ్‌మెంట్ - సెల్ : 94922 65762, 9603031818

## 'అసర్' 2012 విశ్లేషణ

# నమోదు ఘనం... నాణ్యత శూన్యం

బండారు రామ్మోహన్‌రావు

గత ఆరు సంవత్సరాలుగా వరుసగా ప్రాథమిక పాఠశాలలో పిల్లల నమోదు శాతం పెరుగుతోంది. 2012 నాటికి 96శాతం పిల్లలు బడిలోపల వున్నారు. మిగతా నాలుగుశాతంలో రెండున్నర శాతం మాత్రమే బడి బయట అసలే నమోదు కాకుండా మిగిలిపోతున్నారు. ఇది శుభపరిణామం. కాని ఐదవ తరగతి లోపు నమోదైనవారు ఆరవ తరగతికి వచ్చేసరికి ఎక్కువ సంఖ్యలో మధ్యలో బడి మానేస్తున్నారు. ఇది పదవ తరగతికి వచ్చేసరికి చాలా ఎక్కువ సంఖ్యలో ఉంది. ఇక పిల్లల చదువు, రాయడం, సామాన్య గణితం, తర్కం (లాజిక్) పరిశీలిస్తే చాలా అధ్వానంగా ఉంది. పిల్లల నమోదు ఘనంగా వున్నా... చదువు నాసిరకంగా తయారుకావడం వల్ల వాళ్లు చదివే తరగతి స్థాయికన్నా మూడు, నాలుగు తరగతులు వెనుకబడివున్నారు. దేశవ్యాప్తంగా 567 జిల్లాల్లో 'ప్రథమ్' అనే స్వచ్ఛంద సంస్థ 'అసర్' (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు) వార్షిక విద్యా స్థితి నివేదిక 2012 తెలిపింది.

జనవరి 16న ఢిల్లీలో కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి ఎం.పల్లంరాజు 2012 అసర్ నివేదికను విడుదల చేశారు. ఈ నివేదికలో మన విద్యార్థుల సామర్థ్యం బయటపడింది. 2001లో 'సర్వశిక్ష అభియాన్' పేరిట అందరికీ సార్వత్రిక విద్య అందించటం కోసం అందరూ చదవాలి, అందరూ ఎదగాలి అనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలులోకి వచ్చాక విద్యార్థుల విద్యాప్రమాణాలు ఎలా వున్నాయి అని తెలుసుకోవడం కోసం 2004లో దేశంలో మొట్టమొదటిసారి అసర్ పైలట్ ప్రాజెక్టు సర్వే మొదలైంది. ఆ తరువాత 2005 నుండి గత ఎనిమిదేళ్లుగా ప్రతి సంవత్సరం అక్టోబర్‌లో మొదలెట్టి డిసెంబర్ నాటికి ఈ సర్వే దేశవ్యాప్తంగా జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఢిల్లీలో మంత్రులు మొదలు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ప్రధానమంత్రి వరకు ఈ నివేదికను విడుదల చేస్తున్నారు. మన "అద్దంలో మనం ముఖాన్ని చూసుకున్న చందాన" ఈ నివేదికను బట్టి వచ్చే



విద్యా సంవత్సరాల్లో చేయాల్సిన మార్పులు అనుసరించాల్సిన పద్ధతుల్ని ఏర్పాటు చేసుకోవడానికి ఈ నివేదిక తోడ్పడుతుంది. సర్వశిక్ష అభియాన్ ఫలితాలు మెల్లమెల్లగా మొదలై పిల్లల నమోదుతో ఆగిపోయింది.

విద్యార్థుల చదువు అవగాహనా సామర్థ్యాలు నానాటికీ "తీసికట్టు నాగంబొట్లు" అన్నట్లు దిగజారుతుంది. దీన్ని అంచనా వేసి తరగతి సామర్థ్యాలను పెంచే విధంగా తాము చదువుతున్న తరగతికి తగిన సామర్థ్యానికి చేరుకునే విధంగా సర్వశిక్ష అభియాన్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తున్నారు.

## సర్వే ఎలా జరుగుతుంది?

దేశవ్యాప్తంగా 567 గ్రామీణ జిల్లాలలో ప్రతి జిల్లాకి 30 గ్రామాల చొప్పున ర్యాండమ్ (Random) గా ఎంచుకుంటారు. అలా ఎంచుకున్న గ్రామాల్లో ప్రతి గ్రామానికి 20 ఇళ్ల చొప్పున సర్వే చేస్తారు. ప్రతి గ్రామాన్ని నాలుగు విభాగాలుగా చేసుకుని ప్రతి విభాగంలో ప్రతి ఆరవ ఇల్లును ఈ సర్వేకు ఎన్నుకుంటారు. ఆ ఇంటిలోని ప్రభుత్వ, ప్రైవేటు బడి ఏదైనా మూడు నుండి 16 సం॥ లోపు పిల్లలను నమోదు చేస్తారు. వాళ్లు వెళుతున్న బడి ప్రభుత్వ, ప్రైవేటుదా అంగన్‌వాడీ, మదర్సా లాంటి బళ్ళకు వెళుతున్నారా పరిశీలిస్తారు. 6 నుండి 16 సం॥ లోపు వయస్సు గల బాలబాలికల విద్యా సామర్థ్యాన్ని పరిక్షీస్తారు. ఉదా: 2వ తరగతి పుస్తకంలో ఒక పేరాగ్రాఫ్‌ను వీరితో చదివిస్తారు. వారు దాన్ని చదవగలుగుతున్నారా పరిశీలిస్తారు. చదవలేకపోతే చదవలేరు అనే కాలంలో నమోదు చేస్తారు. ఆ పేరాలో చదివింది అర్థం చేసుకుని కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పగలుగుతున్నారా అని చూస్తారు. అలాగే సామాన్య, గణితం లో కూడా పరీక్ష పెడతారు. అప్పుతీసుకునే తీసివేతలు, చిన్న చిన్న భాగాహారాలు చేయగలుగుతున్నారా అని పరీక్షిస్తారు. చిన్న చిన్న పేరాగ్రాఫ్‌లు, లెక్కలు కూడా పదవ తరగతి చదివిన పిల్లలు చేయలేకపోతుండడం వారి సామర్థ్యాన్ని తెలుపుతుంది. ఈ సర్వే సెలవురోజుల్లో చేయడం వల్ల పిల్లలు టీచర్లకు భయపడకుండా ఇంట్లో స్వేచ్ఛగా చేయడానికి అవకాశం వుంటుంది. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలోని పిల్లలు కూడా ఇంట్లో వుంటారు కనుక ఇద్దరిని పరీక్ష చేయడానికి వీలవుతుంది.

## ప్రైవేటు పాఠశాలలూ అంతంతే....

ప్రభుత్వ పాఠశాలల్లో చదువు సరిగా రాదని నెల నెల ఫీజులు కట్టే ప్రైవేటు పాఠశాలల్లో చదువు బాగా వస్తుందని అపోహ చాలా మందిలో ఉంటుంది. కాని ఈ సర్వే అపోహని పటాపంచలు చేస్తుంది. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువు సామర్థ్యం కొంచెం కుడి ఎడమగా మాత్రమే ఉందని తేలింది.

**2012 అసర్ సర్వే నివేదికలో దేశవ్యాప్తంగా గమనించిన ముఖ్యాంశాలు.**

## పాఠశాలలలో పిల్లల నమోదు ఇలా ఉంది.....

- వరుసగా గత 4 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పాఠశాలలలో పిల్లల నమోదు 96 శాతం కంటే ఎక్కువగా ఉంది. 2012లో 6 నుంచి 14 సంవత్సరాలు గల పిల్లలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో కలిపి 96శాతం నమోదయ్యారు.
- 11 నుంచి 14 సంవత్సరాలు గల ఆడపిల్లలు 1వ తరగతిలో నమోదు అయినా తరగతులు మారేకొద్దీ మెల్లమెల్లగా పాఠశాలకు దూరం అవుతున్నారు.
- 2006 నుండి ప్రైవేటు పాఠశాలల్లో పిల్లల నమోదు సంఖ్య క్రమక్రమంగా గణనీయంగా పెరుగుతుంది. 2006లో ఈ నమోదు 18.7శాతం వుండగా 2011 కల్లా 25.6 శాతానికి 2012లో ఇది 28.3 శాతానికి పెరిగింది. ఈ పెరుగుదల ప్రాథమిక స్థాయి (1 నుండి 5 తరగతులు) నుండి మాధ్యమిక, ఉన్నత స్థాయి (6 నుండి 10 తరగతులు)లలో సమానంగానే ఉంది.
- ప్రైవేటు పాఠశాలలలో చదివే 6 నుంచి 14 ఏళ్ల బాలుర సంఖ్య 57.9 శాతంగా నమోదయ్యింది. బాలికల శాతం కంటే బాలురు శాతమే ఎక్కువ. **ఒకే కుటుంబంలోని ఆడపిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపుతూ, మగపిల్లల్ని ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారు.**
- 2009 నుండి ప్రైవేటు పాఠశాలల్లో నమోదు ప్రతి సంవత్సరం 10 శాతం కంటే ఎక్కువగా పెరుగుతుంది. ఇది ఇలాగే కొనసాగితే 2018 కల్లా ప్రైవేటు పాఠశాలల్లో 50శాతానికి మించి ఉంటుందని ఒక అంచనా.

## చదువు ఇలా అఘోరిస్తుంది

- దేశవ్యాప్తంగా 2010లో 46.3 శాతం 5వ తరగతి పిల్లలు రెండవ తరగతి స్థాయి పుస్తకాన్ని చదవలేకపోయారు. అలాగే 2011లో ఇది 51.8 శాతానికి, 2012లో 53.2

శాతానికి పెరిగింది. చదవలేని వారు ప్రభుత్వ పాఠశాలల్లో కొంచెం ఎక్కువగా ఉన్నారు. 2010లో 49.3 శాతం, 2011లో 56.2 శాతం, 2012లో 58.3 శాతం చదవలేని పిల్లల సంఖ్య పెరుగుతుంది.

**ఇక లెక్కల్లో ఎలా వున్నామంటే...**

- 2010లో 5తరగతి చదువుతున్న పిల్లలలో 29.1 శాతం 2 సంఖ్యల తీసివేతల్ని చేయలేకపోయారు. అది 2011 కల్లా 39 శాతానికి చేరి, 2012 కల్లా 46.5 శాతానికి చేరుకుంది.
- 5వ తరగతి చదువుతున్న పిల్లలలో 2010లో 63.8 2011లో 72.4 , 2012లో 75.2 శాతం మంది పిల్లలు చిన్న చిన్న భాగాహారాలు కూడా చేయలేకపోతున్నారు.

**ఇక ఇంగ్లీషు చదువు...**

- 2012 అసర్ సర్వేలో తేలిక ఇంగ్లీషు పదాలు, వాక్యాల చదువు సామర్థ్యాన్ని కూడా పరీక్షించారు. గ్రామీణ భారతంలో 5వ తరగతి చదువుతున్న పిల్లలలో 51.1 శాతం మంది ఇంగ్లీషు పదాలు చదవలేకపోతున్నారు.
- 5వ తరగతి పిల్లలు ఇంగ్లీషులో సామాన్య వాక్యాలను 77.5 శాతం మంది చదవలేకపోతున్నారు. అలాగే ఏడవ తరగతి పిల్లలలో 53 శాతం మంది ఇంగ్లీషు వాక్యాలను చదవలేక పోతున్నారు.

**ట్యూషన్లకు ఎంతమంది వెళుతున్నారు....**

- ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కలిపి 1 నుండి 8వ తరగతి వరకు మొత్తం నమోదయిన పిల్లలలో 4వ వంతు పిల్లలు ప్రైవేటు ట్యూషన్లకు వెళుతున్నారు.
- 2012లో ప్రభుత్వ పాఠశాలలలో 5వ తరగతి చదువుతూ ట్యూషన్లకు వెళ్ళని వారు 54.5 శాతం. ట్యూషన్లకు వెళ్ళేవారు 18.8 శాతం వున్నారు.
- 2012లో ప్రభుత్వ పాఠశాలలలో 5వ తరగతి చదువుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతూ ట్యూషన్లకు వెళ్ళనివారు 20.7 శాతం కాగా ట్యూషన్లకు వెళ్ళేవారు 6 శాతంగా వున్నారు.
- టూషన్లకు వెళుతున్నవారి సామర్థ్యాలు, వెళ్ళని వారి కంటే పెరుగుతున్నాయన్నది ఈ సర్వేలో తేలింది.

**చదివేస్తే ఉన్న మతి పోయిందని సర్వశిక్ష అభియాన్ లాంటి పథకాలు, విద్యాహక్కు చట్టం లాంటి చట్టాలు ఎన్ని వచ్చినా పిల్లల విద్యాసామర్థ్యాలు పెరగకపోతే బూడిదలో పోసిన పన్నీరే కదా! ఇది కేవలం ప్రభుత్వమే చేయాల్సిన పనే అనుకుంటే పొరపాటు. పౌర సమాజంలోని మనందరం పిల్లల విద్యాప్రమాణాలు పెరగడానికి దోహదపడే చర్యలు చేపట్టాలి.** ◆

# చిన్న లెక్కలూ చేయలేని 5వ తరగతి విద్యార్థులు

## ■ అసర్ నివేదికలో వెల్లడైన నిజాలు

గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా పడిపోతున్నట్టు దేశవ్యాప్తంగా చేసిన గణనలో వెల్లడైంది. ఐదో తరగతి చదివేవారిలో ప్రతి 10 మందిలో ఎనిమిది మంది (70.9%) మామూలు రెండు అంకెల లెక్కలను సైతం చేయలేకపోతున్నారు. 2010లో ఐదో తరగతి విద్యార్థుల్లో సగం మందికి పైగా రెండో తరగతి పాఠ్య పుస్తకాలు చదవగలిగితే 2012లో ఇది 46.8 శాతానికి పడిపోయినట్టు తేలింది. మానవ వనరుల అభివృద్ధి మంత్రి ఎం.ఎం. పళ్లంరాజు విడుదల చేసిన విద్యాస్థాయిపై వార్షిక నివేదిక (ఏఎస్ఆర్)లో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

దేశవ్యాప్తంగా 567 జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల్లో చదివే 3-16 ఏళ్లకు చెందిన ఆరు లక్షల మంది విద్యార్థులపై అధ్యయనం చేసి ఈ నివేదికను రూపొందించారు.

- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు మినహా ప్రతి పెద్ద రాష్ట్రంలోనూ విద్యార్థుల్లో లెక్కలు చేసే సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది.
- చాలా మంది విద్యార్థులు తాము ఉండాల్సిన దానికన్నా మూడు స్థాయిలు వెనకబడి ఉన్నారు.
- ప్రాథమిక విద్యలో కొరవడిన విద్యాప్రమాణాలు మాధ్యమిక స్కూలు స్థాయిలోనూ ప్రభావం చూపుతున్నాయి.

Table 1: % Children in different types of schools 2012

| Age group | Govt. | Pvt. | Other | Not in school | Total |
|---|---|---|---|---|---|
| Age: 6-14 ALL | 60.3 | 36.5 | 0.6 | 2.6 | 100 |
| Age: 7-16 ALL | 59.8 | 34.5 | 0.6 | 5.1 | 100 |
| Age: 7-10 ALL | 57.6 | 40.9 | 0.4 | 1.2 | 100 |
| Age: 7-10 BOYS | 52.8 | 45.8 | 0.4 | 1.0 | 100 |
| Age: 7-10 GIRLS | 62.3 | 36.1 | 0.4 | 1.3 | 100 |
| Age: 11-14 ALL | 65.3 | 29.3 | 0.8 | 4.5 | 100 |
| Age: 11-14 BOYS | 61.3 | 34.6 | 0.7 | 3.4 | 100 |
| Age: 11-14 GIRLS | 69.4 | 24.1 | 0.9 | 5.6 | 100 |
| Age: 15-16 ALL | 51.5 | 31.3 | 0.4 | 16.8 | 100 |
| Age: 15-16 BOYS | 49.8 | 33.6 | 0.4 | 16.2 | 100 |
| Age: 15-16 GIRLS | 53.4 | 28.7 | 0.5 | 17.4 | 100 |

Note: 'Other' includes children going to madarsa and EGS.
'Not in school' = dropped out + never enrolled.

Table 4: % Children by class and READING level All schools 2012

| Std. | Not even letter | Letter | Word | Level 1 (Std I Text) | Level 2 (Std II Text) | Total |
|---|---|---|---|---|---|---|
| I | 25.1 | 50.6 | 19.5 | 3.4 | 1.5 | 100 |
| II | 6.6 | 28.6 | 42.1 | 14.2 | 8.5 | 100 |
| III | 4.5 | 13.7 | 33.1 | 23.0 | 25.7 | 100 |
| IV | 2.4 | 8.2 | 22.4 | 25.3 | 41.8 | 100 |
| V | 1.3 | 4.5 | 12.6 | 22.2 | 59.4 | 100 |
| VI | 1.2 | 2.8 | 9.8 | 19.4 | 66.8 | 100 |
| VII | 0.8 | 2.0 | 5.6 | 12.4 | 79.2 | 100 |
| VIII | 0.3 | 0.9 | 3.3 | 8.5 | 87.0 | 100 |
| Total | 5.4 | 14.3 | 18.9 | 16.3 | 45.1 | 100 |

How to read this table: Each cell shows the highest level in reading achieved by a child. For example, in Std III, 4.5% children cannot even read letters, 13.7% can read letters but not more, 33.1 % can read words but not Std I text or higher, 23% can read Std I text but not Std II level text, and 25.7% can read Std II level text. For each class, the total of all these exclusive categories is 100%.

# అసర్ సర్వే 2012 వివరాలు

Table 5: % Children by class and READING level in ENGLISH All schools 2012

| Std. | Not even capital letters | Capital letters | Small letters | Simple words | Easy sen-tences | Total |
|---|---|---|---|---|---|---|
| I | 28.4 | 26.7 | 18.1 | 18.3 | 8.5 | 100 |
| II | 7.6 | 19.7 | 26.9 | 28.0 | 17.9 | 100 |
| III | 6.2 | 12.2 | 20.3 | 34.2 | 27.2 | 100 |
| IV | 4.6 | 7.3 | 15.3 | 37.9 | 34.9 | 100 |
| V | 2.5 | 4.8 | 13.3 | 32.2 | 47.2 | 100 |
| VI | 0.9 | 2.5 | 7.8 | 29.9 | 59.0 | 100 |
| VII | 1.1 | 1.4 | 7.7 | 20.9 | 68.8 | 100 |
| VIII | 0.4 | 0.9 | 5.1 | 16.7 | 76.9 | 100 |
| Total | 6.7 | 9.7 | 14.5 | 27.6 | 41.5 | 100 |

Table 6: % Children by class who CAN COMPREHEND ENGLISH All schools 2012

| Std. | Of those who can read words % who can tell meanings of the words | Of those who can read sentences, % who can tell meanings of the sentences |
|---|---|---|
| I | 55.2 | |
| II | 62.8 | 53.7 |
| III | 65.5 | 68.2 |
| IV | 65.9 | 67.5 |
| V | 63.0 | 74.5 |
| VI | 71.4 | 77.9 |
| VII | 72.1 | 79.5 |
| VIII | 75.9 | 81.5 |
| Total | 66.0 | 74.1 |

Table 7: % Children by class and ARITHMETIC level All schools 2012

| Std. | Not even 1-9 | Recognize numbers 1-9 | Recognize numbers 10-99 | Can subtract | Can divide | Total |
|---|---|---|---|---|---|---|
| I | 19.0 | 38.9 | 37.1 | 4.1 | 0.8 | 100 |
| II | 2.8 | 16.8 | 57.8 | 19.9 | 2.8 | 100 |
| III | 1.6 | 7.6 | 40.5 | 42.4 | 8.0 | 100 |
| IV | 0.9 | 3.8 | 27.7 | 43.9 | 23.8 | 100 |
| V | 0.6 | 1.7 | 16.4 | 40.3 | 41.1 | 100 |
| VI | 0.2 | 0.7 | 12.7 | 34.2 | 52.3 | 100 |
| VII | 0.2 | 0.9 | 11.5 | 28.6 | 58.8 | 100 |
| VIII | 0.1 | 0.1 | 9.0 | 25.0 | 65.9 | 100 |
| Total | 3.3 | 9.0 | 27.0 | 30.0 | 30.7 | 100 |

How to read this table: Each cell shows the highest level in arithmetic achieved by a child. For example, in Std 3, 1.6% children cannot even recognize numbers 1-9, 7.6% can recognize numbers up to 9 but not more, 40.5% can recognize numbers to 99 but cannot do subtraction, 42.4% can do subtraction but not division, and 8.0% can do division. For each class, the total of all these exclusive categories is 100%.

Table 13: Schools meeting selected RTE norms 2010-2012

| % Schools meeting the following RTE norms: | | 2010 | 2011 | 2012 |
|---|---|---|---|---|
| Pupil-teacher & classroom-teacher norms | Pupil-teacher ratio | 61.7 | 56.4 | 56.4 |
| | Classroom-teacher ratio | 53.4 | 66.5 | 61.1 |
| Building | Office/store/office cum store | 64.5 | 70.5 | 61.6 |
| | Playground | 70.5 | 68.9 | 67.7 |
| | Boundary wall/fencing | 52.9 | 49.3 | 49.9 |
| Drinking water | No facility for drinking water | 22.8 | 23.1 | 18.7 |
| | Facility but no drinking water available | 12.4 | 16.2 | 15.0 |
| | Drinking water available | 64.8 | 60.8 | 66.3 |
| Toilet | No toilet facility | 23.4 | 24.6 | 15.6 |
| | Facility but toilet not useable | 38.1 | 42.0 | 36.8 |
| | Toilet useable | 38.6 | 33.4 | 47.7 |
| Girls toilet | % Schools with no separate provisions for girls toilets | 53.1 | 39.9 | 32.6 |
| | Of schools with separate girls toilets, % schools with | | | |
| | Toilet locked | 9.2 | 10.2 | 12.2 |
| | Toilet not useable | 12.3 | 21.8 | 17.0 |
| | Toilet useable | 25.4 | 28.1 | 38.2 |
| Library | No library | 8.0 | 5.4 | 5.3 |
| | Library but no books being used by children on day of visit | 14.4 | 20.8 | 20.3 |
| | Library books being used by children on day of visit | 77.6 | 73.9 | 74.4 |
| Mid-day meal | Kitchen shed for cooking mid-day meal | 67.0 | 62.8 | 62.8 |
| | Mid-day meal served in school on day of visit | 99.2 | 99.1 | 98.3 |

ASER 2012

| ASER 2012 District Performance: Andhra Pradesh | | | | | | |
|---|---|---|---|---|---|---|
| District Name | Pvt School | Out of School | Std I-II Learning Levels | | Std III-V: Learning Levels | |
| | % Children (6-14) in pvt. School | % Children (6-14) OOS | % Children (Std 1-II) who CAN READ letters, words or more | % Children (Std I-II who CAN RECOGNIZE numbers (1-9) or more | % Children (Std III-V) who CAN READ Level 1 (Std 1) text or more | % Children (Std III-V) who CAN DO Subtraction or more |
| AP-Adilabad | 28.2 | 4.1 | 93.4 | 95.8 | 80.4 | 83.3 |
| AP-Nizamabad | 49.2 | 2.1 | 78.8 | 87.1 | 55.2 | 63.2 |
| AP-Karimnagar | 45.4 | 0.3 | 85.1 | 88.6 | 68.0 | 59.5 |
| AP-Medak | 27.9 | 4.4 | 59.3 | 71.7 | 48.9 | 47.8 |
| AP-Rangareddi | 36.3 | 2.9 | 86.2 | 94.1 | 64.4 | 57.7 |
| AP-Mahbubnagar | 33.5 | 7.4 | 84.3 | 88.8 | 61.4 | 60.2 |
| AP-Nalgonda | 41.6 | 0.6 | 83.0 | 90.4 | 61.4 | 58.5 |
| AP-Warangal | 50.9 | 1.3 | 92.7 | 95.6 | 68.2 | 69.3 |
| AP-Khammam | 33.3 | 2.6 | 86.2 | 90.8 | 69.8 | 65.9 |
| AP-Srikakulam | 24.8 | 1.7 | 93.3 | 91.5 | 78.3 | 81.1 |
| AP-Vizianagaram | 23.8 | 2.4 | 89.3 | 92.6 | 70.1 | 66.2 |
| AP-Visakhapatnam | 24.6 | 2.8 | 89.8 | 90.6 | 60.7 | 65.0 |
| AP-EastGodavari | 36.3 | 1.2 | 81.2 | 87.2 | 62.2 | 70.1 |
| AP-WestGodavari | 36.0 | 2.5 | 72.3 | 78.2 | 64.8 | 58.0 |
| AP-Krishna | 45.2 | 2.3 | 89.8 | 90.9 | 70.3 | 65.0 |
| AP-Guntur | 43.3 | 3.6 | 87.8 | 96.7 | 67.6 | 68.5 |
| AP-Prakasam | 45.3 | 2.0 | 83.6 | 88.7 | 67.6 | 78.3 |
| AP-Nellore | 21.6 | 2.5 | 91.5 | 92.3 | 71.0 | 69.8 |
| AP-Cuddapah | 45.8 | 1.4 | 89.4 | 91.9 | 74.1 | 79.5 |
| AP-Kurnool | 32.0 | 5.8 | 78.6 | 86.6 | 47.7 | 54.8 |
| AP-Anantapur | 27.2 | 4.1 | 72.0 | 76.0 | 56.5 | 54.4 |
| AP-Chittoor | 30.2 | 1.2 | 79.0 | 86.3 | 75.5 | 75.0 |
| Total | 36.5 | 2.6 | 83.9 | 88.9 | 66.1 | 66.8 |

# Smt. Jasti Bullemmai Degree College for Women

ESTD.1996

Bajal Gardens, Morampudi, RAJAHMUNDRY – 533 107.

Ph : 0889-2441594, 2424985 E-mail : sjbdpcolleges_rjy@yahoo.com

**COURSES OFFERED**

1. B.Sc., Mathematics, Physics & Chemistry
2. B.Sc., Mathematics, Physics & Computer Science.
3. B.Sc., Mathematics, Statistics & Computer Science.
4. B.Sc., Mathematics, Electronics & Computer Science..
5. B.Sc., Micro-Biology, Bio-Chemistry & Bio-Technology.
6. B.Sc., Chemistry, Bio-Chemistry & Micro-Biology.
7. B.Com., Vocational with Computer Applications.
8. B.Com., Revised Regulations (Telugu Medium)
9. B.A., Economics, Politics & Public Administration.
10. BHM & CT Bachelor of Hotel Management & Catering Technology.

**SALIENT FEATURES:**

Safe & Secure environment

Free Education

Free Bus Facility

Experienced and Committed Lecturers.

Review of Progress from time to time and progress reports of monthly tests and Half Yearly Examinations sent to Parents.

JASTI JANARDHANA MURTHY, B.COM., F.C.S. Secretary & Correspondent

M. Suryanarayana ( M. S. N.) M. Com., B.L., Academic Director

V. S. N. Srinivasu M. Sc., M.A. Litt. Principal

## జ్ఞాన ప్రకాశం. దేదీప్యమానం!

రాజమండ్రిలో మొట్టమొదటి ఇంటర్నేషనల్ సిలబై స్కూల్ ఆరంభం.

ప్రజ్ఞాపాటవాలు పిల్లల సొత్తు.
అవి పరిఢవిల్లడానికి బలమైన పునాదిగా దోహదపడ్తుంది...
'లారెల్ హై గ్లోబల్ స్కూల్' తో పొత్తు.
అచ్చెరువొందించే వారి ఆత్మవిశ్వాసానికి సాటిలేని
స్ఫూర్తిని పంచే విశాలమైన క్యాంపస్...
కొత్త ఉత్సాహంతో, గొప్ప మానవత్వంతో సరికొత్త ప్రపంచాన్ని
అన్వేషించే విద్యార్థుల్లా రూపుదిద్దుకునేందుకు అపూర్వ వేదికగా నిలుస్తుంది!



LAUREL HIGH GLOBAL SCHOOL

Beaming Intelligence

**Admissions Open for the Academic Year 2013-14: Grade I to III**

THE PRIMARY WING CAMPUS: A.V.A. Road, Rajahmundry. ADMISSIONS OFFICE: Laurel Kids, Prakash Nagar. Tel.: 2400436. Mbl.: 87908 23333. www.laurelhigh.net




EAMCET & I-CET CODE
KMTS

Good Infrastructure
Best Faculty
Well Discipline
Excellent Results

Estd: 1991
KMDC
KMPGC
CELEBRATING 22 YEARS OF SUCCESS

Track Record of Sri Kavitha Educational Society
22 Years | 5 Institutions | 6000 Students | 100 + University Ranks

**B.Tech - Branches**
Computer Science Engineering (CSE)
Electronics & Communication Engg (ECE)
Electrical & Electronic Engineering (EEE)
Mechanical Engineering (ME)
Civil Engineering (CE)

**M.Tech :** Computer Science & Engineering (CSE)
Embedded Systems (ES)
Power Electronics & Electrical Drives
Machine Designing

**Diploma in- (Polytechnic)** Mechanical Engineering
Electrical Engineering
Civil Engineering

**MBA** HR | Marketing | Finance

Estd : 2008

KITS
Creating Frontline Engineers

Sri Kavitha Educational Society's
## Khammam Institute of Technology & Sciences
(Approved by A.I.C.T.E., New Delhi & Affiliated to J.N.T.U. Hyderabad)
Ponnekal (V), Khammam - 507 170 Ph : 08742 - 285399, Cell : 9177775746.
E-mail : kits.kmm@gmail.com

Estd: 1991
KMDC
KMPGC

Sri Kavitha Educational Society's
## KAVITHA MEMORIAL DEGREE COLLEGE
## KAVITHA MEMORIAL POST - GRADUATE COLLEGE
(Recognised by Govt. of A.P., Approved by U.G.C. New Delhi & Affiliated to Kakatiya University)
N.S.T. Road, Nehru Nagar, KHAMMAM - 507 002. (A.P.) Ph: 08742 - 223799, 220799 Fax : 222379

**UG COURSES:**
B.Sc. Maths Stream
B.Sc. Life Science Stream |
| BBM | B.Com -CA & General

**PG COURSES:**
M.Com | M.Sc-Mathematics | Botany
Zoology | Chemistry
|Micro-Biology | Physics

**Professional PG COURSES:**
MCA | MBA (Affiliated to JNTUH)

# 73 దేశాల విద్యార్థులకు ప్రపంచ పరీక్ష
# క్రింది నుండి 2వ స్థానంలో భారతీయ విద్యార్థులు



ప్రపంచం అంతా భారతదేశాన్ని చదువుల "పవర్ హౌజ్'' గా చూస్తున్నది. ప్రతిష్ఠాత్మకంగా వెలుగొందుతున్న కొన్ని ఐ.ఐ.టి. ల వంటి సంస్థల్ని చూసి వారు అలా భావిస్తున్నారు. ఈ పైపై మెరుగుల్ని తొలగించి మన విద్యావ్యవస్థను చూస్తే దాని అసలు రంగు బైట పడుతుంది. ప్రపంచవాప్తంగా వున్న విద్యావ్యవస్థలపై ఒఇసిడి (ఆర్గనైజేషన్ ఫర్ ఎక్‌నామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ) పీసా పేరుతో (ప్రోగ్రామ్ ఫర్ ఇంటర్‌నేషనల్ స్టూడెంట్స్ ఎసెస్‌మెంటు) 73 దేశాలలో ఒక సర్వేను నిర్వహించింది. ఈ సర్వేలో 5 లక్షల మంది విద్యార్థుల స్థాయిని పరీక్షించారు. 2 గంటల పరీక్ష రూపంలో దీనిని నిర్వహించారు. ఈపరీక్షలో పాల్గొన్న భారతీయ విద్యార్థులు 73 దేశాలలో కింది నుండి 2వ స్థానంలో అంటే 72వ స్థానంలో నిలిచారు.

ఈ పీసా పరీక్షలో తొలిసారి పాల్గొన్న చైనాలోని షాంఘై రాష్ట్రం విద్యార్థులు చదవడంలో మొదటి స్థానం లోనూ, మాథమేటిక్స్, సైన్సులలో అగ్రస్థానాలలోనూ వున్నారు.

ఒఇసిడి నిర్వహించిన పరీక్షలలో అత్యాధునికమైన మాథమేటిక్స్‌లో క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో సరాసరి 3శాతంగా వుంటే షాంఘైకి చెందిన 15 సంవత్సరాల పిల్లల బృందంలో 25శాతం మించి అలాంటి ప్రతిభను ప్రదర్శించారు.

భారతదేశంలో విద్య, అభివృద్ధి రంగాలలో ముందున్న రాష్ట్రాలుగా భావిస్తున్న తమిళనాడునీ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల నుండి ఈ పీసా పరీక్షకు కేంద్రప్రభుత్వం విద్యార్థుల్ని ఎంపిక చేసింది. అయినా ఫలితాలు దారుణంగా వున్నాయి.

మాథమేటిక్స్‌లో భారతదేశానిది బలమైన స్థితి అని భావిస్తున్నాం. కాని ఈ పరీక్షలో చివరి 2, 3 స్థానాలను

| వివిధ దేశాలు | చదవటంలో | గణితంలో | సైన్స్‌లో |
|---|---|---|---|
| హిమాచల్ ప్రదేశ్ | 317 | 338 | 325 |
| తమిళనాడు | 337 | 351 | 348 |
| ఒఇసిడి ఏవరేజ్ | 493 | 496 | 501 |
| శాంఘీ - చైనా | 556 | 386 | 405 |
| సౌత్ కొరియా | 539 | 600 | 575 |
| ఫిన్‌ల్యాండ్ | 536 | 546 | 538 |
| యుఎస్‌ఏ | 500 | 541 | 554 |
| బ్రెజిల్ | 412 | 487 | 502 |
| రష్యా | 459 | 468 | 478 |
| ఇండోనేషియా | 402 | 371 | 383 |
| మెక్సికో | 425 | 419 | 416 |
| టర్కి | 464 | 445 | 454 |
| అర్జెటీనా | 398 | 388 | 401 |

సంపాదించి కేవలం కజికిస్తాన్ కంటే ముందున్నారు. ఇంగ్లీషు పాఠం చదవడంలో కూడా తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్ విద్యార్థులు మళ్లీ కజికిస్తాన్ కంటే ముందు మాత్రమే వున్నారు. ఇందులో బాలుర కంటే బాలికలే నయంగా వున్నారు.

ఇక సైన్స్‌లో ఫలితాలు మరింత కనిష్టంగా వున్నాయి. హిమాచల్‌ప్రదేశ్ అట్టడుగుస్థానంలో వుంది. కిజికిస్తాన్ కంటే కింద వుంది. తమిళనాడు విద్యార్థులు కాస్త మెరుగుగా కింది నుండి 3వ స్థానంలో వున్నారు.

ఈ పోటీలో పాల్గొన్న భారతీయ విద్యార్థుల సరాసరి, ప్రపంచంలో అగ్రస్థానంలో వున్నవారి కంటే 200 పాయింట్లు దిగువన్న వున్నారు. భారతీయ విద్యార్థులు పొందిన పాయింట్ల ఆధారంగా నిపుణులు వేసిన అంచనా ప్రకారం మనదేశపు 8వ తరగతి విద్యార్థుల స్థాయి దక్షిణకొరియాలోని 3వ తరగతి మేధమేటిక్స్ విద్యార్థులతోనూ, చదివేనైపుణ్యంలో 2వ తరగతి షాంఘై విద్యార్థులతోనూ సమానంగా వుంది.

ఈ రిపోర్టుప్రకారం హిమాచల్ ప్రదేశ్‌లో 11 శాతం విద్యార్థులలో మాత్రమే కనీసంగా అవసరమైన చదివే నైపుణ్యాలు కలిగి వున్నారు. ఈ కనీస స్థాయి కంటే 89 శాతం మంది విద్యార్థులు దిగువన ఉన్నారు.

భారతదేశం తన పాఠశాలలో ఏం జరుగుతోందో పరిశీలించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

జాతీయ ఆదాయానికీ, విద్యారంగంలో విజయాలకీ మధ్య ఇంకా సంబంధం వున్నమాట నిజం. కాని పీసా ఫలితాలు మరొక అంశాన్ని స్పష్టం చేస్తున్నది. రెండు దేశాలు అభివృద్ధి స్థాయిలో సమానమైన స్థితిలో వున్నప్పటికి విద్యారంగంలో ఫలితాలు భిన్నంగా వుంటున్నాయి. ఇంతవరకు ప్రపంచాన్ని సంపన్నదేశాలు, బాగా చదువు వున్న దేశాలుగానూ, పేదదేశాలు తక్కువ చదువుగల దేశాలుగానూ విభజించడం సరికాదని తెలుతున్నది. ■

# సురాజ్యం యూత్ ఎక్స్‌పోజర్ సందర్శన

సురాజ్య ఉద్యమం ఆధ్వర్యంలో మే నెలలో సురాజ్య యువ జాగృతి వారాంతపు యాత్రలు ప్రారంభమయ్యాయి. సమాజంలో వారి చుట్టూ ఉన్న సమస్యలపైనా, ఆ సమస్యలను పరిష్కారించటానికి ప్రభుత్వ సంస్థల నిర్ణయం, విధులు ఏ విధంగా వున్నాయని యువత పరిశీలించాలన్నది ఈ యాత్రల ఉద్దేశ్యం. యువతకి వివిధ సామాజిక అంశాలపై సరైన సమాచారం, విజ్ఞానంతో శక్తివంతులను చేస్తూ సమర్థవంతంగా సామాజిక మార్పు తీసుకురావటానికి సన్నద్ధం చెయ్యాలన్నది ముఖ్య లక్ష్యం. మే 11న స్థానికపాలన, యంత్రాంగంపైనా అవగాహన పెంచటానికి, మెదక్ జిల్లాలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో పూర్వ ప్రజాప్రతినిధులు, విద్య, ఆరోగ్య మొదలగు సిబ్బందితో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అలాగే, పోలీస్ వ్యవస్థ, రాష్ట్రంలో భద్రత అంశాలపై క్షుణ్ణంగా తెలుసుకోవటానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీకి మరియు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్ళడం జరిగింది. ఒకరోజంతా, నలుగురు IPS అధికారులు వివిధ అంశాలపై 40 మంది యువత, యువకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు సంబంధించిన లా, ఇంజనీరింగ్, ఆర్ట్స్ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పాల్గొన్నారు



# Dr. K.V. Subba Reddy Group of Institutions

**Engineering (Co-Ed) | Engineering (Women) | Pharmacy | MBA & MCA**

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU, Anantapur)

Opp . Dupadu Railway Station, NH-7, **KURNOOL**. Ph : 08518-287670/71

An ISO Certified Institution

Our Guiding Force.....



"Bharatha Jyothi" & "Jewel of India"

**Dr. K.V. Subba Reddy**

M.A. (Lit)., M.Ed., P.G.C.T.E., M.Phil., Ph.D, L.L.B.

Chairman

వ్యాపార ధోరణికి దూరంగా... విద్యా కుసుమాలు విరబూసే

విద్యా పరిమళాలు వెదజల్లే విద్యాసంస్థలలోనికి

# స్వాగతం.... సుస్వాగతం

దురాశకు దూరంగా, సమాజహితానికి దగ్గరగా

మా ఇంజనీరింగ్ / ఫార్మసీ ఫీజు రూ. **35,000/-**

M.B.A /MCA. ఫీజు రూ. **27,000/-** మాత్రమే

లక్షలోపు ఆదాయము గల వారికి ఫ్రీ ఎడ్యూకేషన్. ఎక్కువ ఫీజు వసూలు చేసే

కాలేజీల కంటే అన్ని రంగాలలో నాణ్యమైన విద్య

Ph.D/M.Tech లతో పాటు అనుభవం గల Faculty

**The Following are the Institutions Located at the above Address**

| INSTITUTIONS | EAMCET ICET Code | COURSES |
|---|---|---|
| Dr. K.V. Subba Reddy Institute of Technology | KVSR | **B.Tech** : Civil \| Mechanical ECE \| EEE \| CSE<br>**M.Tech** : CSE \| DECS \| Power Sys. Power Electronics & **MBA**<br>**Diploma** : Civil \| Electrical |
| Dr. K.V. Subba Reddy College of Engg. for Women | KVSW | **B.Tech** : Civil \| Mechanical ECE \| EEE \| CSE<br>**M.Tech** : CSE \| DECS Power Systems & **MBA** |
| Dr. K.V. Subba Reddy Institute of Pharmacy | KVSP | **B. Pharmacy :**<br>**M. Pharmacy :**<br>Pharma Analysis \| Pharmaceutics |
| Dr. K.V. Subba Reddy Institute of Management | KVSM | **M B A** |
| Dr. K.V. Subba Reddy Institute of MCA | KVSK | **MCA**<br>**MBA**<br>MBA (FINANCE) |

Website : www.drkvsrcew.in | www.kvsrit.in | www.kvsrip.in | www.drkvsrimba.in | drkvsrimca.in

# నిఘాకెమేరాలకు నిధుల్ని కేటాయించండి

## గ్రేటర్ హైదరాబాద్ లోక్‌సత్తా విజ్ఞప్తి

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో అన్ని వాణిజ్య, పారిశ్రామిక ప్రాంగణాలలో నిఘా (సి.సి.టి.వి) కెమేరాల ఏర్పాటును తప్పనిసరిచేస్తూ చట్టం అమలుచేయాలన్న రాష్ట్ర మంత్రిమండలి తాజా నిర్ణయాన్ని స్వాగతించారు. అయితే అన్ని బహిరంగ ప్రదేశాలలో ప్రభుత్వమే ముందు నిఘా కెమేరాలను ఏర్పాటుచేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాల్సుందని లోక్‌సత్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ విభాగం అధ్యక్షుడు దోసపాటి రాము ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరి 21, 2013న జరిగిన దిల్‌షుక్‌నగర్ బాంబు పేలుళ్లలో 17మంది మరణించి, మరో వందమంది క్షతగాత్రులైనా ఇంతవరకూ నేరస్తుల ఆచూకీని గుర్తించటంలో పోలీసులు విఫలమయ్యారని "సరైన నిఘా కెమేరాల వ్యవస్థ లేకపోవటం పోలీసు వైఫల్యానికి ప్రధాన కారణాలలో ఒకటి. హైదరాబాద్ పోలీసు కమిషనర్ పరిధిలో కేవలం 370 సి.సి.టి.వి కెమేరాలుండగా, సైబరాబాద్ పోలీసు కమిషనర్ పరిధిలో 51 మాత్రమే ఉన్నాయి. అందులో హైదరాబాద్‌లో 34, సైబరాబాద్‌లో మొత్తం 51 కూడా పనిచేయటం లేదు. 2011, 2012లో, 2013లో ఇప్పటి వరకూ ఒక్క కెమేరాను కూడా ఏర్పాటు చేయలేదు" అని పేర్కొన్నారు.

మే నెల 29న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని సచివాలయంలో కలిసి సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన ఈ వివరాలను అందించి నిఘాకెమేరాలను ఏర్పాటుచేయాలని లోక్‌సత్తా పార్టీ నేతలు కోరారు. తాజాగా, జాతీయ భద్రతపై జూన్ 5న న్యూఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో రక్షణను పటిష్టం చేసేందుకు 5000 సి.సి.టి.వి కెమేరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించారు.

అయితే కేంద్రం నుంచి నిధుల కోసం వేచిచూడకుండా, భద్రతకు నిఘావ్యవస్థను ఏర్పాటుచేసేందుకు రాష్ట్రప్రభుత్వం స్వయంగా చొరవతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ బడ్జెట్‌లోనే అవసరమూన నిధులు కేటాయించాలని కోరారు.



# 'ప్రైవేట్' కు విద్యార్థుల వలస

- 2001-12 మధ్య 19.29% మంది విద్యార్థులు దూరం
- తక్కువ మంది ఉన్నచోటే ఉపాధ్యాయుల వెంపర్లాట

ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు చేజారిపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేరిపోతున్నారు. 2001-02 నుంచి 2011-12 మధ్య 19.29% మంది విద్యార్థులు సర్కారీ పాఠశాలలకు దూరమై ప్రైవేట్ పాఠశాలలకు దగ్గరైనట్లు రాష్ట్ర విద్యాశాఖ తాజా గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ఇదే విషయాన్ని వివిధ రకాల అధ్యయనాలు సైతం నిర్ధారిస్తున్నాయి. ఉపాధ్యాయుల నియామకాలు భారీగా జరుగుతున్నందున వారి సంఖ్య మూడు లక్షలు దాటింది. విద్యార్థుల సంఖ్య మాత్రం 1,07,22,425 నుంచి 79,80,052కు తగ్గింది. వచ్చేవారం పునఃప్రారంభంకానున్న విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది మాదిరిగానే 'బడిబాట' భారీఎత్తున చేపట్టేందుకు విద్యాశాఖ సన్నద్ధమవుతోంది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేలా విద్యార్థులను ఆకర్షించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారానే బోధన జరుగుతున్నప్పటికీ విద్యార్థులు బయటకు ఎందుకు వెళ్తున్నారు. వారిని ఇక్కడే ఉంచి తీర్చిదిద్దలేమా? అన్న విషయంపై విద్యాశాఖ కసరత్తు చేయడం లేదు. అలాగే విద్యా ప్రమాణాలను పెంచాల్సిన అధికార యంత్రాంగం, మంత్రులు, క్షేత్రస్థాయి అధికారులు శాఖాపరమైన అంశాలనే పట్టించుకుంటున్నారు. తప్ప విద్యార్థుల చేరికపై దృష్టి పెట్టడం లేదు.

**భారీగా నిధులు**

ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్ కింద విద్యాశాఖ 2009-10లో రూ.6526.23 కోట్లు వెచ్చించింది. ఈ మొత్తం 2011-12 బడ్జెట్ నాటికి రూ.10 వేల కోట్లు దాటింది. ఈ మొత్తం రాజీవ్ విద్యామిషన్ ప్రతి ఏటా ఖర్చుపెడుతున్న దానికి అదనం. విద్యాహక్కు చట్టం అమల్లో భాగంగా ప్రాథమిక విద్య అభివృద్ధికి కిందటేడాది నాలుగున్నరవేల కోట్ల రూపాయల వరకు కేటాయింపులు జరిగాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ మొత్తం మరికాస్త పెరిగింది. ఇలా నిధులు పెరుగుతున్నా, మధ్యాహ్న భోజన పథకాన్ని, కంప్యూటర్ విద్యా పథకాన్ని, ఉచిత యూనిఫాంల పంపిణీ, పాఠ్య పుస్తకాల ఉచిత పంపిణీ వంటి చర్యలు చేపట్టినా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. వేళ్లపై లెక్కబెట్టదగిన విద్యార్థులకు కొన్ని పాఠశాలల్లో ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యా యులు ఉన్నారు. ఇలాంటిచోట్ల పనిచేసే ఉపాధ్యాయులు మాత్రమే తమ పోస్టుల నిలకడ కోసం విద్యార్థులను తమ వద్ద చేర్చాలని తల్లిదండ్రుల చుట్టూ తిరుగుతున్నారు. ◆



| సంవత్సరం | సర్కారీ బడుల్లో విద్యార్థులు | శాతం | ప్రైవేట్‌బడుల్లో విద్యార్థులు | శాతం |
|---|---|---|---|---|
| 2001-02 | 1,07,22,425 | 78.88 | 28,70,578 | 21.12 |
| 2002-03 | 1,07,94,293 | 77.67 | 31,02,662 | 22.33 |
| 2003-04 | 1,02,50,658 | 75.77 | 32,78,828 | 24.23 |
| 2004-05 | 98,64,109 | 73.55 | 35,46,959 | 26.45 |
| 2005-06 | 95,03,689 | 70.34 | 40,08,234 | 29.66 |
| 2006-07 | 94,02,889 | 67.88 | 44,48,341 | 32.12 |
| 2007-08 | 89,02,650 | 65.02 | 47,89,091 | 34.98 |
| 2008-09 | 85,85,299 | 62.85 | 50,73,861 | 37.15 |
| 2009-10 | 82,50,134 | 61.72 | 51,16,222 | 38.28 |
| 2010-11 | 80,54,029 | 60.47 | 52,64,157 | 39.53 |
| 2011-12 | 79,80,052 | 59.59 | 54,10,872 | 40.41 |

# పాఠశాలల విలీనానికి బదులు ఓచర్ పాఠశాలలు

మన రాష్ట్రంలో పాఠశాలలలో ఒక చిత్రమైన పరిస్థితి ఉంది. గ్రామాలలో వాడవాడలా పాఠశాలలున్నాయి. లక్షల సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యావలంటీర్లు వున్నారు. కాని పాఠశాలలలో తగినంత మంది పిల్లలు వుండటం లేరు. మధ్యాహ్నభోజన పథకం వున్నా మంది మాత్రం పెరగడం లేదు. ఆయా ప్రాంతాలలో పిల్లలు లేక కాదు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం లేకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అందుకే ఎదురుగా పాఠశాల వున్నా డబ్బులు పోసి తమకు అందుబాటు ఫీజులతో వున్న ప్రయివేటు బడ్జెట్ పాఠశాలలకు పిల్లల్ని పంపించడానికే ఆసక్తి చూపిస్తున్నారు.

ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తల ప్రకారం రాష్ట్రంలో 57,028 ప్రాథమిక పాఠశాలలున్నాయి. ఇందులో 10లోపు మంది పిల్లలు మాత్రమే వున్న పాఠశాలల సంఖ్య 3,196కాగా 30 మందిలోపు వున్న పాఠశాలల సంఖ్య 16,844గా గణాంకాలు తెలియజేస్తున్నాయి. అత్యధిక గ్రామాలలో ఒక కిలోమీటరు పరిధిలోనే ఒకటికి మించి పాఠశాలలు వున్నాయి.

ఇక పరిస్థితిని మరింత లోతుగా అర్థం చేసుకోడానికి ప్రభుత్వ లెక్కల ప్రకారం. ఈ రాష్ట్రంలో (2011-12) సంవత్సరం నాటికి 56,963 ప్రాథమిక పాఠశాలలు, 8,864 అప్పర్ ప్రయిమరీ పాఠశాలలు మొత్తం మీద 65,148 వున్నాయి. ఇక ఉపాధ్యాయుల సంఖ్య ప్రాథమిక పాఠశాలలలో 1,23,140గా, అప్పర్ ప్రయిమరీలో ఉపాధ్యాయ సంఖ్య 44,233 మంది వున్నారు. అలాగే విద్యావలంటీర్లు ప్రాథమిక పాఠశాలలలో 27,975 మంది, అప్పర్ ప్రయిమరీలో 11,646 మంది విద్యావలంటీర్లు వున్నారు. ఇక పిల్లల సంఖ్య చూస్తే ప్రాథమిక పాఠశాలలలో 31,62,199 మంది, అప్పర్ ప్రయిమరీలో 10,36,462 మంది మొత్తం మీద 41,98,651 మంది పిల్లలున్నారు.

ఉపాధ్యాయుల పిల్లల నిష్పత్తి 1:24గా వుంది. ప్రభుత్వ పాఠశాలలలో ఇప్పుడు చదువుతున్న పిల్లలలో అత్యధిక సంఖ్యాకులు బడుగు, బలహీనవర్గాలకి చెందినవారే. ప్రయివేటు బడ్జెట్ పాఠశాలలో నెలకి 100, 50 రూపాయలు ఫీజులు కూడా చెల్లించలేని కుటుంబాల వారి పిల్లలే.

ఈ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు అత్యల్పంగా వున్నాయని ఇటీవల అసర్ సర్వే కూడా స్పష్టం చేసింది. కనీసం 2వ తరగతి స్థాయిగల పిల్లలు చిన్న వాక్యాలను చదవలేని స్థితి, చిన్న లెక్కలు చేయలేని స్థితి 6-14 సంవత్సరాల పిల్లలలో సగంపైగా వుండడం కంటే దారుణం మరొకటి వుండదు. బడుగు బలహీనవర్గాల పిల్లలకి ఉచిత విద్యా సేవలో పాఠశాలలున్నాయే తప్ప ఆ పిల్లలకు చదువు అందడం లేదనేది స్పష్టం. ఈ పరిస్థితులలో ప్రభుత్వం తక్కువ విద్యార్థులున్న పాఠశాలలని విలీనం చెయ్యాలని తలపెట్టింది. ప్రతి కిలోమీటరు పరిధిలో ఒక స్కూలు వుండేలా, ప్రతి పాఠశాలలో 20 మంది విద్యార్థులుండేలా చూడాలని, తర్వాత ఖాళీ అయ్యే పాఠశాలలను మూసివేయ్యడం లేదా ప్రీ ప్రయిమరీ స్కూళ్లుగా మార్చడం చెయ్యాలని భావిస్తున్నది. కొత్తగా ప్రభుత్వం ప్రీ ప్రయిమరీ స్కూళ్లను ప్రారంభించినా అవి పాత పాఠశాలల మూసలోనే పనిచేస్తాయి. విద్యాప్రమాణాలు పెంచడానికి దోహదపడకపోగా అవి అదనపు భారంగా మారి గుదిబండలవుతాయి.

ప్రస్తుత పాఠశాలల పరిస్థితి ఇలా వుంటే ఇప్పుడు విద్యాహక్కు చట్టం అమలు చెయ్యాల్సి వుంది. బడి బయటవున్న లక్షలాది మంది పిల్లల్ని పాఠశాలలోకి తీసుకురావాలి. ఈ పరిస్థితులలో విలీనాలు, మూసివేతలు లేదా ప్రీ ప్రయిమరీ స్కూళ్లుగా మార్చడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాకపోవచ్చు.

అందుచేత విద్యాహక్కు చట్టం అమలును దృష్టిలో పెట్టుకుని ఈ స్కూళ్లను కొనసాగించాల్సి వచ్చినా ముందుగా ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలను క్రమబద్ధం చెయ్యాలి. 30 మంది పిల్లలలోపు వున్న సుమారు 16,000 పాఠశాలల మీద సముచితమైన నిర్ణయం తీసుకోవాలి. ఈ పాఠశాలలను కొత్త పద్ధతిలో నిర్వహించడానికి దానిని ఒక అవకాశంగా ప్రభుత్వం వినియోగించుకోవాలి.

ప్రస్తుతం మన పాఠశాలలలో ఎవరికీ ఎలాంటి జవాబుదారీతనం లేదు. పాఠశాలల్ని అజమాయిషీ చేసే యంత్రాంగం ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారా ఏర్పడిన వ్యవస్థకావడంతో లాలూచీ అజమాయిషీ లేదా అవినీతి అజమాయిషీగా మారింది. అలాగే పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయుల వేతనాలకీ విద్యార్థుల చదువుకీ లంకె లేదు. చెప్పినా

చెప్పక పోయినా, పాఠశాలలకు హాజరైనా, దుమ్మాకొట్టినా జీతాలకి ఢోకాలేని పరిస్థితి వచ్చింది. ఫలితాలు సాధించేవారికి, సాధించనివారికీ మధ్య తేడా లేకపోవడం పోటీతత్వం లేని నిస్సారమైన వ్యవస్థని సృష్టించింది. అంతకుమించి ఈ ప్రభుత్వ పాఠశాలలలో తల్లిదండ్రులు ఎంచుకోడానికి అవకాశాలులేవు. ఉన్నా రెండు చోట్లా పరిస్థితి అదే. అందుచేతనే వారు ప్రయివేటు బడ్జెట్ పాఠశాలలకు పోక తప్పడం లేదు.

ఇలాంటి పరిస్థితులలో ఈ పాఠశాలలలో జవాబుదారీతనాన్ని, ఫలితాలకి తగ్గ జీతాల వ్యవస్థని తీసుకురావడం చలా కష్టసాధ్యం. ఉపాధ్యాయ సంఘాలు, వాటిమీద నిలబడిన యం.యల్.సీ.లు అందరూ టీచర్ల హక్కుల పక్షమేగాని, బాధ్యతల భారం వహించడం లేదు. ప్రభుత్వాలు వాటికి తలొగ్గక తప్పడంలేదు. అందుచేత ప్రస్తుత పాఠశాల వ్యవస్థలో ప్రమాణాల పెంపుచేసే సంస్కరణలు వచ్చే అవకాశం లేదు. తెచ్చే చేవ ప్రభుత్వాలకి లేదు. దీనికి బలవుతున్నది బడుగు బలహీనవర్గాల పిల్లలే.

ఇప్పటికే ప్రభుత్వం 10 మంది పిల్లలలోపు ఉన్న పాఠశాలలను పక్కన వున్న పాఠశాలలో విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ అలాంటి పాఠశాల దూరంగా వుంటే ఉచిత రవాణా ఏర్పాట్లు చేయాలని, లేదా హాస్టళ్లలో చేర్పించాలని సూచించింది. ఖాళీ అయిన పాఠశాలలను అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించాలని నిర్ణయించింది. ఇది తక్షణ ప్రత్యామ్నాయమేగాని పరిష్కారం కాదు.

30 మంది పిల్లల కంటే తక్కువ వున్న సుమారు 20 వేల పాఠశాలల స్థానంలో ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రవేశపెట్టడం అవసరం. ఈ పాఠశాలల అధ్యాపకుల్ని పెద్ద సంఖ్యలో విద్యార్థులున్న పాఠశాలలకు బదిలీ చేస్తే అక్కడ తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుండే ఏర్పాటు జరుగుతుంది.

మూతబడిన పాఠశాలలున్న హెబిటేషన్లలో పిల్లల తల్లిదండ్రులకు ఓచర్లు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాలి. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద 150 రూపాయలు ఖర్చు చేస్తున్నది. అందులో సగం ఓచర్ల రూపంలో తల్లిదండ్రులకు అందిస్తే వారి పిల్లల చదువుకు దానిని వినియోగించుకుంటారు. హేబిటేషన్లలోనే పంచాయితీలు లేదా కమ్యూనిటీల ఆధ్వర్యంలో లేదా ప్రయివేటు ట్యూషన్ సెంటర్లు ప్రారంభించుకోవడానికి అనుమతిస్తే ఇంటిముందే పిల్లలకు చదువు చెప్పే సెంటర్లు వెలుస్తాయి. తల్లిదండ్రులు వీటిలో మంచి చదువు అందించే వారిని ఎంచుకునే అవకాశం వస్తుంది. వివిధ రూపాలలో ఓచర్ స్కూళ్లకు నాంది పలకాలి. తల్లిదండ్రులకు ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలి. అప్పుడు మాత్రమే బడుగు బలహీనవర్గాల పిల్లలకు మంచి చదువు, ఇంగ్లీషు అభ్యాసం అందే అవకాశాలు వస్తాయి. పాఠశాలల్ని మూసి వేయాల్సిన స్థితిని మరో ప్రత్యామ్నాయ వ్యవస్థ ఆవిర్భావానికి, తక్కువ ఖర్చుతో మంచి ప్రమాణాల విద్య అందించే ప్రత్యామ్నాయానికి ద్వారాలు తెరవడానికి చర్యలు తీసుకోవాలి. ◆

## రాష్ట్రంలో పాఠశాలలు, పిల్లల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య

| No. of students | 0 teachers | 1 teacher | 2 teachers | 3 teachers | 4 teachers | 5 teachers | above 5 teachers | total schools |
|---|---|---|---|---|---|---|---|---|
| 0-5 | 365 | 883 | 251 | 36 | 7 | 5 | 15 | 1,562 |
| 6-10 | 273 | 1092 | 252 | 11 | 2 | 0 | 1 | 1,631 |
| 11-20 | 930 | 3171 | 1519 | 49 | 4 | 2 | 4 | 5,679 |
| 21-30 | 1282 | 4649 | 4999 | 165 | 18 | 12 | 6 | 11,131 |
| 31-40 | 970 | 2204 | 6145 | 408 | 47 | 10 | 5 | 9,789 |
| 41-50 | 697 | 1297 | 4629 | 684 | 103 | 24 | 20 | 7,454 |
| 51-60 | 333 | 508 | 1948 | 569 | 138 | 28 | 9 | 3,533 |
| 61-70 | 212 | 317 | 1182 | 736 | 167 | 45 | 20 | 2,669 |
| 71-80 | 132 | 198 | 584 | 522 | 197 | 56 | 21 | 1,710 |
| 81-90 | 108 | 151 | 415 | 529 | 196 | 63 | 31 | 1,493 |
| 91-100 | 73 | 104 | 217 | 370 | 188 | 76 | 33 | 1,061 |
| above 100 | 399 | 596 | 1275 | 2198 | 2040 | 1429 | 1314 | 9,251 |
| Total | 5,774 | 15,170 | 23,416 | 6,267 | 3,107 | 1,750 | 1,478 | 56,963 |

# విద్యారంగములో విలువల పతనము - ఓ విశ్లేషణ

- డా॥ కె.వి. సుబ్బారెడ్డి, కర్నూలు

ప్రపంచీకరణ, నవీనీకరణ విశ్వవ్యాప్తంగా వాయువేగంతో సాగిపోతున్న ప్రక్రియలు. ఈ రెండు ప్రక్రియలు రెండు పార్శ్వాలను మోసుకొస్తున్నాయి. వాటిలో మొదటిది అభివృద్ధి కాగా రెండోది విలువల పతనము. సమాజములో సగటు మానవుడి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నందుకు సంతసించాలో, అంతే వేగంగా మానవ విలువలు పతనమవుతున్నందుకు దుఃఖించాలో తెలియని స్థితి. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో కామాంధుల విషకోరలకు బలి అయిన నిర్భయ ఉరఫ్ జ్యోతి ఈ విలువల పతనానికి కేవలము ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి సంఘటనలలో బలవుతున్న పసిపావలనుండి పండుటాకులదాక మౌనరోదనతో అడుగుతున్న ప్రశ్నలు : మీరు మనుషులేనా? మీరు పుట్టింది ఒక ఆడమనిషికేనా? ఈ ప్రశ్నలు మనసున్న మనుషుల గుండెల్ని ఎంతో గాయపరచకపోవు. జాతి ఇంతగా పతనము కావటానికి కారణాలు చాలానే ఉన్నా, ముందుగా వేలెత్తి చూపవలసింది విద్యా వ్యవస్థను, విద్యావ్యవస్థ ద్వారా కోట్లు కూడ బెట్టుకొని, సమాజము పట్ల తమకేమి బాధ్యత లేదన్నట్లు ప్రవర్తించే పెద్దలను అన్నది నిష్ఠుర సత్యం.

భారతదేశములో విద్యావ్యవస్థ గురుకులాలలో ప్రారంభమయింది. నాటి ఆచార్యులు విద్యార్థులను తమ కన్నబిడ్డలవలె ఆదరిస్తూ, వారికి సకల విద్యలు, శాస్త్రాలు, కళలు బోధించి, ఉత్తమ పౌరులుగా తయారు చేసేవారు. తదుపరి కాలములో, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత పాఠశాల విద్యను ప్రభుత్వాలు తమ బాధ్యతగా తీసుకున్నాయి. ప్రారంభములో వీరి వేతనములో అతి తక్కువగా ఉండి, 'బతకలేక బడిపంతులు' అనిపించుకున్నా వీరు తమ విద్యార్థులకు బ్రతుకు మార్గముతోపాటు విలువలను అలవరచేవారు. కాలక్రమేణ, ఈ ఉపాధ్యాయులలో అవలక్షణాలు మొలకలెత్తటం ఆరంభమైంది.

ప్రభుత్వ విద్యారంగము కలుషితము అయిపోవటముతో, దీని స్థానాన్ని ప్రయివేట్ విద్యారంగము ఆక్రమించటము ఆరంభమయింది. మొదటగా, ఈ రంగములో సేవాతత్పరులు మాత్రమే అడుగిడటముతో, ప్రభుత్వ విద్య కంటే ఇక్కడ మేలైన విలువలు, ఫలితాలు లభించాయి. దీనితో ప్రజలు ఈ రంగంలోని విద్యావ్యవస్థను ఒక మంచి వేదికగా గౌరవించటం ప్రారంభమయింది. పెట్టుబడిలేని వ్యాపారంగా మారిపోయిన విద్యా వ్యాపారాన్ని అడ్డుకునే నాథుడేలేడా? తమ దగ్గర చదువుతున్న విద్యార్థుల సంఖ్య వెల్లడించకుండా, తెలివైన విద్యార్థులు స్వతహాగా సాధించిన విజయాలను తమ విజయాలుగా ప్రచారము చేసుకుంటూ, అమాయకులను ఆకర్షిస్తూ సొమ్ము చేసుకుంటున్న సంస్థలపై నియంత్రణ లేకపోవటం దారుణం. ◆

## కృతజ్ఞతలు

లోక్‌సత్తా టైమ్స్ విద్యారంగంపై వెలువరించిన ప్రత్యేక సంచికకు విలువైన వ్యాసాలు పంపిన రచయితలకు, కార్టూనిస్టులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

ఈ ప్రత్యేక సంచికకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న విద్యాసంస్థలకు, ఇతర వ్యాపార సంస్థలకు కృతజ్ఞతలు. మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే వుంటాయని ఆశిస్తున్నాం.

– ఎడిటర్

*Best Wishes!*

# డిగ్రీలో చేరే విద్యార్థినీ విద్యార్థులకు శుభవార్త !

**SC, ST, BC, EBC విద్యార్థులకు కౌముది డిగ్రీ కాలేజ్, N.M.R. జూనియర్ కాలేజ్ వారి ఉచిత విద్య మరియు రెండు జతల యూనిఫాం ఫ్రీ గా ఇవ్వబడును.**



గౌ॥ డా॥ S.V. భాస్కరరావు
M.Sc., Ph.D.,
ప్రిన్సిపాల్, కౌముది డిగ్రీ కాలేజ్

గత 18 సం॥లుగా 10 వేల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, గ్రూపు-1, 2, 3 ఆఫీసర్లుగా తయారుచేసిన కౌముది విద్యా సంస్థలకు Best Principals గా అవార్డులు పొందిన డా॥ S.V. భాస్కరరావు (Rtd. Principal, G.J.C., కళింగపట్నం) టంకాల శ్రీనివాసరావు, (Rtd. Principal, G.J.C., హిరమండలం) వారికి 'కౌముది' ఆహ్వానము



గౌ॥ శ్రీ టంకాల శ్రీనివాసరావు
ప్రిన్సిపాల్, NMR జూనియర్ కాలేజ్

**తేదీ 10-6-2013 క్లాసులు ప్రారంభం**

**Estd: 1998 కౌముది డిగ్రీ కాలేజ్**
**ఆమదాలవలస**

**Estd: 1997 N.M.R. జూనియర్ కాలేజ్**
**ఆమదాలవలస**



Rtn. PhF. పొత్రుని పాపారావు
రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డుగ్రహీత,
గౌరవ అధ్యక్షులు,
కౌముది విద్యా సంస్థలు.


ఇంటర్ 2013 ఫలితాలలో రాష్ట్రంలో
అగ్రస్థానంలో నిలిచిన కృష్ణవేణి (ఖమ్మం జిల్లా) విద్యార్థులు
992
1000
MPC
1
SR. INTER STATE 3rd
JR. INTER STATE 1st
467
470
MPC
A. Sai Anudeep
M. Roshith
అభినందనలతో...
కృష్ణవేణి
IIT&Medical
అకాడమి
నెహ్రూనగర్, ఖమ్మం : 8686147048




అసలైన విద్యకు నిర్వచనం

# శ్రీ నరేంద్ర కాన్వెంట్

తెలుగుమీడియం ఉత్తీర్ణత 100%

## మా స్కూల్ ప్రత్యేకతలు

- ★ ఇంగ్లీష్ మీడియం మొదటి బ్యాచ్‌లోనే 100% ఉత్తీర్ణత మా సంస్థ క్రమశిక్షణకు దర్పణం
- ★ అందరికీ అందుబాటులో ఫీజులు
- ★ డైరెక్టర్ గారి వ్యక్తిగత పర్యవేక్షణ
- ★ ఉత్తమమైన నైతిక విలువలతో కూడిన విద్య
- ★ అత్యుత్తమమైన బోధనా సిబ్బంది
- ★ మార్కులైనా, గ్రేడులైనా క్ష నరేంద్రకు సాటిలేదు

## తల్లిదండ్రులకు విజ్ఞప్తి

- ★ మోసపూరితమైన, అవాస్తవమైన, అమలుకు నోచుకోని ప్రకటనలను చూసి నమ్మి మోసపోకండి
- ★ పబ్లిసిటి కాదు ముఖ్యం - వాస్తవాలు ముఖ్యం
- ★ అందుకే మీ పిల్లలను శ్రీ నరేంద్ర కాన్వెంట్‌లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి.

డైరెక్టర్
యం. బ్రహ్మానందరెడ్డి



# ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య

గత దశాబ్దకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య బాగా విస్తరించింది. రాష్ట్రంలో 34 యూనివర్శిటీలున్నాయి. 1916 డిగ్రీ కళాశాలలున్నాయి. 4,451 జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు వున్నాయి. ఇవి కాకుండా 698 ఇంజనీరింగ్ కళాశాలలు 32 మెడికల్ కాలేజీలు 21 డెంటల్ కాలేజీలు మరో 160 నర్సింగ్ తదితర పారా మెడికల్ కళాశాలలు వున్నాయి. ఇందులో యూనివర్శిటీలు, డిగ్రీ కాలేజీలలో ప్రభుత్వరంగం పైచేయిగా వుండగా జూనియర్ కళాశాలలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలలో ప్రయివేటు రంగం అధిపత్యం లో వుంది.

ఉన్నత వృత్తి విద్యకు సంబంధించిన ఇంజనీరింగ్, మెడికల్ తదితర కళాశాలలను పక్కనపెడితే యూనివర్శిటీల కళాశాలలో 3,89,112 మంది, జూనియర్ కాలేజీలు పాలటెక్నిక్‌లలో 15 లక్షల 3 వేల 221 మంది చదువుతున్నారు. దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యలో వున్నారు.

మనదేశంలో కూడా ఉన్నత విద్యలో ఈ దశాబ్దంలో ఇలాంటి పరిణామమే వచ్చింది. దేశంలో ఇప్పుడు 620 యూనివర్శిటీలు వున్నాయి. 33,020 కళాశాలలున్నాయి. వీటిలో 1 కోటి 69 లక్షల మంది విద్యార్థులున్నారు.

మొత్తం మీద దేశంలో గతంలో 7 శాతంగా వున్న ఎన్‌రోల్‌మెంటు రేషియో ఇప్పుడు 12 శాతానికి పెరిగింది. అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోల్చినప్పుడు ఉన్నత విద్యలో ప్రవేశిస్తున్న వారి శాతం భారతదేశంలో తక్కువగానే వుంది. వీరు కాకుండా దేశం నుండి ఏటా 1 లక్షా 60 వేల మంది విద్యార్థులు విదేశాలలో పై చదువులు సాగిస్తున్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కళాశాలల స్థితి అధ్వాన్నంగా వుంది. చాలా యూనివర్శిటీలకు వైస్ ఛాన్సలర్స్ లేరు. కళాశాలలలో తగిన వసతులు లేదు. సిబ్బంది లేదు. నిధులు లేవు. ప్రభుత్వ కళాశాలలో తగినంత మంది విద్యార్థులు లేక వెల వెల పోతున్నాయి. కోర్సులలో, మెరుగైన ఫలితాలలో ప్రయివేటు కళాశాలలతో పోటీ పడగల వాతావరణం లేదు. ఈ కళాశాలలు కేవలం డిగ్రీలు ప్రధానం చేసే యంత్రాలుగానే వున్నాయి. ప్రొఫెసర్లు లెక్చరర్ల కోసం కాలేజీలు తప్ప విద్యార్థుల కోసం కాదన్నది అతిశయోక్తి కాదు. ■

## ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్శిటీలు

1. ఆంధ్రప్రదేశ్ లా యూనివర్శిటీ, విశాఖపట్నం
2 ఎ.పి. హార్టికల్చర్ యూనివర్శిటీ, వెంకట్రామన్నగూడెం (ప॥గో॥ జిల్లా )
3. ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్
4. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, గుంటూరు
5. ఆదికవి నన్నయ యూనివర్శిటీ, రాజమండ్రి
6. ఆంధ్రా యూనివర్శిటీ, విశాఖపట్నం
7. డా॥ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ, ఎచ్చర్ల, శ్రీకాకుళం
8. డా॥ యన్.టి.ఆర్. యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ
9. డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, హైదరాబాద్
10. ద్రవిడియన్ యూనివర్శిటీ, కుప్పం, చిత్తూరు జిల్లా
11. జె.యన్.టి. యూనివర్శిటీ, హైదరాబాద్
12. జె.యన్.టి యూనివర్శిటీ, అనంతపురం
13. జె.యన్.టి. యూనివర్శిటీ, కాకినాడ
14. జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ & ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ
15. కాకతీయ యూనివర్శిటీ, వరంగల్
16. కృష్ణా యూనివర్శిటీ, మచిలీపట్నం
17. మహాత్మాగాంధీ యూనివర్శిటీ, నల్గొండ
18. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా, హైదరాబాద్
19. ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్
20. పాలమూరు యూనివర్శిటీ, మహబూబ్‌నగర్
21. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ, హైదరాబాద్
22. రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్
23. రాయలసీమ యూనివర్శిటీ, కర్నూలు
24. శాతవాహన యూనివర్శిటీ, కరీంనగర్
25. శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీ, అనంతపురం
26. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, తిరుపతి
27. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ, తిరుపతి
28. శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్శిటీ, తిరుపతి
29. శ్రీపద్మావతి మహిళా యూనివర్శిటీ, తిరుపతి
30. తెలంగాణా యూనివర్శిటీ, నిజామాబాద్
31. విక్రమ్ సింహపురి యూనివర్శిటీ, నెల్లూరు
32. యోగి వేమన యూనివర్శిటీ, కడప
33. శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, తిరుపతి
34. నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్

**ఇవి కాక రెండు సెంట్రల్ యూనివర్శిటీలు, 7 డీమ్డ్ యూనివర్శిటీలు ఉన్నాయి.**

# ఉన్నత విద్యలో ప్రయివేటు రంగం పైచేయి

- ప్రొ॥ చందుసుబ్బారావు

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యారంగాన్ని ప్రయివేటు యాజమాన్యాలే పూర్తిగా స్వాధీనం చేసుకున్నాయన్నా సత్యదూరం కాదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు పదిశాతం కూడా విజయవంతంగా పనిచేయటం లేదంటే అతిశయోక్తికాదు. విశ్వవిద్యాలయాలు అధికశాతం ప్రభుత్వ అధీనంలోనే వున్నా, నేడోరేపో మూత పడే దశకు చేరుకున్నాయి. ప్రయివేటు విశ్వవిద్యాలయాలు సంప్రదాయ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకన్నా ఏమాత్రం తీసిపోని విధంగా పనిచేస్తున్నాయి. ఇదేమీ ప్రపంచానికి క్రొత్తకాదు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా 'స్టేట్' విశ్వవిద్యాలయాలు, ప్రయివేటు విద్యాలయాలు సమాంతరంగా పనిచేస్తున్న మాట వాస్తవం. అక్కడ ఒకటే విచిత్రం. అక్కడి ప్రభుత్వ సంస్థలు ప్రయివేటు రంగం కన్నా మెరుగైన బోధన , పరిశోధన, నూతన విషయాల సమీకరణ చేస్తుంటాయి. మన దేశంలో ప్రభుత్వ రంగం అంటే ఖచ్చితంగా నిర్లక్ష్యం, నిష్పూచీ, బాధ్యత లేని వ్యయం, క్రమశిక్షణ లేని నిర్వహణ అని నిరూపణ అయ్యింది.

1. ఒక్కరూపాయి సంపాదించటానికి ప్రయివేటు సంస్థలు ఎంత కష్టపడుతున్నాయో. గ్రహించటం లేదు. ప్రభుత్వం నిధుల చెక్కులు పంపిస్తుంటే జీతభత్యాలు స్వీకరించి, కోరినంత తీరికననుభవించి "తోచినమేరకు" పాఠాలు చెబుతున్నారు. పరిశోధనలు పూర్తిగా అంతర్ధానమయ్యే స్థితికి చేరుకున్నాయి. విశ్వవిద్యాలయాల శాఖాధిపతులు, ఉపాధ్యక్షులు, పాలక మండళ్ళు ఎవరి మీదా ఏవిధమైన అధికారమూ చూపలేని నిస్సహాయ సంస్థలుగా రాజిల్లుతున్నాయి. ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బందీ, విద్యార్థి సంఘాలు, యూనియన్లు రాజకీయాల్లో మునిగిపోవటం వలన పాలక సంస్థలకు-మండళ్ళను, సదరు అధికారులకు ఎవరిచేత పనిచేయించలేని పరిస్థితి దాపురించింది. ఎవరినీ అదుపుచేయలేరు. ఎవరినీ ఆదేశించలేరు. ఎవరినీ పాఠ్యాంశాల మీదగాని పరీక్షాప్రణాళికల మీదగాని, బోధనా పరిశోధనా ప్రక్రియల మీదగాని మార్గదర్శకాలు సూచించలేరు. సూచించినా అది అమలు జరగనప్పుడు బలవంతాన, అధికారిక కంఠంతోగాని, ఆజ్ఞలతోగాని .....రూపంలో చూడగల్గిన అవకాశం శూన్యం 'ప్రజాస్వామ్యం' అంటే నిర్దేశకుని ప్రేక్షకపాత్ర అని ఎవరూ ఊహించలేదు. అందరి సమిష్టి బాధ్యత, చట్టం యొక్క పరిపాలన అని మాత్రమే భావించారు. ఉన్న విద్యారంగంలో మన రాష్ట్రంలోనే కాక, యావద్భారతదేశంలో అన్నా ఆశ్చర్యంలేదు. అపరిమిత స్వేచ్ఛ అరాచకత్వంగా రూపుదిద్దుకుంది. విద్యార్థులు యీ రూపును తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు తగినట్లుగా వాడుకుంటున్నారు. ఒకరోజు కాదు. ఒక వారం కాదు. ఒక నెల కళాశాల క్లాసులు జరక్కపోయినా, విశ్వవిద్యాలయం పనిచేయకపోయినా అడిగే వారెవ్వరున్నారు? "మూతపడిన విశ్వవిద్యాలయ వీ.సీ, రిజిస్ట్రార్లు ధన్యులు. వారి ప్రాణము విశ్రాంతి పొందును" అన్న నానుడి ఉన్న సంగతి అందరికీ విదితమే!

2. ఉన్నత విద్యాసంస్థలు పనిచేసినప్పుడు కూడా బోధనలు, తరగతుల హాజరు సంఖ్య, పరిశోధనా విద్యార్థుల పట్ల శ్రద్ధాసక్తులు స్వల్పంగా తయారయ్యాయి. ప్రతిశాఖలోనూ ఉపాధ్యాయుల సంఖ్య పడిపోయింది. సగం మంది కూడా లేని పరిస్థితి కొన్ని శాఖల్లో నెలకొంది. ఉన్నవాళ్ళు కూడా అనుభవమూ, విస్తృత పరిశోధనలూ, పాండిత్యమూ లేని వారే అవుతున్నారు. కారణం, రిటైరైన పోస్టులను నింపకపోవటం వలన ఆ పోస్టులలో తాత్కాలిక టీచర్ అసోసియేట్‌లను నియమించటం వలన

## దేశంలో విశ్వవిద్యాలయాలు

| | | |
|---|---|---|
| కేంద్ర విశ్వవిద్యాలయాలు | – | 44 |
| డీమ్డ్ యూనివర్శిటీలు | – | 130 |
| రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు | – | 298 |
| ప్రయివేటు యూనివర్శిటీలు | – | 148 |
| | మొత్తం | **620** |

**11-2-2013 యు.జి.సి. సమాచారం**

(వారికి యీ ఉద్యోగం ఖాయం కాదు కనుక, చుట్టం చూపుగా భావించటమూ, అతిథులుగా సాధారణ స్వల్పజీతాలతో చరించటమూ) సబ్జక్టుపై తగినంత ఆధిపత్యం ఉండడం అరుదు. విశ్వవిద్యాలయ ఖర్చులలో కోత, నిధుల తగ్గింపుతో పాటు ఖాళీలను నింపకుండా తాత్యారం ప్రభుత్వం కావాలనే చేస్తుందనేది బహిరంగ రహస్యమే. క్రమంగా విశ్వవిద్యాలయాల బలహీనపడుతున్నాయన్న దిశలో ఆంధ్రప్రదేశ్‌లో వై.యస్. రాజశేఖర్‌రెడ్డి గారి హయాంలో మరో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది.

అన్నింటా అభివృద్ధి రెండుచేతులా అవకాశాల పెంపుదల అందరికీ పదవులు, ఎందరికో వనరులు,మూడు పువ్వులు పదహారు కాయలుగా పరిపాలించిన వైయస్సార్ ఉన్నత విద్యారంగంలో ఎడాపెడా విశ్వవిద్యాలయాలను స్థాపించారు. యూజీ.సీ. రిపోర్టులు లేవు. సలహా సూచనలు లేవు. ప్రణాళికలు లేవు. అద్దె కొంపల్లో అరువుదెచ్చిన కుర్చీ చిల్లుల మధ్య కూర్చునేందుకు ముందుగా వీ.సీలను నియమించడం కంటే ఆయన ధ్యేయం అవగతమే! ఎక్కడైనా ముందు నియమించడమంటే ఆయన ధ్యేయం అవగతమే! ఎక్కడైనా ముందు స్థలమూ, భవనమూ, కోర్సులూ, విద్యార్థులూ, గ్రంథాలయాలు, లేబరేటరీలు, ఉపాధ్యాయులూ నియమించడం, బండి కదిలిన తర్వాత ఉపాధ్యక్షుడి నియమించడం జరుగుతుంది. కానీ వైయస్సార్ తక్షణం వీసీలను నియమించి అనేక విశ్వవిద్యాలయం "ఎక్కడుందో వెతుక్కోవచ్చును" అని పంపించారు. రాజమండ్రిలోని నన్నయ విశ్వవిద్యాలయం, బందరులోని కృష్ణా విశ్వవిద్యాలయం, విశాఖలోని న్యాయ విశ్వవిద్యాలయం నిజామాబాద్‌లోని తెలంగాణా విశ్వవిద్యాలయాలకు తగినన్ని భవనాలు లేవు. నిధులులేవు. నిర్ణీత కోర్సులు లేవు. ఉపాధ్యాయుల లేరు. ఒక్క కడపలోని యోగివేమన విశ్వ విద్యాలయంతో తప్ప!

3. ఉన్న విశ్వ విద్యాలయాలకు నిధులూ, విధులూ చూపించకుండా సరి కొత్తగా యిన్ని సంస్థలు ప్రభుత్వ రంగంలో స్థాపించి ప్రయోజన మేమిటి? ఈ అవలక్షణాలకు తోడు (యీడూ, జోడూగా) ప్రభుత్వంలో ఏమీ చేయలేని నిస్సహాయత యీవేళ దాపు రించింది. వత్తిళ్లు, ఆశావహుల సంఖ్యల పెరుగుదల మంత్రి వర్గం అశక్తత, ముఖ్యమంత్రి ప్రేక్షక పాత్రవలన ఏవిశ్వ విద్యాలయానికీ పాలక మండలి లేదు. 20 సంస్థల్లో మూడింట రెండువంతులు వీ.సీ.లు లేరు. ఉన్నచోట్ల నిధులు లేక, రాజధాని నుండి రాక (విశాఖ లోని న్యాయ విశ్వవిద్యాయం నిధులు ఎందుకు యివ్వరని ప్రభుత్వంపై ఒక సంస్థ దావా వేసిదంట, విద్యా కార్యక్రమాలు స్తంభించిపోయాయి. ఇది సహజంగానే ప్రయివేటు రంగానికి ఊతం యిచ్చింది. నిద్రాహారాలు మాని సంస్థల విజయం కోసం పనిచేసే ప్రయివేటు యాజమాన్యాలు, వారి సూచనల్లో సిబ్బంది, విద్యార్థులు ఎంతటి కృషికి పూనుకుంటున్నాయో ఎంతగా పరితపిస్తున్నాయో ప్రభుత్వ రంగం గ్రహించి అనుకరించాలి. కేవలం ప్రయివేటు సంస్థలు దోపిడీకై అవతరించిన స్వార్థధనాలయాలుగా భావించి, విశ్లేషణలుగావిస్తే సరిపోదు. గీతం విశ్వ విద్యాలయం, గాయత్రి, అవంతి, శ్రీ చైతన్య, నారాయణ, విజ్ఞాన్, బాసర, సిద్దార్థ, ప్రకాష్, భాష్యం, వంటి సంస్థలు, సెయింట్ థెరిస్సా, లయోలా, జె.యం.టి వంటి క్రైస్తవ ఉన్నత విద్యా లయాలు, సత్యసాయి విద్యా సంస్థలు వైద్య కళాశాలలు, గ్రంధి మల్లి ఖార్జునరాల ఇంజనీరింగ్ సంస్థలు, విజయనగరంలో మహారాజా వారి విద్యాలయాలు ఎందుకు ముందడుగు వేస్తున్నాయో ప్రభుత్వరంగం గమనించాలి. గ్రహించి, అభినందించాలి. కేవలం రంధ్రాన్వేషణతో, పర్యవేక్షక అధికారులుగా పనిచేస్తే సరిపోదు మీరు చేయలేనిపనిని మీకంటే పదిరెట్ల ప్రమాణంతో వ్యక్తులు, సంస్థలు ఎలా చేయగల్గు తున్నాయి. ప్రభుత్వ రంగం అంటే చాలు. "సర్వవిధ అవలక్షణ భూషణ సంయమన సోమరిసంస్థ"గా మన దేశంలో పరిణమించటానికి కారణం ఏమిటి?

4. అవును-నిజమే చాలా రంగాల్లో కీలక పాత్ర ప్రభుత్వమే పోషించాలి. దేశావసరాలు, పరిశోధనలు, పేదప్రజల అభ్యున్నతీకై కార్యక్రమాలు, జాతీయ శక్తుల సమీకరణలు వనరుల పంపిణీ భద్రత, గౌరవం వంటి ఆదర్శాలను ప్రజల ఆశలను ప్రభుత్వవిద్యాసంస్థలే అవగాహనచేసుకో గలవు. ఆచరించగలవు. ఆదర్శ నిర్ణయాలు చేయగలవు. ఆపాత్ర నిర్వహించటానికి ప్రభుత్వ విద్యారంగంలో కొలువుతీరిన అరాచకత్వం, నిర్లక్ష్యం నిర్భీతి, యూనియన్ రాజకీయాల విచ్చలవిడి విహారం, ఆర్థిక బాధ్యతా రాహిత్యం వంటి అవలక్షణాలను తరిమివెయ్యాలి. భయపెట్టయినా, బాధపెట్టయినా ప్రభుత్వ ఉన్నత విద్యారంగాన్ని నిలబెడితేనే ప్రయివేటు రంగ పరుగు పందాన్ని తట్టుకోగలదు. ■

# జిల్లాలవారీగా జూనియర్ కాలేజీలు 2011-12

| | District | No. of Colleges | | | Enrolment | | | Teachers | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Boys | Girls | Total | Boys | Girls | Total | Men | Women | Total |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1. | Srikakulam | 134 | 11 | 145 | 27,216 | 22,589 | 49,805 | 1,170 | 235 | 1,405 |
| 2. | Vizianagaram | 139 | 10 | 149 | 21,065 | 19,092 | 40,157 | 1,022 | 258 | 1,280 |
| 3. | Visakhapatnam | 253 | 22 | 275 | 47,163 | 39,288 | 86,451 | 1,687 | 643 | 2,330 |
| 4. | East Godavari | 291 | 27 | 318 | 38,922 | 40,197 | 79,119 | 1,653 | 608 | 2,261 |
| 5. | West Godavari | 211 | 21 | 232 | 27,424 | 28,812 | 56,236 | 1,222 | 514 | 1,736 |
| 6. | Krishna | 255 | 27 | 282 | 65,340 | 53,619 | 1,18,959 | 1,987 | 876 | 2,863 |
| 7. | Guntur | 267 | 32 | 299 | 52,679 | 40,325 | 93,004 | 1,902 | 815 | 2,717 |
| 8. | Prakasam | 167 | 15 | 182 | 27,407 | 19,738 | 47,145 | 1,252 | 316 | 1,568 |
| 9. | S.P.S.Nellore | 171 | 15 | 186 | 30,308 | 23,563 | 53,871 | 1,186 | 445 | 1,631 |
| 10. | Chittoor | 237 | 24 | 261 | 47,752 | 39,674 | 87,426 | 1,862 | 748 | 2,610 |
| 11. | Y.S.R. | 161 | 16 | 177 | 24,830 | 21,258 | 46,088 | 1,179 | 296 | 1,475 |
| 12. | Anantapur | 155 | 21 | 176 | 35,230 | 28,585 | 63,815 | 1,314 | 444 | 1,758 |
| 13. | Kurnool | 187 | 17 | 204 | 37,236 | 27,450 | 64,686 | 1,360 | 408 | 1,768 |
| 14. | Mahbubnagar | 215 | 15 | 230 | 40,661 | 28,981 | 69,642 | 1,420 | 381 | 1,801 |
| 15. | Ranga Reddy | 469 | 30 | 499 | 1,09,421 | 82,442 | 1,91,863 | 2,397 | 1,265 | 3,662 |
| 16. | Hyderabad | 325 | 74 | 399 | 71,492 | 62,163 | 1,33,655 | 1,291 | 1,514 | 2,805 |
| 17. | Medak | 157 | 7 | 164 | 34,476 | 27,249 | 61,725 | 1,184 | 283 | 1,467 |
| 18. | Nizamabad | 126 | 18 | 144 | 31,992 | 27,539 | 59,531 | 1,169 | 333 | 1,502 |
| 19. | Adilabad | 147 | 21 | 168 | 28,703 | 25,400 | 54,103 | 1,267 | 293 | 1,560 |
| 20. | Karimnagar | 232 | 27 | 259 | 47,864 | 49,064 | 96,928 | 1,842 | 459 | 2,301 |
| 21. | Warangal | 252 | 25 | 277 | 54,359 | 47,309 | 1,01,668 | 1,833 | 496 | 2,329 |
| 22. | Khammam | 189 | 15 | 204 | 31,028 | 27,914 | 58,942 | 1,421 | 443 | 1,864 |
| 23. | Nalgonda | 222 | 19 | 241 | 44,843 | 36,594 | 81,437 | 1,865 | 261 | 2,126 |
| | ANDHRA PRADESH | 4,962 | 509 | 5,471 | 9,77,411 | 8,18,845 | 17,96,256 | 34,485 | 12,334 | 46,819 |

Source: Directorate of Intermediate Education, Andhra Pradesh, Hyderabad.

# యూనివర్శిటీల వారీగా డిగ్రీకాలేజీలు 2011-12

| Sl. No. | Name of the University | Management | Total | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | No. of Insti - tutions | Scholars | | Teachers | |
| | | | | Men | Women | Men | Women |
| (1) | (2) | (3) | (13) | (14) | (15) | (16) | (17) |
| 1. | Andhra University | Government | 55 | 18,879 | 15,809 | 739 | 280 |
| | | Private-aided | 36 | 25,367 | 21,312 | 1,153 | 758 |
| | | **TOTAL** | **91** | **44,246** | **37,121** | **1,892** | **1,038** |
| 2 | Nagarjuna University | Government | 21 | 4,685 | 4,130 | 307 | 156 |
| | | Private-aided | 57 | 31,832 | 19,041 | 1,247 | 739 |
| | | **TOTAL** | **78** | **36,517** | **23,171** | **1,554** | **895** |
| 3. | Sri Venkateswara University | Government | 36 | 12,813 | 10,656 | 475 | 188 |
| | | Private-aided | 22 | 13,355 | 8,960 | 617 | 244 |
| | | **TOTAL** | **58** | **26,168** | **19,616** | **1,092** | **432** |
| 4. | Sri Krishna Devaraya University | Government | **27** | 16,972 | 10,344 | 500 | 157 |
| | | Private-aided | 11 | 9,862 | 4,757 | 343 | 146 |
| | | **TOTAL** | **38** | **26,834** | **15,101** | **843** | **303** |
| 5. | Osmania University | Government | 61 | 32,818 | 26,557 | 830 | 381 |
| | | Private-aided | 46 | 24,594 | 24,073 | 491 | 1,013 |
| | | **TOTAL** | **107** | **57,412** | **50,630** | **1,321** | **1,394** |
| 6. | Kakatiya University | Government | 51 | 22,010 | 18,489 | 706 | 293 |
| | | Private-aided | **7** | 3,778 | 4,033 | 119 | 94 |
| | | **TOTAL** | **58** | **25,788** | **22,522** | **825** | **387** |
| **GRAND TOTAL** | | Government | 251 | 1,08,177 | 85,985 | 3,557 | 1,455 |
| | | Private-aided | 179 | 1,08,788 | 82,176 | 3,970 | 2,994 |
| | | **TOTAL** | **430** | **2,16,965** | **1,68,161** | **7,527** | **4,449** |

Source: Commissioner of Collegiate Education, Andhra Pradesh, Hyderabad.

# యూనివర్శిటీల వారీగా మెడికల్ కాలేజీలు 2011-12

| S. No | University | No. of Colleges | | | Intake | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Govt | Pvt | Total | Govt | Pvt | Total |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| I | **ANDHRA UNIVERSITY** | | | | | | |
| | MEDICAL | 6 | 8 | 14 | 750 | 1,000 | 1,750 |
| | DENTAL | 1 | 7 | 8 | 40 | 660 | 700 |
| | AYURVEDIC | 1 | - | 1 | N.A | - | N.A |
| | HOMEOPATHY | 2 | 1 | 3 | 90 | 50 | 140 |
| | NATUROPATHY | - | - | - | - | - | - |
| | UNANI | - | - | - | - | - | - |
| | NURSING | 1 | 68 | 69 | 26 | 3,285 | 3,311 |
| | PHYSIOTHERAPY | - | 13 | 13 | - | 490 | 490 |
| | BSC MLT | 4 | 15 | 19 | 80 | 650 | 730 |
| | **Total** | **15** | **112** | **127** | **986** | **6,135** | **7,121** |
| II | **OSMANIA UNIVERSITY** | | | | | | |
| | MEDICAL | 4 | 11 | 15 | 600 | 1,450 | 2,050 |
| | DENTAL | 1 | 8 | 9 | 40 | 740 | 780 |
| | AYURVEDIC | 2 | 3 | 5 | N.A | N.A | N.A |
| | HOMEOPATHY | 1 | 1 | 2 | 60 | 50 | 110 |
| | NATUROPATHY | 1 | 1 | 2 | 30 | - | 30 |
| | UNANI | 1 | - | 1 | 60 | - | 60 |
| | NURSING | 1 | 73 | 74 | 60 | 3,830 | 3,890 |
| | PHYSIOTHERAPY | - | 17 | 17 | - | 800 | 800 |
| | BSCMLT | 4 | 19 | 23 | 80 | 725 | 805 |
| | **Total** | **15** | **133** | **148** | **930** | **7,595** | **8,525** |
| III | **SRI VENKATESWARA** | | | | | | |
| | MEDICAL | 4 | 4 | 8 | 550 | 500 | 1,050 |
| | DENTAL | 1 | 3 | 4 | 100 | 250 | 350 |
| | AYURVEDIC | 1 | - | 1 | 40 | - | 40 |
| | HOMEOPATHY | 1 | - | 1 | 30 | - | 30 |
| | NATUROPATHY | - | 1 | 1 | - | 100 | 100 |
| | UNANI | - | 1 | 1 | - | 60 | 60 |
| | NURSING | 4 | 64 | 68 | 236 | 3,135 | 3,371 |
| | PHYSIOTHERAPY | - | 8 | 8 | - | 350 | 350 |
| | BSCMLT | 2 | 10 | 12 | 40 | 460 | 500 |
| | **Total** | **13** | **91** | **104** | **1,056** | **4,795** | **5,851** |
| IV | **Nutrition College** | 1 | - | 1 | N.A | N.A | N.A |

N.A: Not availalbe
Source: Dr. N.T.R. University of Health Sciences, Andhra Pradesh Vijayawada.

# యూనివర్శిటీల వారీగా ఇంజనీరింగ్ కాలేజీలు 2011-12

| S.No. | Districts | No of Colleges | | | Total No.of Students |
|---|---|---|---|---|---|
| | | Govt. | Private | Total | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1 | Srikakulam | - | 10 | 10 | 4,740 |
| 2 | Vizianagaram | 1 | 14 | 15 | 6,240 |
| 3 | Visakhapatnam | 2 | 32 | 34 | 14,670 |
| 4 | East Godavari | 1 | 34 | 35 | 15,420 |
| 5 | West Godavari | - | 32 | 32 | 14,070 |
| 6 | Krishna | - | 38 | 38 | 17,460 |
| 7 | Guntur | 3 | 46 | 49 | 20,544 |
| 8 | Prakasam | - | 22 | 22 | 9,810 |
| 9 | S.P.S.Nellore | - | 27 | 27 | 11,730 |
| 10 | Chittoor | 3 | 35 | 38 | 15,105 |
| 11 | Y.S.R. | 3 | 22 | 25 | 9,720 |
| 12 | Anantapur | 3 | 17 | 20 | 7,758 |
| 13 | Kurnool | - | 21 | 21 | 8,910 |
| 14 | Mahbubnagar | - | 10 | 10 | 3,980 |
| 15 | Rangareddy | 1 | 153 | 154 | 71,353 |
| 16 | Hyderabad | 6 | 23 | 29 | 10,850 |
| 17 | Medak | 1 | 25 | 26 | 10,286 |
| 18 | Nizamabad | 1 | 9 | 10 | 3,445 |
| 19 | Adilabad | - | 2 | 2 | 630 |
| 20 | Karimnagar | 2 | 17 | 19 | 7,680 |
| 21 | Warangal | 1 | 27 | 28 | 12,570 |
| 22 | Khammam | 1 | 23 | 24 | 10,515 |
| 23 | Nalgonda | - | 42 | 42 | 18,360 |
| ANDHRA PRADESH | | 29 | 681 | 710 | 3,05,846 |

Source: A.P.State Council of Higher Education, Andhra Pradesh, Hyderabad


ప్రగతి పబ్లిక్ స్కూల్
TECHNO SCHOOL ప్రియాగ్రహారం, పోలాకి మండలం
రెసిడెన్షియల్ మరియు నాన్-రెసిడెన్షియల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
L.K.G. to 10th (E.M. & T.M.)
2009, 2010, 2011 విద్యా సంవత్సరముల ఫలితాలు
560 పైబడి మార్కులు సాధించిన మా విద్యార్థులు
584 577 573 573 570 569 568 567
567 567 567 567 566 565 565 565
565 565 564 563 563 563 561 560 560
మా విద్యా సంస్థ నుండి ప్రతిష్ఠాత్మక IIIT కు ఎంపిక కాబడినవారు
2009 లో 5 గురు విద్యార్థులు
2010 లో ముగ్గురు విద్యార్థులు
2011 లో ఇద్దరు విద్యార్థులు
T. Lakshmi Priyanka
SSC-2009
577
బాలికల విభాగంలో
జిల్లా ఫస్ట్ 1
స్టేట్ 7th ర్యాంక్
SSC-2010
584
జిల్లా ఫస్ట్
B. Uday Kiran
2011 - EAMCET (Eng.)
State 2nd Marks
State 4th Rank
సాధించిన మా పూర్వపు విద్యార్థి
పి. అవినాష్ (LKG to 10th)
2010-SSC లో
573 మార్కులు సాధించి
CMR ప్రతిభ అవార్డు గ్రహీత
స్పేస్ సెటిల్‌మెంట్
నాసా కాంటెస్ట్ - 2012 కి
ఎంపికైన మా ప్రగతి
పూర్వ విద్యార్థి హెచ్. దివ్య

# పుణ్యగిరి జూనియర్ డిగ్రీ, పి.జి. కళాశాల

**ఎస్. కోట, విజయనగరం జిల్లా**

**ఫోన్ : 08966 - 266688, 266076, సెల్ : 94402 55515, 99591 55559**




**పి.జి :** M.Sc (ఆర్గానిక్ కెమిస్ట్రి)
M.Sc (ఎన్‌లైటికల్ కెమిస్ట్రి)
M.A. Social Work

**డిగ్రీ గ్రూపులు :**

B.SC (M.P.C, M.CCS, MPCS, CBZ,C.M.B.T, BT.Z.C)

**ఇంటర్ :** M.P.C, Bipc, MEC. HEC, CEC (Both Media)

కరస్పాండెంట్
**ఎల్. సత్యన్నారాయణ**
B.E

# SIRIKI EDUCATIONAL INSTUTIONS

Ramnagar, Near Railway Station Road, S.Kota, V.Z.M

Managed by OXFORD Educational Acadamy
Siriki College of Education for women (B.Ed)
Siriki College of Ele. Education for women (D.Ed)
Siriki Institutions of Technology (MCA)

with all facilities and having best faculty and best teaching.



Correspondent
Siriki Hemalatha, M..B.A
Cell: 90008 26450
Ph. No. 08966-265919

# NATIONAL GROUP OF COLLEGES

30 Years in Service

NANDYAL – Kurnool (Dt) – AP

Ph : 08514-242698, 221555, 245000

Fax: 08514-243115 Estd: 1982






Dr. S. Imthiyaz Ahamed
M.Sc., Ph.D.
CHAIRMAN

NATIONAL P.G. COLLEGE
Courses Offering:

M.Sc. Biochemistry, M.Sc. Microbiology,
M.Sc. Botany, M.Sc. Chemistry (Organic),
M.Sc. Physics (Electronics),
M.Sc. Computer Science, M.Sc. Mathematics

NATIONAL DEGREE COLLEGE
OFFERING COURSES :

B.Sc. / BA . / B.Com. / BCA

Diploma in Elementary Education Colleges
Estd: 2012

- Ameena College of Education
- Zubeda College of Education

NATIONAL JUNIOR COLLEGE
OFFERING COURSES :

INTERMEDIATE (GENERAL)

M.P.C, Bi.PC – EM / TM
C.E.C, H.E.C. – TM
H.C.ML – UM
INTERMEDIATE (VOCATIONAL)



A Smart Way.....

....... to Success

# PRAGATHI

## Junior, Degree & PG Colleges (Co-Ed)

(Recognised by Govt of A.P. & Affliated to BIE & O.U.)

Pragathi Jr.&Degree College (Co-Ed)
K.P.H.B, Kukatpally, Hyderabad -72
Ph: 040-23156261, 23155276.

New Pragathi Degree College
of Commerce & Sceience (Co-Ed)
Above OBC Bank, Chanda Nagar,
Hyderabad-50 Ph:040-40143428

A Smart Way.....

....... to Success

# PRAGATHI

## Women"s Jr, Degree & PG Colleges

(Recognised by Govt of A.P.& Affliated to BIE & O.U.)

Pragathi Women's Jr. &Degree College
Vivekananda Nagar Colony, Kukatpally
Hyderabad-72 Ph:040 23065702

Pragathi Women's Degree &PG College
Near OBC Bank, Chanda Nagar,
Hyderabad-50 Ph:040 40143428


శారద ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో....
SRI VANI EDUCATIONAL INSTITUTIONS, CHIRALA
శ్రీ వాణి జూనియర్ కాలేజి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థ (రి.నెం.07025)
INTER(M.P.C., Bi.P.C.) with ISEET, NEET, EAMCET & MEC
శ్రీ వాణి డిగ్రీ కాలేజి
మీ కలల సాకారమే మా లక్ష్యం
ప్రణాళికలో ప్రత్యేకత... ఆచరణలో నిబద్ధత
మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు ప్రత్యేకంగా
జాతీయస్థాయిలో ఒకే ఎంట్రన్స్ టెస్ట్ విధానం వచ్చేసింది
జాతీయస్థాయి ఉమ్మడి ఇంజనీరింగ్ పరీక్ష ISEET
జాతీయస్థాయి ఉమ్మడి మెడికల్ పరీక్ష NEET
ఎంట్రన్స్‌లకు తగ్గ కార్పొరేట్ మైక్రో ప్లానింగ్, పూర్తిస్థాయి మెటీరియల్‌తో
అందరికన్నా ముందుగా....
అందరికన్నా మిన్నగా....
అందరికన్నా వినూత్నంగా...
సరికొత్త విజన్‌తో..... మీ ముందుకు వస్తున్నాము
Dr. A. VIJAY KUMAR
Secretary
Sri. SHARIF Master
Hon'ble Advisor
M. GREGORY
Hon'ble Director
D. SRINIVASA RAO
Legal Advisor
రైల్వేస్టేషన్ దగ్గర, కామధేను కాంప్లెక్స్ వెనుక, చీరాల, ప్రకాశం జిల్లా, సెల్ : 96421 73636, 96421 66060 www.srivanicolleges.com


Estd : 1991
భారతి జూనియర్ కాలేజి
ఉడ్ నగర్, గవర్నమెంట్ హాస్పటల్ రోడ్, చీరాల
2013 సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో
భారతి ప్రభంజనం....
1st MPC TOWN FIRST
K.V.S.SUMANTH
H.No.1307216798
985/1000
1st Bi.P.C. DIST. FIRST
J.SNEHA
H.No.1307217093
979/1000
మరియు M.P.C. లో Bi.P.C. లో 970 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 14 మంది
T.SANDHYA RAVALI 984/1000
P.VARIJA 983/1000
G.SUVARNA 981/1000
K.DURGA MOULIKA 980/1000
వివరములకు వెంటనే సంప్రదించండి
ఫోన్ : 08594-220033, 233246
సెల్ : 96421 73636, 96421 66060

# రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాల

JOIN TO LEARN · LEAVE TO SERVE

అబ్బాస్ నగర్, కర్నూలు. ఫోన్: 230869, 9247198544, 7799660012

**నాణ్యమైన విద్యనందించటమే మా లక్ష్యం**

## మహిళలను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు అత్యుత్తమ విద్యనందిస్తుంది

## Courses Offered

JKC Registered

- **MPC** – Maths, Physics, Chemistry
- **BZC** – Botany, Zoology, Chemistry
- **MPCs** – Maths, Physics, Computer Science
- **BC Biotech** – Botany, Chemistry, Biotechnology
- **MSCs** – Maths, Statistics, Computer Science
- **BBM** – Bachelor of Business Management
- **B.Com** Computer Applications

Hostel Facility Available

Admissions are in Progress

## Hearty Congrats to RU P.G-CET Toppers

| | | |
|---|---|---|
| Ayesha Begum | Statistics | 6th Rank |
| T.Veena | Statistics | 9th Rank |
| V.Naga Jyothi | Statistics | 10th Rank |
| T.Navya | Physics | 11th Rank |
| S.Shareen | Physics | 12th Rank |
| Sheela Sowjanya | Physics | 17th Rank |
| Devisree (SVU) | Computers | 18th Rank |
| Sangeetha | Statistics | 26th Rank |
| Usha Rani | Statistics | 27th Rank |
| S.Rizwana | Statistics | 30th Rank |
| Vishnu Priya | Statistics | 36th Rank |
| B.Malleswari | Statistics | 41st Rank |
| P.Rasool Bi | Maths | 51st Rank |
| Sheela Sowjanya (A.U) | Physics | 87th Rank |

# రవీంద్ర డిగ్రీ కళాశాల

(Co-Education)

మాధవి నగర్, కర్నూలు. ఫోన్: 9247198544, 9299959746

### Special Features

(1) J.K.C (IEG) Classes conducted in the College Campus for J.K.C registered students of all the 3 years.
(2) BC, SC, ST, EBC, Minority Scholarships.
(3) Specially talented, Competent Experienced Faculty.
(4) Personality Development and motivation sessions.

JKC Registered

Admissions are in Progress

### Courses Offered

- **MPC** – Maths, Physics, Chemistry
- **MPCs** – Maths, Physics, Computer Science
- **B.Com** – Computer Applications

**Contact : G.Pullaiah, Director. Ph : 9247198544 & 7799660012**

లోక్‌సత్తా టైమ్స్‌కు శుభాకాంక్షలు

# HARVEST

## CENTRE FOR LEARNING

**CBSE & STATE - DAY & RESIDENTIAL**

KHAMMAM. Ph: 255442, 652095.

I.I.T., N.T.S.E., Olympiad
Targeted Training

MiKids

X.SEED
idiscoveri FOUNDATION FOR LIFE

Scholastic Excellence Programme

Educomp smartclass™

# Tender Roots

Opp. TNGO'S Function Hall, V.D.O's Colony,
KHAMMAM. Tel: 255666, 9912221236.



RNI.Reg. No. APTEL/2010/32219

Postal Reg. No. HD/1126/2013-15

*Best Compliments*

Ph: (08814) 240588, 240599

Cell : 9849053072

# SWARNANDHRA

## COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

ACCREDITED BY NATIONAL BOARD OF ACCREDITATION, AICTE, NEW DELHI

* Approved by A.I.C.T.E. * Permanently Affiliated to J.N.T. University-K, Kakinada

An ISO 9001 : 2000 Certified Institution

Seetharampuram, NARSAPUR -534 280, W.G., Dist., Andhra Pradesh

**Dr. M. Muralidhara Rao,** M.E., Ph.D. (IIT-M), F.I.E.

**Principal**



To,

Book-Post

PRINTED MATTER

If not delivered please return to:

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad